RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




29 నవంబర్ 2024 శుక్రవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:153

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ వివరాలు నమోదు చేసుకున్న ఎన్యుమరేటర్ అధికారులు.



జీహెచ్ఎంసీ ప్రజాబలం ప్రతినిధి:సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వేలోభాగంగా వివరాలు నమోదు చేయించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ వివరాలు నమోదు చేసుకున్న ఎన్యుమరేటర్, అధికారులు.

హాజరైన హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇంలంబర్తి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, తదితరులు.

సర్వే పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్న సీఎం.

ప్రజల నుంచి స్పందన ఎలా ఉందని అధికారులను ఆరా తీసిన సీఎం.

హైదరాబాద్ పరిధిలో వీవీఐపీలు, ఐఏఎస్, ఐపీఎస్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధుల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వివరాలు నమోదు చేయాలని అధికారులను ఆదేశించిన సీఎం.

ప్రభుత్వ ఉద్యోగులు ఖచ్చితంగా సర్వేలో వివరాలు నమోదు చేసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేయాలని అధికారులను ఆదేశించిన సీఎం.

వీలయినంత త్వరగా కుల సర్వే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించిన సీఎం.

## జార్ఖండ్ 14వ ముఖ్యమంత్రిగా హేమంత్ సోరెన్ ప్రమాణస్వీకారం



రాంచీ నవంబర్ 28 : జార్ఖండ్ 14వ ముఖ్యమంత్రిగా జెఎంఎం చీఫ్ హేమంత్ సోరెన్ గురువారం ప్రమాణస్వీకారం చేశారు. రాంచీలోని మోరబడి గ్రౌండ్ లో జరిగిన కార్యక్రమంలో ఆ రాష్ట్ర గవర్నర్ సంతోశ్ కుమార్ గంగ్వార్ ఆయనతో ప్రమాణస్వీకారం చేయిందచారు. జార్ఖండ్ ముఖ్యమంత్రిగా హేమంత్ సోరెన్ బాధ్యతలు స్వీకరించడం ఇది నాలుగోసారి. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, తెలంగాణ డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, 'ఇండియా' కూటమి నేతలు, తదితరులు హాజరయ్యారు.

## విద్యార్థులను సొంత బిడ్డల్లా చూడాలని జిల్లాల కలెక్టర్లకు సూచించిన రేవంత్‌రెడ్డి



సెక్రెటేరియట్ ప్రజాబలం ప్రతినిధి: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులను సొంత బిడ్డల్లా చూడాలని, వారికి పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారం అందించే విషయంలో ఎటువంటి అలక్ష్యానికి తావు ఇయ్యరాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అన్ని జిల్లాల కలెక్టర్లకు సూచించారు.

బడి పిల్లలకు అందించే ఆహారానికి సంబంధించి ఘటనలు పునరావృతం కావడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి గారు ఈ విషయంలో ఉదాసీనంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు రుజువైతే వారిని ఉద్యోగాల నుంచి తొలగించేందుకు కూడా వెనుకాడబోమని స్పష్టం చేశారు. కలెక్టర్లు తరచూ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకులాలను తనిఖీ చేసి, నివేదికలను సమర్పించాల్సిందే అని ఆదేశించారు.

గడిచిన పదేండ్లలో గాడితప్పిన విద్యా వ్యవస్థను తిరిగి దారిలో పెట్టే క్రమంలో ప్రస్తుత ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ముఖ్యమంత్రి గారు పునరుద్ఘాటించారు.

విద్యార్థినీ విద్యార్థుల విషయంలో సానుకూల నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ కొందరు దురుద్దేశంతో ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, లేనివి ప్రచారం చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి గారు అధికారులను ఆదేశించారు.

## తెలంగాణ పదో తరగతి విద్యార్థులకు -మార్కుల విధానంలో భారీ మార్పులు



హైదరాబాద్, నవంబర్ 28(భారత్ సమాచార్)రాష్ట్రంలోని పదో తరగతి మార్కుల విధానంలో మార్పులు జరిగాయి. ఇకపై పదో తరగతి పరీక్షలను 100 మార్కులకే నిర్వహించనున్నారు. ప్రస్తుతం పదో తరగతిలో 20 ఇంటర్నల్ మార్కులు, 80 మార్కులకు ఫైనల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈసారి ఇంటర్నల్ మార్కుల విధానాన్ని ప్రభుత్వం పూర్తిగా రద్దు చేసింది. ఇకపై 100 మార్కులకు ఫైనల్ పరీక్షలు జరగనున్నాయి. 2024-25 విద్యా సంవత్సరం నుంచి ఈ నూతన విధానం అమల్లోకి వస్తుందని విద్యాశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది.



జూబ్లీహిల్స్ ప్రజాబలం ప్రతినిధి: మహాత్మ జ్యోతిరావు పూలే గారి వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. మహాత్మ పూలే కి నివాళులు అర్పించినవారిలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి , టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ఇతరనేతలు ఉన్నారు.

## 7.62 లక్షల కిలోల మాదకద్రవ్యాల ధ్వంసం: కేంద్రం వెల్లడి



న్యూఢిల్లీ,7.62 లక్షల కిలోల మాదకద్రవ్యాల ధ్వంసం కేంద్రం వెల్లడిపార్లమెంట్ సమావేశాలు కొనసాగుతున్న నేపథ్యంలో కేంద్రం కీలక విషయాన్ని వెల్లడించింది. గతేడాది దేశవ్యాప్తంగా 7 లక్షల కిలోలకు పైగా మాదకద్రవ్యాలను డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు ధ్వంసం చేశాయని కేంద్ర మంత్రి నిత్యా నందరాయ్ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 2023లో 7.62 లక్షల కిలోల మాదకద్రవ్యాలను ధ్వంసం చేశాం. 2019తో పోలిస్తే ఇది దాదాపు నాలుగు రెట్లు ఎక్కువ అని అన్నారు. 2023లో 7.62లక్షల కేజీలను స్వాధీనం చేసుకున్నారు.

## అలీ కేఫ్ చౌరస్తా లో మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాల, వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్



అంబర్‌పేట్ ప్రజాబలం ప్రతినిధి:గురువారంనాడు భారత ప్రథమ సామాజిక తత్వవేత్త, సమన్యాయ సత్యశోధకుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ,మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతి సందర్భంగా,మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు ఆధ్వర్యంలో అంబర్పేట్ నియోజకవర్గం అలీ కేఫ్ చౌరస్తా లోని మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాల, వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మరియు సిడబ్ల్యుసి మెంబర్ శ్రీ దీపా దాస్ మున్షి గారు ,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ,అంబర్పేట్ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ రోహిన్ రెడ్డి , తెలంగాణ కార్పొరేషన్ ఫిషర్మెన్ చైర్మన్ మెట్టు సాయి, తెలంగాణ ప్రదేశ్ కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రవాణా శాఖ లో పదోన్నతుల ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి పదోన్నతి పొందిన అధికారుల కృతజ్ఞతలు




సికింద్రాబాద్ ప్రజాబలం ప్రతినిధి: రవాణా శాఖ లో డి టి సి లను జే టి సి లు గా, ఆర్టీవో లను డి టి సి లు గా పదోన్నతులు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు ఉత్తర్వులు జారీ చేసింది.

రవాణా శాఖ లో పెండింగ్ లో ఉన్న పదోన్నతులు కల్పించినందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ కి జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ గా పదోన్నతులు పొందిన మామిండ్ల చంద్ర శేఖర్ గౌడ్, శివ లింగయ్య డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ గా పదోన్నతులు పొందిన రవీందర్ కుమార్, వాణి,సదానందం,కిషన్, సురేష్ రెడ్డి లు ఈ రోజు హైదరాబాద్ లో మంత్రి నివాసం లో మంత్రి గారిని కలిసి కృతజ్ఞతలు తెలియజేసారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గారి ప్రత్యేక చొరవ వల్లనే ఈ పదోన్నతులు సాధ్యమయ్యాయని వారు తెలిపారు.

ఈ సందర్భం గా మంత్రి పొన్నం ప్రభాకర్ కి రవాణా శాఖ టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్ కుమార్, తెలంగాణ గ్రూప్ 1 ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మామిండ్ల చంద్ర శేఖర్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భం గా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ వాహనదారులకు మెరుగైన సేవలు అందించడం ,ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చడం తో పాటు రహదారి భద్రత ను పెంపొందించడానికి కృషి చేయాలని పదోన్నతి పొందిన అధికారులకు మార్గ నిర్దేశనం చేశారు.

# ప్రజాబలం

29 నవంబర్ 2024 శుక్రవారం


# వాయు కాలుష్య కట్టడిలో వైఫల్యం

పెరుగుతున్న కాలుష్యాన్ని కట్టడి చేయడానికి 2019 జనవరిలో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ (ఎన్సిఎపి)ను ప్రారంభించినా, గత ఐదేళ్లలో అనుకున్న ఫలితాలు సాధించలేదు. తక్కువ కాలుష్యం కలిగిన నగరాలకు ఈ పథకం కింద నిధులు భారీగా కేటాయించారు. ఈ కార్యక్రమం లక్ష్యం రోడ్డు దుమ్మును నివారించడం. అంతేతప్ప ప్రస్తుతం పీడిస్తున్న వాయు కాలుష్యం తదితర ఇతర కాలుష్యాల నివారణ ప్రసక్తి ఇందులో చేర్చలేదు. కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ ఈ ఎన్సిఎపి ని ప్రారంభించింది. 2024 నాటికి కాలుష్య రేణువుల పిఎం 2.5, పిఎం 10 స్థాయిలను 2024 నాటికి 20 నుంచి 30 శాతం వరకు తగ్గించాలన్నదే ఈ పథకం లక్ష్యంగా నిర్దేశించారు. అయితే ఈ లక్ష్యాన్ని 2025 వరకు పొడిగించారు. దేశంలో వాయు నాణ్యత సూచిక 8 కాలుష్య కారకాలతో రూపొందించబడింది. అవి పిఎం 10, పిఎం 2.5, ఎన్ఒ 2, ఎస్ఒ 2, కార్బన్ మోనాక్సైడ్ (సిఒ.03), ఎన్హెచ్3, పిబి తదితర కాలుష్య కారకాలను పేర్కొన్నారు. వాయు కాలుష్య ప్రధాన భాగాలు గాలిలో ఉండే పిఎం 2.5, పిఎం 10 కణాలు. ఈ కణాల స్థాయి గాలిలో పెరిగినప్పుడు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఎదురవుతుంది. వాయు నాణ్యత సూచిక 050 మధ్య ఉంటే అది మంచిగానే పరిగణిస్తారు. అలాగే 51100 మధ్య ఉంటే సంతృప్తికరంగా పరిగణిస్తారు. 101200 మధ్య ఉంటే మధ్యస్తంగా పరిగణిస్తారు. 201300 కొంత ప్రమాదకరంగా, 301400 ఉంటే మరీ ఎక్కువగా, 401500 లేదా అంతకంటే ఎక్కువ ఉంటే పరిస్థితి తీవ్రంగా పరిగణిస్తారు. ఢిల్లీలో గాలి నాణ్యత కొన్ని సార్లు 500 దాటుతుంది.

పిఎం అంటే ఘన, ద్రవ కాలుష్య అణువులు గాలిలో తేలియాడుతుండడం. పిఎం 10 స్థాయి అంటే ఘనపు మీటర్‌కు 60 మైక్రోగ్రాములు కన్నా ఎక్కువగా ఉండడం. ఇలా ఉంటే గాలి నాణ్యత బాగా క్షీణించిందని అర్థం. ఈ నేపథ్యంలో ఎన్సిఎపి కింద 2019 నుంచి 2024 మధ్య కాలంలో వివిధ రాష్ట్రాలకు రూ. 10,595 కోట్లు కేటాయించారు. మొత్తం 131 నగరాలను లక్ష్యంగా చేశారు. ఈ కేటాయింపులో రూ. 65.3 శాతం అంటే రూ. 6922 కోట్లు వినియోగమయ్యాయి. అయినా సరే గత ఐదేళ్ల సరాసరి పర్టిక్యులేట్ మాటర్ 10 (పిఎం 10) ఇంకా సురక్షిత పరిధి 60ని మించి విస్తరించింది. ఆయా నగరాల్లో కాలుష్య కట్టడికి నిధుల వినియోగం సరిగ్గా జరగలేదు. నగరాల్లో టాప్ మూడు ముంబై రూ. 938 కోట్లు, కోల్‌కతా రూ. 846 కోట్లు, హైదరాబాద్ రూ. 551.05 కోట్లు, అత్యధికంగా నిధులు అందుకున్నాయి. క్రమంగా ఈ నగరాలు 60.2 శాతం, 79.6 శాతం, 73.8 శాతం, నిధులు వ్యయం చేశాయి. ఈ నగరాల ఐదేళ్ల వార్షిక సరాసరి పిఎం 10 స్థాయిలు ఘనపు మీటర్ గాలిలో క్రమంగా 104, 99, 85 మైక్రోగ్రాముల వంతున ఉన్నాయి. ఫరీదాబాద్‌కు రూ.73 కోట్లు, ఘజయాబాద్‌కు రూ. 136 కోట్లు, ఢిల్లీకి రూ. 42 కోట్లు నిధులు అందాయి. ఈ నగరాలు క్రమంగా 38.9 శాతం, 97.8 శాతం, 29.5 శాతం వంతున ఖర్చు చేశాయి. ఇంతేకాకుండా 131 నగరాల్లో పిఎం 10 స్థాయిలు సరాసరిన 210, 204, 200 వంతున కొనసాగుతున్నాయి. దీన్ని బట్టి వాయు నాణ్యతను కట్టడి చేయడం పెద్ద సవాలుగానే ఉంటోందని తెలుస్తోంది. అయితే నగరాలకు కేటాయించిన ఈ నిధులు చాలా వరకు 64 శాతం వంతున రోడ్డు దుమ్మును నివారించడానికే వినియోగించినట్టు సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ 2024 జులై నివేదిక వెల్లడించింది. బయోమాస్ (పంట వ్యర్థాలు వంటివి) దహనాల నివారణకు 14.51శాతం, వాహనాల రంగానికి రూ. 12.63 శాతం, భవనాల కోసం రూ. 6 శాతం, 0.61 శాతం పారిశ్రామిక రంగానికి వెచ్చించారు.

ఉత్తరాది ప్రాంతాల్లో పంట మార్పిడి విధానాల వంటివి పంట వ్యర్థాలను మండించడాన్ని కొంతవరకు తగ్గించగలుగుతాయని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్ చైర్ ప్రొఫెసర్ గుఫ్రాన్‌బేగ్ సూచించారు. పారిశ్రామిక కాలుష్యం నియంత్రణకు పర్యవేక్షక వ్యవస్థ, విధానపరమైన నిబంధనలు, ప్రమాణాలు అత్యంత అవసరమని పేర్కొన్నారు. రిజిస్టర్ కాని చిన్నతరహా పరిశ్రమలు నిబంధనలు పాటించడంలో విఫలమవుతున్నాయి. అంతేకాదు భారీ పరిశ్రమలు కూడా కాలుష్య నివారణ నిబంధనలు పాటించి తగిన చర్యలు తీసుకోవడం అవసరం అని నిపుణులు సూచిస్తున్నారు. ప్రపంచం లోని అత్యంత కాలుష్య ఐదు నగరాల్లో నాలుగు దక్షిణాసియాలో ఉన్నాయని నివేదికలు చెబుతున్నాయి. అవి లాహోర్, ఢిల్లీ, ముంబై, ఢాకా. ఈ నగరాల పొలిమేరల్లోని పొలాల్లో ధాన్యాన్ని వేరు చేసిన తరువాత మిగిలిపోయిన గడ్డి వంటి వ్యర్థాలను తగులబెడుతుండడం వాయు కాలుష్య తీవ్రం కావడానికి దోహదమవుతోంది. ఈ వ్యర్థాల మంట నుంచి వచ్చే పొగమసి గాలి సాంద్రతలో 40% వరకు పేరుకుపోతోంది. దీంతో గాలిచలన వేగం తగ్గి వర్షానికి కూడా ఆటంకం ఏర్పడుతోంది. గత నవంబర్‌లో పంట వ్యర్థాల దహనాలు ఢిల్లీని ఎంత ఉక్కిరిబిక్కిరి చేశాయో మనకు తెలిసిందే. పంజాబ్, హర్యానా, సహా ఉత్తరాది రాష్ట్రాల్లో పంట వ్యర్థాల దహనం నిరాఘాటంగా సాగుతోంది. ఈ పంట దహనాలతో పాటు దీపావళి బాణసంచా కాల్పులతో ఢిల్లీతో సహా మొత్తం ఏడు నగరాల్లో కాలుష్య స్థాయి ఘనపు మీటర్‌కు 500 మైక్రోగ్రాముల స్థాయిని దాటేసింది. ఇదిలా ఉండగా ఢిల్లీలో మంగళవారం ఉదయం కాలుష్య స్థాయి 401 నుంచి 450 వరకు తీవ్ర కేటగిరీకి చేరుకుంది. అంతకు ముందు సోమవారం 294 స్థాయి రికార్డు అయింది. గత కొన్ని నెలలుగా ఢిల్లీ వంటి ఉత్తరాది నగరాల్లో వాయు కాలుష్యం తీవ్రస్థాయిలో వెంటాడుతుండడం ప్రజారోగ్యంపై విపరీత ప్రభావం చూపిస్తోంది.

# మెగా జాబ్ మేళ ను యువత సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



జగిత్యాల, ప్రైవేట్, కార్పొరేట్ కంపెనీ రంగంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాల్ని కల్పించేందుకు డిసెంబర్ 11వ తేదీన ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో మెగా జాబ్ మేళ ను జిల్లా పోలీసుల ఆద్వర్యంలో లో నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఈ జాబ్ మేళా కు సంబంధించిన పోస్టర్ ను గురువారం జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో ఎస్పీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ, యువకులను ప్రోత్సహించాలని ఉద్దేశం తోనే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఇందులో 50 వరకు ప్రైవేట్, కార్పొరేట్ కంపెనీలు రానున్న ఈ జాబ్ మేళా ద్వారా సుమారు 2,000 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. ప్రముఖ కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఇంటర్వ్యూల అనంతరం నియామక పత్రాలు అందజేస్తారని ఉత్సాహవంతులైన యువతీ, యువకులు ఈ జాబ్, వీసా మేళా ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. అర్హులైన యువతీ యువకులు పూర్తి వివరాలను క్యూఆర్ కోడ్ ద్వారా స్వయంగా సమర్పించి పేరు నమోదు చేసుకోవాలని సూచారు. ఏమైనా సందేహాలు ఉంటే సంబధిత పోలీస్ స్టేషన్ లో సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఎస్పీ సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీమ్ రావు, డిఎస్పిలు రవీంద్ర కుమార్, రఘు చందర్, రాములు,ఆర్ ఐ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# ఒత్తిడి నుండి రిలీఫ్ కోసమే వన భోజనాలు

## జగిత్యాల టీజీ ఆర్టీసీ డిపో మేనేజర్ సునీత




జగిత్యాల, టీజీ ఆర్టీసీలో పనిచేసే డ్రైవర్లు,కండక్టర్లు, మెకానికల్, ఇతర సిబ్బంది విధుల్లో భాగంగా నిత్యం ఒత్తిడికి లోనవుతారని దాన్నుండి రిలీఫ్ కోసం టీజీ ఆర్టీసీ సంస్థ వినూత్న కార్యక్రమాలు చేపట్టిందని జగిత్యాల ఆర్టీసి డిపో మేనేజర్ జి. సునీత అన్నారు.

ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు గురువారం జగిత్యాల డిపోలో మేనేజర్ సునిత ఆధ్వర్యంలో డిపో ప్రాంగణంలో ఆర్టీసీ కార్మికులకు కార్తీకమాసం వన భోజన కార్యక్రమంలో భాగంగా ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా ఆట, పాటల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎం సునీత మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ ఎండి ఆదేశాలతో అన్ని బస్ డిపోల్లో సిబ్బంది కోసం వనభోజన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. నిజ జీవితంలో బిజీగా ఉంటూ ఒత్తిడికి లోనవుతున్న ఆర్టీసీ కార్మికులు కుటుంబ సభ్యులతో వనబోజనాల పేరిట ఒకచోట కలిసి భోజనం చేయడంతో పాటు కష్ట, సుఖాల గూర్చి చర్చించుకొవడం కొంత రిలీఫ్ ఇస్తుందని డీఎం పేర్కొన్నారు.

కార్మికులతో పాటు మహిళా సిబ్బంది కూడా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆట, పాటలతో రోజంతా ఉల్లాసంగా గడిపారని అన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా మానసికొల్లాసం కలుగుతుందని రెట్టింపు ఉత్సాహంతో సిబ్బంది పనిచేస్తారని చెబుతూ పాల్గొన్న ప్రతి ఒక్కరికి డిఎం సునీత కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీ కార్మికులకు డిఎం జి. సునీత స్వయంగా అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి డిపో మేనేజర్ జి. సునీత తో పాటు ట్రాఫిక్ సూపర్వైజర్ శ్రీనివాస్, ఆఫీస్ సూపర్డెంట్ జగదీశ్వరి,మెయింటెనెన్స్ ఇంచార్జ్ విజయ్, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ శేఖర్, అద్దె బస్సుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు,ఆర్టీ ఏ సభ్యులు మాదాడి సుధాకర రావు,పట్టణ అద్దె బస్సుల అసోసియేషన్ అధ్యక్షులు రామారావు, కండక్టర్లు,డ్రైవర్లు, మెకానికల్, సెక్యూరిటీ, సిబ్బంది పిల్లలుతదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

కోరుట్ల, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని విద్యాశాఖ అధికారాలను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆదేశించారు..మల్లాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తోపాటు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ఆకస్మికంగా తనిఖీ చేశారు..గురువారం రోజున మల్లాపూర్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను, వంటశాలను, స్టోర్ రూంను తనిఖీ చేశారు. ఫుడ్ ప్రొవిజన్స్ ని పరిశీలించారు. నాణ్యమైన భోజనం, పరిసరాల పరిశుభ్రత, విద్యార్థుల ఆరోగ్యం గురించి తగు సలహాలు సూచనలు సూచించారు .భోజనం రోజూ వారి మెను ప్రకారం అందించాలని ఆదేశించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణం మెయిన్ గేట్ కోసం కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లగా కలెక్టర్ వెంటనే కావలిసిన ఎక్టిమేషన్ సిద్ధం చేయాలని ఆర్డిఓ కు ఆదేశించారు. పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, టాయిలెట్లను శానిటేషన్ చేయించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని,విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు పాఠశాల నిర్వహణలో కాని , భోజన ఏర్పాట్లలో కాని ఎలాంటి నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కలెక్టర్ వెంట, మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్, జిల్లా విద్యాధికారి డిఇఓ, రామ్, ఎమ్మార్వో,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

### నవంబర్ 30, డిసెంబరు 1న స్వామి సుఖభోదానంద గీతా ప్రవచనం

హైదరాబాద్ నవంబర్ 28 నవంబర్ 30 నుండి డిసెంబరు 1, రెండు రోజులపాటు, ప్రముఖ ఆధ్యాత్మిక గురువు సుఖభోదానంద స్వామి గీతా ప్రవచనాలను హైదరాబాద్ ఖైరతాబాద్ ది ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ విశ్వేశ్వరయ్య భవన్లో 'ప్రసన్న ట్రస్ట్' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని పివిఆర్కె ప్రసాద్ తెలిపారు. సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు జరిగే ఈ అరుదైన కార్యక్రమంలో స్వామి వారు రచించిన 'లైఫ్ మేనేజ్మెంట్ త్రూ భగవద్గీత' పై ప్రసంగించి తమ ప్రవచనాలను వినిపిస్తారని ఆయన తెలిపారు. ఈ పుస్తకం అత్యంత ప్రజాదరణ పొంది మిలియన్స్ కొద్ది పుస్తకాలు అమ్ముడు పోవడం ఒక గొప్ప విశేషం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు అందరికీ ప్రవేశం 'ఉచితం' అన్నారు. పూర్తి వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9989989363.

## యాదవుల సంక్షేమమే లక్ష్యం

### యాదవ సంఘం అడహాక్ కమిటీ జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్

కోరుట్ల యాదవవుల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతామని యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గణవేణి మల్లేష్ యాదవ్ అన్నారు..గురువారం మల్లాపూర్ మండలం రాఘవ పేట గ్రామంలో యాదవులతో సమావేశమై సభ్యత్వాలని నమోదు చేసి సభ్యత్వ రషీదు ను అందించారు..సభ్యత్వాలను నమోదు చేసి జిల్లా స్థాయిలో యాదవ సంఘాన్ని బలోపేతం చేసుకుందామని తెలిపారు..ఈ కార్యక్రమంలో..యాదవ సంఘం అడహాక్ కమిటీ మండల ఇంచార్జి లుబోయిని సిద్దయ్య యాదవ్,బైరి రాకేష్ యాదవ్ జెల్ల ప్రసాద్ యాదవ్,బైరి రాకేష్ ఎట్టెం మల్లేష్ యాదవ్, అందుగుల రమేష్ యాదవ్ భైర శేఖర్ యాదవ్ అల్లే ఎల్లయ్య యాదవ్ నడిపన్న యాదవ్ ఎర్రన్న యాదవ్, బక్కన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## ఎంపియూపి టీచర్ కు షోకాజ్ నోటీసు

ఏలూరు : ద్వారకాతిరుమల ఎంపీయుపి స్కూల్ ఉపాధ్యాయుడికి షోకాజ్ నోటీస్ జారీ చేసారు. అక్కడి టీచర్ ముత్యాలరావు ఇటీవల స్కూల్లో విద్యార్థులను బూతులు తిడుతూ, చితక్కొట్టాడు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఎంఈవో విచారణ చేపట్టారు. విచారణలో ఉపాధ్యాయుడు ముత్యాలరావు ప్రవర్తన సరిగా లేదని తేలింది. దాంతో డీఈవో వెంకట లక్ష్మమ్మ షోకాజ్ నోటీస్ జారీ చేసారు. స్కూల్లో విద్యార్థుల్ని ఉపాధ్యాయుడు ముత్యాలరావు తిడుతున్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

### గడువు తేదీ ముగిసిన 10 లక్షల ఆహార ప్యాకెట్లు

విజయవాడ, నవంబర్ 28 విజయవాడ వన్ టౌన్ లాలిమా బార్ వద్ద కేబీఎన్ కాలేజ్ సమీపాన ఉన్న గుర్రం లింగయ్య జనరల్ స్టోర్స్ లో గురువారం ఫుడ్ సేఫ్టీ ఉన్నతాధికారులు పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో తనిఖీలు చేశారు. 10 లక్షల విలువ చేసే గడువు తేదీ ముగిసిన (ఎక్స్పైర్ అయిన) ఆహార పొట్లాల ప్యాకెట్లను ఫుడ్ సేఫ్టీ అధికారులు వారి తనిఖీలో వెలుగు చూసినవి. ఈ ఘటనపై ఫుడ్ సేఫ్టీ అధికారులు సంబంధిత జనరల్ స్టోర్స్ అధినేత పై చర్యలు చేపట్టారు. గడువు ముగిసిన ఆహార పదార్థాలు ప్యాకెట్లు ఈ ఈ స్టోర్ లో లభ్యం అవ్వడంతో మిగిలిన ప్రాంతాల్లోనూ సోధాలు నిర్వహించారు.

# మధ్యాహ్న భోజనం ను తనిఖీ చేసిన తహసిల్దార్ రామ్మోహన్



జగిత్యాల, జగిత్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల (పురాతన) ను గురువారం జగిత్యాల అర్బన్ తహసిల్దార్ రామ్మోహన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మధ్యాహ్న భోజనం స్టాక్ రిజిస్టర్,టెస్ట్ రిజిస్టర్లలను బియ్యం నిల్వలను కిచెన్ రూమ్, డైనింగ్ హాల్,వంట పాత్రలను, వాషింగ్ ఏరియాను తనిఖీ చేశారు. రోజు మెనూ ప్రకారం వంట చేస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకళ, పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయినిపెల్లి ఆనందరావు ఉపాధ్యాయులు సూర్య ప్రకాశ్, విద్యాదేవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# భారత యూనియన్‌లో విలీనానికి నైజాం విముఖత

1947 నవంబర్ 29 తేదీకి ఒక ప్రత్యేకత ఉంది. హైదరాబాద్ రాష్ట్రంలో స్వాతంత్ర్యానికి పూర్వం ఉన్న స్థితే కొనసాగాలని నిజాం- భారత ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదిరిన రోజు. ఈ దిన పూర్వాపరాలు ఒక్కసారి మననం చేసుకునే చిరు ప్రయత్నం ఇది. యావత్ భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినా, నైజాం పాలిత హైదరాబాద్ రాజ్యానికి మాత్రం స్వాతంత్ర్యం రాలేదు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చే నాటికి దేశవ్యాప్తంగా 565 సంస్థానాలు ఉండేవి. బ్రిటీష్ పాలకులు స్వాతంత్ర్యం ఇస్తూనే... సంస్థానాలు ఇండియాలో కలవాలో లేదో నిర్ణయించుకునే అవకాశం సదరు పాలకులకే ఇచ్చారు. ఫలితంగా... మూడు సంస్థానాలు ఇండియాలో కలవలేదు. అవి కాశ్మీర్, జునాఘడ్, హైదరాబాద్ (నైజాం). ఆ పరిస్థితుల్లో ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్... ప్రత్యేక శ్రద్ధ పెట్టి... జునాఘడ్ సంస్థానాన్ని భారత్‌లో కలిసేలా చేశారు. నైజాం నవాబ్ మాత్రం విలీనానికి ఒప్పుకోలేదు. అప్పట్లో రాజాకార్ల పేరుతో ప్రత్యేక సైన్యాన్ని తయారుచేసిన ఖాసిం రజ్వీ... మారణకాండకు తెగబడ్డారు. స్వాతంత్ర్యం వచ్చాక దాదాపు 13 నెలలపాటూ... తెలంగాణ ప్రజలు చూడని నరకం లేదు. కనీసం తినడానికి తిండి, తాగడానికి నీళ్లు కూడా లేకుండా చేశారు. పొట్ట కూటికోసం వర్తక వ్యాపారాలకై వచ్చిన శ్వేత జాతీయులు, రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యంలో సమస్త భారతావనిని అంతర్భాగం చేసుకోగా, ఎన్నో సుదీర్ఘ పోరా టాలు, ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం సాధించినా, నిజాం ఏలుబడిలో ఉన్న తెలంగాణ ప్రాంతం స్వతంత్రం కావడానికి సంవత్సరంకు పైగా సమయం పట్టింది. 1724-1948 మధ్యకాలం 224 సంవత్సరాల పాటు 8 తెలంగాణ జిల్లాలు, 5 మరట్వాడా జిల్లాలు, 3 కర్ణాటక జిల్లాలతో కలిపి 16 జిల్లాల హైదరాబాద్ రాష్ట్రం మూడు భాషలతో కొనసాగింది. హైదరాబాద్ సంస్థానాధీశుడు ఏడవ నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ పరిపాలనా చివరి అంకంలో ఖాసిం రజ్వీ నేతృత్వంలో రజాకార్ల దళాల దురాగతాలు సహించరానివైనాయి. ఉద్యమ కారులను గురి చేసిన క్రూరాతిక్రూర అమానుష చిత్రహింసలకు హద్దులు లేకుండా పోయాయి. 90 రకాల పన్నుల విధింపే కాకుండా తమ పలుకు బడిలోని ప్రజలను బానిసలుగా చూస్తూ , వెట్టి చాకిరీలు చేయించు కున్నారు . ప్రజల సొమ్ముతో జల్సాలు చేసు కున్నారు. ఎదిరిస్తే కాల్చి చంపారు. మత మార్పిడులు బలవంతంగా చేశారు. తెలుగు వారి సంస్కృతి సంప్రదాయలను అణచి వేశారు. స్థానీయ భాషలను, అనాదిగా ఉన్న సంప్రదాయాలను హీనంగా చూశారంటే తెలుగు వారి దుర్గతి స్పష్టమవుతుంది. స్వామి రామానంద తీర్థ నాయకత్వంలో ఆర్యసమాజ్, కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో సాయుధ పోరాటాలు, కవులు, రచయితలు తమతమ పాత్రలు నిర్వహించి, నిజాం పాలనకు వ్యతిరేకంగా ప్రజా చైతన్యానికి కృషి సల్పారు. నల్గొండలో పురుడు పోసుకున్న నిజాం వ్యతిరేక పోరాటం రాజ్యం అంతటా విస్తరించింది. రావి నారాయణ రెడ్డి, చంద్ర రాజేశ్వరరావు , మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలా దేవి, బొమ్మగాని ధర్మభిక్షం, మాడపాటి హన్మంతరావు , సురవరం ప్రతాపరెడ్డి, కాళోజీ నారాయణరావు, దాశరథి, షోయబుల్లా ఖాన్, అనభేరి ప్రభాకర్ రావు, జమలాపురం కేశవరావు, లక్ష్మీనర్సయ్య, బద్ధం ఎల్లారెడ్డి, మగ్ధూం మొహియుద్దీన్, దొడ్డి కొమురయ్య, కోదాడ నారాయణరావు , బెల్లం నాగయ్య, సింగిరెడ్డి భూపతిరెడ్డి, రాంజీగోండు, కొమురం భీం, రఘునాధరావు కాచే , అలుగు వీరమ్మ, కిషన్ మోదాని, లక్క కిష్టయ్య, బత్తిని మొగిలయ్య, కాటం లక్ష్మీ నారాయణ, మర్రి చెన్నారెడ్డి, వందేమాతరం రాంచందర్ రావు , కర్నె వెంకట కేశవులు ఒక్కరేమిటి... వివిధ పోరాట మార్గాలలో, ఎందరో త్యాగధనులు తమతమ పాత్రలను పోషించి, ప్రాణాలను ఫణంగా పెట్టారు. నారాయణరావు పవార్, శంశా బాద్ గంగారామ్ తో కలిసి ఏకంగా నిజాం పైనే బాంబులు విసిరి సంచలనం సృష్టించారు. దాశరథి కారాగారంలో గోడలపై నిజాం వ్యతిరేక కవితలు రాశారు. కాళోజి, సుద్దాల హనుమంతు, యాదగిరి లక్ష్మీనారాయణ లాంటి వారు జన బాహుళ్య కవితలల్లారు. ఇలా నిజాం వ్యతిరేక పోరాటాలు వివిధ రూపాల్లో ఉద్ధృతం అయిన వేళ . . .రజాకార్ల ఆగడాలు భారత ప్రభుత్వానికి, నిజాంకు మధ్య జరిగిన అన్ని చర్చలూ విఫలమయ్యాయి. భారత దేశంలో విలీనానికి నిజాం అంగీకరించలేదు. రజాకార్ల ఆగడాలు మితిమీరి పోయాయి. మరోవైపు కమ్యూనిస్టుల సాయుధ పోరాటం సాగుతోంది. హైదరాబాద్ ప్రత్యేక రాష్ట్రంగా నైనా , లేక పాకిస్తాన్లో అంతర్భాగంగా నైనా ఉండాలని నిజాం ప్రయత్నిస్తూ, ఐక్య రాజ్య సమితికి నిజాం, భారతదేశంపై ఫిర్యాదు చేయడానికి దూతలను సైతం పంపాడు. పోరాటానికి దేశాల నుండి ఆయుధ సంపత్తిని పొందే కృషి సల్పారు. 1946 - 1948ల మధ్య హైదరాబాదు రాజ్యంలో నెలకొన్న పరిస్థితులు అత్యంత ఉద్రిక్తమైనవి. హైదరాబాదుకు స్వతంత్ర ప్రతిపత్తి కావాలని ఆశిస్తూ, దాన్ని ప్రత్యేక దేశంగా గుర్తించాలని నిజాం ప్రతిపాదించాడు. ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సైనిక విభాగమైన రజాకార్ల కు చెందిన ఖాసిం రజ్వి రంగంలోకి దిగడం దానివల్లనే జరిగింది.యథాతథ స్థితికి ఒప్పందం... వాస్తవ పరిస్థితిని నిజాం రాజుకు అర్ధమయ్యేలా చెప్పడానికి కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఫలించి, 1947 నవంబర్ 29న యథాతథ స్థితి ఒప్పందం కుదిరింది. 1947 ఆగష్టు 15కు పూర్వపు పరిస్థితికి ఒక సంవత్సరం పాటు కట్టుబడి ఉండాలనేది ఈ ఒప్పంద సారాంశం. నవాబు స్వయంగా ఢిల్లీకి వెళ్లి సర్దార్ పటేల్‌ను కలిసి, 1947 నవంబర్ 29వ యధాతథ ఒప్పందంపై మౌంట్‌బాటన్ నిజాం నవాబు సంతకాలు చేశారు. ఒప్పందంలో భాగంగా హైదరాబాదులో భారత్ తరపున ఏజంట్ జనరల్‌గా కె.ఎం.మున్షీ నియమితుడయ్యాడు. అయినా నైజాం, ఆయన నియమిత సైన్యం ఆగడాలు ఆగలేదు. ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది. ఆదివాసీలు ఏకమై ఎదురు తిరిగారు. ఎంతో మంది ఉద్యమ నేతలు, కళాకారులు... అందరూ తమ ప్రాణాలు ఫణంగా పెట్టారు. ఉద్యమం అత్యంత తీవ్ర స్థితికి చేరిన స్థితిలో, కేంద్ర ప్రభుత్వం నిజాం సంస్థాన్ని ఇండియాలో కలిపేయమని సర్ధార్ వల్లభాయ్ పటేల్‌కి సూచించగా, ఈ క్రమంలోనే "ఆపరేషన్ పోలో," పేరుతో నాటి భారత హెూం మంత్రి, ఉక్కు మనిషి సర్దార్ పటేల్ నేతృత్వంలో " పోలీసు చర్య" చేపట్టడం జరిగింది. జనరల్ జె. ఎన్. చౌదరి నాయకత్వంలో 1948 సెప్టెంబర్ 13 న సైనిక చర్య ప్రారంభమైంది. భారత సైన్యం విడివడి విజయవాడ, బీదర్ వైపుల నుండి నలు వైపులా ముట్టడికి ముందుకు సాగాయి. ఓటమిని తప్పించుకో లేని నిజాం, దిక్కు తోచక, లేక్ వ్యూ అతిథి గృహంలో ఉన్న భారత ఏజెంట్ మున్షీని కలిసి, లొంగు బాటు నిర్ణయాన్ని ప్రకటించాడు. బొల్లారం వద్ద నిజాం, సర్దార్ పటేల్ ముందు తలవంచి, లొంగి పోవడంతో, సైనిక చర్య సెప్టెంబర్ 17 న సఫలీకృతమైంది. తద్వారా హైదరాబాద్ రాజ్యం, భారత యూనియన్లో విలీనమైంది. నిజాం ప్రధాన మంత్రి లాయక్ అలీని తొలగించి, ఖాన్ రజ్వీని ఖైదు చేశారు. తర్వాత లాయక్, రజ్వీ పాకిస్తాన్ పారి పోయారు. శాసన సభ రద్దు చేయబడి సెప్టెంబర్ 18న సైనిక చర్యను సఫలం చేసిన జే. ఎన్. చౌదరి, సైనిక గవర్నర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు . ఎం. కె. వెల్లోడి ముఖ్యమంత్రి గా, నియుక్తు లైనారు. 1956 ఏప్రిల్ 1న నిజాంకు , భారత ప్రభుత్వానికి ఒప్పందం కుదిరి, నిజాంకు ఏడాదికి పన్నులు లేకుండా, యాభై లక్షల రూపాయల భరణం చెల్లింపు కు, ప్రపంచంలో నిజాం ఎక్కడికి వెళ్ళినా హైదరాబాద్ పూర్వపు రాజుగా బిరుదులు కొనసాగింపబడేందుకు, ప్రభుత్వం అంగీకరించింది. అలా 1956 అక్టోబర్ 31 వరకు నిజాం రాజ్ ప్రముఖ్ గా కొనసాగారు.

## కేసీఆర్ ఆమరణ దీక్ష నేపథ్యం

2009 నవంబర్ 29... తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ, రాష్ట్ర ఏర్పాటులో సువర్ణాక్షరాలతో లిఖించబడిన దినం. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ గతిని మార్చేసిన చారిత్రక సందర్భం. నాలుగున్నర కోట్ల ప్రజలను ఒక్క టి చేసి, ఊరూ వాడను ఏకం చేసి, ముక్తకంఠంతో ఉద్యమ అగ్రనేత కు యావత్ తెలంగాణ ప్రజలు మద్దతుగా నిలిచిన రోజు. తెలంగాణ రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా తెరాసను స్థాపించి, లక్ష్య సాధనకై, ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనా వెరవక, అలుపెరుగని పోరాట స్ఫూర్తితో, లక్ష్య సాధన పై అకుంఠిత విశ్వాసంతో, మరణ శాస నాన్ని స్వయంగా లిఖించుకుని, సంతకించ డానికి సంసిద్ధమై ప్రాణ త్యాగానికి తెరాస అధినేత సిద్ధమైన రోజు. అదే కేసిఆర్ ఆమరణ దీక్ష ప్రారంభానికి సిద్ధమైన రోజు. కేసిఆర్ త్యాగ నిరతే ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావానికి పునాది యనేది వివాద రహిత అంశం. కాదనలేని వాస్తవం. 2009 నవంబర్ 29న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మొదలు పెట్టిన ఆమరణ దీక్ష మలి దశ ఉద్యమంలో కీలక ఘట్టంగా నిలిచి, ఢిల్లీ పాలకుల చేత రాష్ట్ర ఏర్పాటు ప్రకటనకు మూలమైన నేపథ్యం, కేసిఆర్ ఆమరణ దీక్ష సందర్భం, క్రమాను గత సంఘటనల క్రమాన్ని మననం చేసుకునే ప్రయత్నం. ఆమరణ నిరాహార దీక్షకు ముందు వ్యూహరచన, మానసిక సన్నద్ధం కోసం 26వ తేదీ సాయంత్రం కేసిఆర్ కరీంనగర్ తీగల గుట్టపల్లిలోని ఉత్తర తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. అప్పటికే దీక్షకు సంబంధించి వాతావరణం వేడెక్కడంతో, ఆయనకు పార్టీ శ్రేణులు అపూర్వ స్వాగతం పలికాయి. మహిళలు ముందుండి వీరతిలకం దిద్దారు. కేసిఆర్ తెలంగాణ భవన్‌లో బస చేయడంతో ప్రభుత్వం కరీంనగర్‌పై ప్రత్యేక దృష్టి నిలిపింది. కేసిఆర్ దీక్షను అడ్డుకోవడానికి 144 సెక్షన్ విధించడం, తెలంగాణ భవన్ వద్ద భారీగా పోలీసులు, ఇంటలిజెన్స్ వర్గాలు చేరడంతో కరీంనగర్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కేసిఆర్ ఆమరణ దీక్ష చేపడుతారా, పోలీసులు అడ్డుకుంటారా అనే సంశయం యావత్ తెలంగాణ ప్రజల్లో టెన్షన్. 29న ఉదయం దీక్షకు బయలు దేరకుండా హౌజ్ అరెస్టు చేస్తారని.. మార్గమధ్యలో అదుపులోకి తీసుకుంటారని, దీక్షాస్థలి సమీపంలో అరెస్టు చేస్తారంటూ పలు ఊహాగానాలు చోటు చేసుకున్నాయి. అనాటి అర్ధరాత్రి ఎమి జరగనుందో అని 28వ తేదీ రాత్రి కరీంనగర్‌లో ఉత్కంఠ క్షణక్షణం పెరిగింది. దీక్షను అడ్డుకోవడానికి అన్ని రకాల ప్రయత్నాలు జరిగాయి. ప్రభుత్వం కేసిఆర్ బస చేసిన ఉత్తర తెలంగాణ భవనం వద్ద పెద్ద ఎత్తున పోలీసు బలగాలను మోహరించింది. అర్ధరాత్రి 12 గంటలకు భవన్‌ను పోలీసులు చుట్టు ముట్టారు. పోలీసుల ప్రయత్నాలను ఎదుర్కోవడానికి కార్యకర్తలు, నేతలు కూడా పెద్ద సంఖ్యలో భవన్‌కు చేరుకొని కేసిఆర్ కు అండగా లోపలే ఉండి పోయారు. రాత్రంతా ధూంధాం నిర్వహించారు. కార్యకర్తలు పలుమార్లు పోలీసులపైకి రాళ్లు రువ్వడంతో ఉద్రిక్తత పెరిగింది. 29వ తేదీ ఉదయం తెలంగాణ భవన్‌లోనే మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించి ప్రభుత్వ దమనకాండను నిరసించారు. ఉత్తర తెలంగాణ భవన్ నుంచి దీక్షకు సిద్ధమయ్యారు. తర్వాత ఉదయం 7.30 గంటలకు తెరాస సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్, నాయిని నర్సింహారెడ్డి, కెప్టెన్ లక్ష్మీకాంతరావుతో కలిసి మెదక్ జిల్లా సిద్ధిపేట దగ్గర రంగధాంపల్లిలో ఏర్పాటు చేసిన దీక్షా స్థలికి వాహనంలో బయలు దేరారు. భవన్‌లో కాకుండా మార్గమధ్యలో అరెస్టు చేయాలనే పక్కా వ్యూహంతో పోలీసులు కేసిఆర్ ను వెంబడించారు. కేసిఆర్ కాన్వాయ్ బయలు దేరగానే, కార్తకర్తలు, మీడియా వాహనాలు కాన్వాయ్‌ను అనుసరించకుండా అల్గునూర్ బ్రిడ్జివద్ద నిలిపివేశారు. ఎమ్మెల్యేల వాహనాలను సైతం అనుమతించ లేదు. అత్యంత నాటకీయ పరిణామాల మధ్య అల్గునూరు ఛౌరస్తా వద్ద వాహనాన్ని నిలిపివేసి కేసిఆర్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.అరెస్టుకు నిరసనగా అల్గునూరు ఛౌరస్తాలోని రోడ్డుపై కూర్చొని కేసిఆర్ కొద్దిసేపు ఆందోళన చేశారు. కార్యకర్తలు వాహనాల టైర్లలో గాలి తీసి ముందుకు కదలకుండా చేశారు. అక్కడి నుండి కెసిఆర్‌ను మరో వాహనంలో హుజురాబాద్, వరంగల్ మీదుగా పోలీసులు ఖమ్మం తరలించారు. ఆగ్రహించిన కార్యకర్తలు ఆర్టీసీ బస్సు అద్దాలు ధ్వంసం చేశారు. కేసిఆర్ కు మెజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్‌కు ఆదేశించడంతో.. ఖమ్మం జైలుకు తరలించగా, జైలులోనే ఆయన ఆమరణ దీక్ష ప్రారంభించారు. అలా తెలంగాణ భగ్గుమంది. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులు వేల సంఖ్యలో రోడెక్కారు. జైల్లోనే గులాబీ అధినేత దీక్షతో, ఆరోగ్యం క్షీణించడంతో హైదరాబాద్ నిమ్స్ కు తరలించారు. డాక్టర్లు వద్దంటున్నా నిమ్స్ లో కూడా దీక్ష కొనసాగించిన కేసీఆర్... కేంద్రం దిగి వస్తేనే వెనక్కు తగ్గుతానని స్పష్టం చేశారు. కేసిఆర్ ఆరోగ్యం క్షీణిస్తోందన్న సమాచారంతో.. తెలంగాణలో అగ్గిరాజుకుంది. ఉస్మానియా యూనివర్సిటీ ఉరకలెత్తింది. కాకతీయ విశ్వవిద్యాలయం కదం తొక్కింది. శాతవాహన శివాలెత్తింది. పోలీసులు రబ్బరు బుల్లెట్లు వదిలినా.. బాష్పవాయు గోళాలు పేల్చినా విద్యార్థులు పిడికిళ్లు దించలేదు. డాక్టర్లు, లాయర్లు, ఇంజినీర్లు, మేధావులు, రాజకీయ నాయకులు, టీచర్లు, విద్యార్థులు. కోట్ల గొంతుకలు ఒక్కటయ్యాయి. 10 జిల్లాల్లో ఎటు చూసినా జై తెలంగాణ నినాదమే వినిపించింది. వరుస బంద్ లతో బస్సులు, రైళ్లు స్తంబించి పోయాయి. పరిస్థితి చేయి దాటుతుండడంతో.. అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి రోశయ్య అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఉమ్మడి రాష్ట్రానికే కట్టుబడి ఉన్న సీపీఎం మినహా మిగిలిన అన్ని పార్టీలు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు అంగీకరించాయి. ఇదే విషయం స్పష్టం చేస్తూ ఢిల్లీకి నివేదిక కూడా ఇచ్చాయి. చివరికి కేసీఆర్ దీక్ష ప్రారంభించిన 12 రోజులకు.. సరిగ్గా డిసెంబర్ 9.. 2009న కేంద్రం దిగి వచ్చి ప్రత్యేక రాష్ట్ర ప్రక్రియ ప్రారంభిస్తున్నట్టు ఆ రోజు అర్ధరాత్రి.. అప్పటి కేంద్ర హెూం మంత్రి చిదంబరం ద్వారా ప్రకటింప చేశారు. ఈ ప్రకటనతో యావత్ తెలంగాణ పులకించి పోయింది.

ఆందోళన స్థానంలో హర్షాతిరేకాలు చేరాయి. ధర్నాలు, నిరసన స్థానంలో సంబరాలు, విజయోత్సవాలు కనిపించాయి. అయితే రోజులోనే పూర్తిగా మారి పోయింది. తెలంగాణ ప్రకటనను అడ్డుకునేందుకు.. సీమాంధ్ర ప్రజాప్రతినిధులు రాజీనామాలతో ఒక్కటయ్యారు. సీమాంధ్ర నేతల తీరుతో కేంద్రం కూడా వెనక్కి తగ్గింది. రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను పక్కన పెట్టింది. ఈ ఆలస్యమే తెలంగాణ ఉద్యమకారుల్లో మరింత ఉద్రేకాన్ని రగిల్చింది. చివరగా అన్ని వర్గాల పోరాటంతో తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది.

## రైతు కోసం గళమెత్తిన సంస్కర్త

పందొమ్మిదవ శతాబ్దపు సంఘ సంస్కర్తల్లో రైతుల గురించి పోరాడిన ఏకైక సంస్కర్త జోతిరావు పూలే. జోతిరావు తండ్రి గోవింద్ రావు పూల వ్యాపారి. ఆయనకు కొంత భూమి ఉండేది. ఆ భూమిలో పూలు పండించి పూనాలోని తన అంగట్లో అమ్మేవాడు. చిన్నతనంలో జోతిరావు కూడా పొలంలో, అంగడిలో పనిచేశాడు. అలా రైతు నేపథ్యం నుండి వచ్చిన పూలే ఆనాటి శూద్రులు, అతి శూద్రులు ఎదుర్కొంటున్న వివిధ సామాజిక సమస్యలతో పాటు రైతు, కార్మిక సమస్యలపై కూడా పోరాడారు. ఖండే అనే నాయకుడితో కలిసి బొంబాయిలో కార్మిక సంఘం నెలకొల్పారు. సామాజిక ఆర్థిక పోరాటాలు రెండింటినీ ఆయన నిర్వహించారు. చాలా వరకు సామాజిక దోపిడి. ఆర్థిక దోపిడి కలిసే ఉంటాయి. మన దేశంలో మరీనూ. ప్రతిఘటన లేని ఆర్థిక దోపిడీకి సామాజిక పెత్తనం ఒక అదనపు సాధనం. కనుక పూలే రెండు రంగాల్లోనూ పోరాడారు. పూనా ప్రజల చేత 'మహాత్మా' అన్న బిరుదు పొందిన పూలే 1827 ఏప్రిల్ 11న పూనాలో పుట్టారు. 1890 నవంబర్ 28న మరణించారు. ఆనాటి రైతు సమస్యలను బ్రిటిష్ పాలకుల దృష్టికి తెచ్చి వాటి పరిష్కారానికి పూలే పలు చర్యలు సూచించారు. దాదాపు 150 ఏళ్ల క్రితం 1883లో సేత్కార్యాచ అసూడ్ (సేద్యగాని చర్నాకోల) పేరుతో మరాఠీలో రైతు సమస్యలపై ఒక పుస్తకం రాశారు. అందులో రైతు శ్రమ ఫలితాన్ని మతాచారాల పేర పురోహితులు, భూవివాదాల్లో రైతులను మోసగించి కులకర్ణీలు, బ్రాహ్మణ ఉద్యోగులు అలాగే ప్రభుత్వం వారిని ఎలా దోచుకొంటుందో వివరంగా చెప్పారు. ఆ సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన సూచనలు నేటికీ ప్రాసంగికమైనవే.సనాతన ధర్మం ఎంతో గొప్పదని ఎవరు ఎంత భుజం చరిచినా అది శూద్రులను, అతిశూద్రులను ఎలాంటి హక్కుల్లేని దాసులుగా మార్చిందన్నది దాచిపెట్టలేని నిజం. వర్ణాశ్రమ ధర్మాన్ని, పురాణాలను, వేదాలను సవాలు చేసిన పూలే రైతుల కోసం కూడా గళం విప్పారు. పూలేకు ముందు ఆ తర్వాత వచ్చిన అనేక మంది సంస్కర్తలు ఆంగ్లేయ విద్యతో, యూరపు ఉద్యమాలతో స్ఫూర్తి పొంది హిందూ మతంలో సంస్కరణల కోసం కృషి చేశారు. జవహర్ లాల్ నెహ్రూ చెప్పినట్లు ఆ సంస్కరణలు సమాజంలోని అట్టడుగు తరగతులకు చేరలేదు. పూలే దానికి ఒక మినహాయింపు.

హిందూ మతంలో సముద్రయానంపై విధించిన నిషేధం కూడా దోపిడీలో భాగమేనని పూలే చెప్పారు. పశ్చిమ దేశాల విజ్ఞానాన్ని, అక్కడి మానవ హక్కులను మన దేశ వాసులు గమనిస్తే తమ ఆధిపత్యానికి, దోపిడికి ప్రమాదం ఏర్పడుతుందని భావించిన ఆధిపత్య వర్గాలు భయపడ్డాయన్నారు. శూద్ర రైతుల దయనీయ స్థితికి మతపరమైన, సమాజపరమైన కారణాలు అనేకం ఉన్నాయి. వాటిలో కొన్నింటినైనా చర్చకు పెట్టాలన్న ముఖ్య ఉద్దేశంతో తాను ఆ గ్రంథం రాశానని చెప్పారు. మతం మానవ కల్పితమే కాదు, అది క్రూరమైందని కూడా ఆయన అన్నారు. బ్రాహ్మణోమ దైవతం ( బ్రాహ్మణుడే నా దైవం) అన్న భావన శూద్ర రైతుల్లో ఉన్నంత కాలం వారు పీడన నుండి బయటపడరని చెప్పారు. రైతును పురోహితులు దోచుకోవడం అతను పుట్టక ముందు నుండే మొదలు పెడ్తారు. అతను చనిపోయాక ఉత్తర క్రియలు, శ్రాద్ధకర్మల పేర కూడా ఎలా దోచుకుంటారో పూలే తన పుస్తకంలో వివరంగా చెప్పారు. బ్రిటిష్ పాలనలో రైతులపై విధిస్తున్న భూమి శిస్తును కట్టలేని స్థితిని వివరిస్తూ పూలే ఒక విషయం చెప్పారు. గతంలో రాజుల దగ్గర సైనికులుగా, గుర్రాలు, పశువులు, ఒంటెలు, ఏనుగులకు సంరక్షకులుగా శూద్ర అతిశూద్రుల కుటుంబాల నుండి ఎవరో ఒకరు ప్రభుత్వ ఉద్యోగంలో ఉండేవారు. దాని వల్ల ఆ కుటుంబాలకు భూమి శిస్తు చెల్లించడం ఒక సమస్యగా ఉండేది కాదు. ఇప్పుడు ఆ ఉద్యోగాలు లేవు రైతులు భూమి శిస్తు చెల్లించలేక పోతున్నారని చెప్పారు. కేవలం కొద్ది పాటి భూమిపై ఆధారపడి జీవించే వారి స్థితి నేటికీ అలాగే ఉంది. భూమి శిస్తు లేకపోయినా రైతులు రకరకాల దోపిడీకి గురవుతున్నారు. తక్కువ భూమి గల రైతులు గొర్రెలు, మేకలు, పశువులు పెంచుకొని కొంత ఆదాయం పొందేవారు. బ్రిటిష్ పాలకులు పచ్చిక బయళ్లను కూడా అడవులుగా గుర్తించడం వల్ల జీవాలకు మేత లేదు. కనుక అడవుల్లో కొంత భాగాన్ని పచ్చిక బయళ్ల కోసం గ్రామాలకు అప్పగించాలని కోరారు. బ్రిటిష్ వారి పారిశ్రామిక ఉత్పత్తులతో పోటీ పడలేక దేశంలోని వృత్తిదార్లు బతుకుదెరువు కోల్పోయారు. తిండి దొరకని స్థితికి చేరారు. అర్థాకలితో చస్తున్నారని పూలే చెప్పారు. రైతులు ఆత్మహత్యల గురించి ఆయన ప్రస్తావించలేదు. కాని ఆత్మహత్య చేసుకోవాలన్న ఆలోచన మాత్రం వారికి కల్గుతోందని చెప్పారు.

బ్రిటిష్ ప్రభుత్వ వైఫల్యాలను కూడా ఆయన వదల్లేదు. చదువు పేర స్థానిక పన్నుల రూపంలో లక్షల రూపాయలను వసూల్ చేస్తున్నారు. అందులో మూడవ వంతు మాత్రమే అక్కడో ఇక్కడో స్థాపించిన బడులపై ఖర్చు చేస్తున్నారు. పిల్లలను బడికి పంపిస్తున్న రైతుల సంఖ్య చాలా తక్కువ. రైతులందరూ తమ పిల్లలను తప్పక బడికి పంపాలన్న ఉత్తర్వును ప్రభుత్వం జారీ చేయాలని పూలే కోరారు. అలా నిర్బంధోచిత విద్య ఆవశ్యతను ఆయన శతాబ్దంన్నర క్రితమే చెప్పారు. పాఠాలు చెప్పాల్సిన పంతుళ్లు పవిత్రం అపవిత్రం అంటూ విద్యార్థులపై ఆంక్షలు పెడతారు. పైగా క్రతువుల నిర్వహణల్లో మునిగి చదువు చెప్పరు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదు. కనుక రైతుల పిల్లలు ఎంతమంది చదువుకొన్నారు. వారిలో ఎంత మంది ప్రభుత్వ ఉద్యోగంలో చేరగల విద్యను పొందారు అన్న విషయాలను ప్రభుత్వం రాజ పత్రం (గెజిట్)లో ప్రచురించాలని పూలే డిమాండ్ చేశారు. అన్ని ఉద్యోగాలను బ్రాహ్మణులే కాజేయకుండా వారికి వారి జనాభా ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాలు కేటాయించి మిగిలిన ఉద్యోగాలను శూద్ర అతిశూద్రులకు ఇవ్వాలన్నారు. రైతుల పిల్లలకు నాణ్యమైన విద్య అందాలంటే రైతు కుటుంబాల నుండే టీచర్లు ఉండాలి. విద్యార్థులకు ఒక నిర్ణీత కాలం సాధారణ విద్యనందించి ఆ తర్వాత వ్యవసాయ సంబంధ శిక్షణివ్వాలి. వారిలో సత్ప్రవర్తన గల విద్యార్థులను 6వ తరగతి పాసయ్యాక గ్రామ పాటిళ్లుగా నియమించాలి. అలాచేస్తే బ్రాహ్మణ కులకర్ణీ (కరణాల)లు పెట్టే బాధల నుండి రైతులను తప్పించవచ్చు. కొంత కాలం పాటు ప్రభుత్వ ఉద్యోగాల్లో నియమించడం ఆపేసి ఆ ఉద్యోగాల్లోకి రైతు కుటుంబాల యువకులను తీసుకోవాలని కూడా ఆయన సూచించారు. బ్రిటిష్ పాలకులు ఆ పని చేయకపోయినా పూలే అభిమాని సాహు మహరాజు తన రాజ్యంలో బ్రాహ్మణేతరులకు రిజర్వేషన్లను అమలు చేశారు.

ముప్పయ్యేళ్లకు ఒకసారి ప్రభుత్వం భూమి శిస్తును సవరిస్తుంది. ఆ సమయంలో ఎంతోకొంత శిస్తును పెంచకుండా బ్రిటిష్ అధికార్లు ఒప్పుకోరు. పైగా భూమిని సర్వే చేస్తున్నప్పుడు అక్కడ ఉండాల్సిన బ్రిటిష్ అధికార్లు ఆ పనిని బ్రాహ్మణ ఉద్యోగులకు వదిలి వేటకు వెళ్తారు. ఒక క్రమ పద్ధతి లేకుండా బ్రాహ్మణ ఉద్యోగులు శిస్తును పెంచుతారు. భూ వివాదాల కేసుల్లో బ్రాహ్మణ గుమస్తాలు రైతుల స్టేట్‌మెంట్లను మార్చి రాస్తారు. వాటి ఆధారంగా మెజిస్ట్రేట్లు తప్పుడు తీర్పులిచ్చి రైతులకు అన్యాయం చేస్తున్నారు. ఎక్కువ భూమిగల రైతులు తమ భూమిని సాగు చేయక పడావు పెడుతున్నారు. ఫలితంగా తిండి గింజల ఉత్పత్తి తగ్గుతోంది. పెరుగుతున్న జనాభాకు తగినట్లు పంటల ఉత్పత్తికి ప్రభుత్వం చర్యలు చేపట్టదు. తమ గోడును కలెక్టర్‌కు చెప్పుకోవడానికి వచ్చిన రైతును బ్రాహ్మణ ఉద్యోగులు గోస పెడ్తారు. తప్పుడు సాకులతో రైతులను అరెస్టు చేయిస్తారు. కేసులు ఎత్తేయడానికి గుమాస్తాలు, పోలీసులు లంచాలు గుంజుతారు. వారు వడ్డీ వ్యాపారుల నుండి కూడా లంచాలు తీసుకొని రైతులను కష్టాల పాల్జేస్తున్నారు. మద్యం, వేట ఈ రెండింటి మైకంలో పడిన ఆంగ్లేయ అధికారులు రైతుల గోస పట్టించుకోరని పూలే విమర్శించారు.వ్యవసాయ ఉత్పత్తిని పెంచడానికి కూడా పూలే పలు సూచనలు చేశారు. వ్యవసాయంలో యూరపు దేశాల తరహాలో ఆధునిక పనిముట్లను ప్రవేశపెట్టాలి. వాటి ఉపయోగంపై శిక్షణివ్వాలన్నారు. గోమాంస భక్షణను ఆయన వ్యతిరేకించలేదు. అయితే వ్యవసాయానికి అవసరమైన పశువుల సంఖ్య తగ్గకుండా ముస్లింలు, ఆంగ్లేయులు విదేశాల నుండి దిగుమతి చేసుకొని వాటి మాంసం తినాలన్నారు. వాగులపై ప్రభుత్వం చిన్న చిన్న ఆనకట్టలు కట్టి వర్షపు నీటితో పాటు నదుల్లోకి పశువులను వెళ్లే భూసారాన్నీ కాపాడాలని కోరారు. కొండలు, గుట్టల్లో వీలైనన్ని చెరువులు కట్టించాలి. వాటి వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయి. పంటల దిగుబడులూ పెరుగుతాయి. సేద్యపు బావులు తవ్వుకొనే రైతులకు ప్రోత్సాహాలు అందించాలి. విదేశాల నుండి మేలు జాతి గొర్రెలను ప్రభుత్వమే దిగుమతి చేసుకొని ఆ జాతిని అభివృద్ధి చేయాలి. అడవి జంతువుల నుండి పంటలు కాపాడుకోవడానికి రైతులకు తుపాకీ ఉంచుకోవడానికి అనుమతినివ్వాలి. లేదంటే పంట నష్టాన్ని ఉన్నతాధికారుల జీతాల్లో కోసి రైతులకివ్వాలి. కమ్మరి, వడ్రంగి పని నేర్చుకొన్న రైతు కుటుంబాల పిల్లల్ని విదేశాలకు తీసుకెళ్లి అక్కడి వ్యవసాయ పాఠశాలలను, పంటపొలాలలను చూపెట్టాలి. దాని వల్ల వారు మెరుగైన వ్యవసాయ పరికరాలను తయారు చేయగలరు. లక్షలాది రైతులు సరైన తిండికీ, బట్టకు నోచుకోలేని దశలో పోలీసు, న్యాయ శాఖ, మిలిటరీ, రెవెన్యూ తదితర ఉద్యోగులకు ప్రభుత్వం భారీగా వేతనాలు, పింఛన్లు ఇవ్వడమేమిటని ప్రశ్నించారు? అలా అని తక్కువ జీతం పొందే సైనికులు, కమ్మర్లు, వడ్రంగుల వంటి వారి జీతాలు తగ్గించరాదు. ఉన్నతాధికారుల జీతాలు తగ్గించాలని కోరారు. చిన్ననాటి ముస్లిం స్నేహితుల వల్ల తనకు హిందూ మతంలోని స్వార్థం ఏమిటో అర్థమయిందన్నారు. తనకు జ్ఞానభిక్ష పెట్టిన స్కాటిష్ మిషన్‌కు, ప్రభుత్వ పాఠశాలకు కృతజ్ఞతలు తెలిపారు. తన అభిప్రాయాలను పుస్తక రూపంలో తెలియచేయడానికి స్వేచ్ఛనిచ్చిన బ్రిటిష్ ప్రభుత్వ రాజకీయ వ్యవస్థకు, పుస్తకం ప్రచురణకు ఆర్థిక సహాయం చేసిన బరోడా మహారాజుకు కూడా పూలే కృతజ్ఞతలు తెలిపారు.

# పోలవరం మట్టి స్కామ్ లో వంశీ బుక్కు..

విజయవాడ, నవంబర్ 28, గన్నవరం నియోజకవర్గమంటే గుర్తొచ్చే పేరు వల్లభనేని వంశీ మోహన్. తనపై గెలవాలని సౌండ్ చేసేవారు వల్లభనేని. కానీ ఎన్నికల్లో దారుణంగా ఓడిపోయారు. నియోజకవర్గానికి దూరమయ్యారు. అయితే 1000 కోట్ల రూపాయల మట్టి తవ్వేశారన్న ఆరోపణలు ఆయన మీద బలంగా వినిపిస్తున్నాయి వల్లభనేని వంశీ మోహన్ ఇటీవల కనిపించడం మానేశారు. ఆయనపై త్వరలో కేసులు నమోదవుతున్న దృష్ట్యా అజ్ఞాతంలోకి వెళ్లిపోయారని ప్రచారం నడిచింది.వాస్తవానికి వైసీపీ ఓడిపోయిన తర్వాత ఆయన ఆచూకీ లేకుండా పోయింది.ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజు కలిసి బయటకు వెళ్లిపోయిన వంశీ..తన సొంత నియోజకవర్గంలో గన్నవరంలో అడుగుపెట్టలేకపోయారు. అప్పుడప్పుడు కోర్టు కేసులకు మారువేషంలో వస్తున్నారు. అయితే తొలుత ఆయన అమెరికా పారిపోయారని ప్రచారం నడిచింది. కానీ మధ్య మధ్యలో కనిపించారు.వైసిపి ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో కొడాలి నాని పక్కనే దీనంగా కూర్చున్నారు. పూర్తిగా రాజకీయాలను విడిచిపెట్టి అమెరికా వెళ్లిపోతారని కూడా తెగ ప్రచారం నడిచింది. అయితే ఆయన ఎక్కడికి వెళ్ళినా కూటమి ప్రభుత్వం విడిచి పెట్టే ఛాన్స్ లేదు.అందుకే తన అనుచరుల వద్ద తాను రాజకీయాలకు దూరము అవుతానని అర్థం వచ్చేలా మాట్లాడారు. కొందరు కుల పెద్దలు రంగంలోకి దిగి కాపాడేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు కూడా తెలుస్తోంది. అయితే గన్నవరంలో వంశి అనుచరులు పెద్ద ఎత్తున అరెస్టు అవుతున్నారు. తరువాత అరెస్టు వల్లభనేని వంశీ దేనని ప్రచారం నడుస్తోంది. అయితే అది మామూలు కేసు కాదట. దాదాపు 100 కోట్లు విలువ చేసి ఆర్థిక నేరానికి వంశీ పాల్పడినట్లు తెలుస్తోంది. దాని చుట్టూ ఉచ్చు బిగుస్తున్నట్లు సమాచారంవల్లభనేని వంశీ 2019 ఎన్నికల్లో టిడిపి తరఫున గెలిచారు. అయితే ఆయనపై ఉన్న బినామీ ఇళ్ళ పట్టాల కేసు ఒకటి బయటకు తెచ్చింది వైసిపి. పార్టీలోకి వస్తేనే ఎటువంటి కేసు లేకుండా చూస్తామని హామీ ఇచ్చింది.పార్టీలోకి వెళ్లిన తర్వాత ఆ కేసును అడ్డం పెట్టుకొని చంద్రబాబు కుటుంబం పై విరుచుకుపడేలా చేసింది జగన్ సర్కార్.అయితే ఇంతవరకు జరిగింది ఇదేనని అంతా భావించారు. అయితే వంశీ హయాంలో పోలవరం కాలువ గట్లను కూడా తవ్వుకొని అమ్మేసుకున్నట్లు తాజాగా తెలుస్తోంది. దాదాపు 100 కోట్ల రూపాయలు కొల్లగొట్టినట్లు ప్రభుత్వం ప్రాథమిక విచారణలో తేలింది. ఇక కేసు పెట్టి అరెస్టు చేయడమే మిగిలింది.మొత్తం బినామీలతోనే ఈ తతంగం జరిపినట్లు ఆరోపణలు ఉన్నాయి. తన వద్ద పనిచేసే డ్రైవర్లు, వైసీపీ నేతల దగ్గర పనిచేసిన వారిని బినామీలుగా పెట్టి లైసెన్సులు తీసుకున్నారు. తీసుకున్న లైసెన్సులు ఒకచోట అయితే మరోచోట తవ్వకాలు జరిపారు. ఇలాంటి లెక్కలను విజిలెన్స్ బయటకు తీసింది. దాదాపు 100 కోట్ల మేర అక్రమాలు జరిగినట్లు గుర్తించింది.అయితే పూర్తిస్థాయిలో రంగంలోకి దిగిన విజిలెన్స్ బినామీ దారులను అరెస్టు చేయడం ప్రారంభించింది. అయితే తాము అటువంటి లైసెన్సులు తీసుకోలేదని..ఆధార్ కార్డు జిరాక్సు వల్లభనేని వంశీ అడిగితే ఇచ్చామని వారు చెబుతున్నారు.తమ ఆధార్ కార్డులు పెట్టి వంశీ లైసెన్స్ తెచ్చుకుని చదువుకున్నారని వాంగ్మూలం ఇచ్చారు. దీంతో వల్లభనేని వంశీ పై రేపో మాపో పట్టిష్టమైన ఒక కేసు నమోదు అయ్యే అవకాశం ఉంది.అదే జరిగితే ఆయనపై క్రిమినల్ కేసుతో పాటు ఆర్థికపరమైన కేసులు కూడా నమోదయ్యే అవకాశం కనిపిస్తోంది.

# వేగం పెరిగిన పోలవరం

ఏలూరు, నవంబర్ 28, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో వేగం పెంచిన రాష్ట్ర ప్రభుత్వం ఈసారి ఎట్టిపరిస్థితుల్లోనూ ఈ ఐదేళ్ల పాలనా కాలంలోనే ప్రాజెక్టును పూర్తి చేయాలని గట్టి పట్టుదలగా ఉంది. ఈ నేపథ్యంలోనే ప్రాజెక్టుకు సంబంధించిన కీలక పనులను పట్టాలమీదకు ఎక్కిస్తోంది. ఇప్పటికే ప్రాజెక్టు సైట్ లో అనేక పనులు పరుగులు పెడుతుండగా.. ఇప్పుడు డయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి ముందు చేపట్టాల్సిన ముఖ్యమైన నిర్మాణాల్ని చేపట్టింది. అందులో భాగంగా.. డయాఫ్రమ్ వాల్ ప్లాట్ ఫారమ్ పనులకు శ్రీకారం చుట్టింది.ఆంధ్రప్రదేశ్ పునర్విభజన సమయం నుంచి పోలవరం చుట్టూ ఏపీ రాజకీయం తిరుగుతుంది. ఆ రాష్ట్రంలోని వేల ఎకరాలకు సాగు అందించడంతో పాటు పుష్కలంగా త్రాగు అందించే పోలవరాన్ని మేము పూర్తి చేస్తామంటే మేము పూర్తి చేస్తామంటూ హామీలు ఇచ్చారు. ఇప్పటి వరకు రెండు ప్రభుత్వాలు పూర్తి స్థాయిలో పరిపాలన పూర్తి చేసుకుని.. ఇప్పుడు మూడో ప్రభుత్వం ఏర్పడినా ప్రాజెక్టు మాత్రం అనుకున్న మేర పురోగతిలో లేదు. అందుకే.. ఈ సారి తన పాలనలోనే ఎలాగైనా పోలవరాన్ని పూర్తి చేయాలని గట్టి సంకల్పంతో ఉన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.వర్షాకాలంలో పెద్ద ఎత్తున నీటి ప్రవాహం ఉండే పోలవరంలో నిర్మాణాలకు అనేక పద్దతుల్ని వినియోగిస్తున్నారు. వాటిలో డయాఫ్రమ్ వాల్ నిర్మాణం చాలా ముఖ్యమైంది అంటూ చాలా సార్లు అధికారులు, ముఖ్యమంత్రులు ప్రకటనలు చేశారు. కానీ.. ఇంతవరకు దాని నిర్మాణాన్ని మాత్రం పూర్తి చేయలేదు. ఒక్కొక్కరు ఒక్కో కారణం చూపుతూ డయాఫ్రమ్ వాల్ నిర్మాణాన్ని పూర్తి చేయలేకపోయారు. ముఖ్యంగా జగన్ హయంలో డయాఫ్రమ్ వాల్ రక్షణకు, మిగతా పనుల పూర్తికి చర్యలు చేపట్టలేదంటూ చంద్రబాబు ఇప్పటికే అనేక సార్లు విమర్శించారు. ఈ కారణంగానే.. చంద్రబాబు నిర్మించిన వాల్ చాలా వరకు దెబ్బతిన్నది అని ఇటీవల వెల్లడించారు.అప్పట్లో రూ.400 కోట్లతో పూర్తయిన డయాఫమ్ వాల్ నిర్మాణం చాలా వరకు దెబ్బతినడంతో ఇప్పుడు మళ్లీ తిరిగి నిర్మించాల్సి వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఇందుకోసం ఏకంగా రూ.900 కోట్లకు పైగానే ఖర్చు చేయాల్సి వస్తుందని తెలిపారు. కాగా.. ఈ నిర్మాణానికి సంబంధించిన కీలక ముందస్తు పనులు ప్రారంభించారు. ప్రభుత్వం ప్రాథామ్యాల మేరకు.. ఈ పరిపాలనా కాలంలోనే పోలవరాన్ని పూర్తి చేయాలని సంకల్పించడంతో.. కీలకమైన డయాఫ్రమ్ వాల్ ప్లాట్ ఫారమ్ పనులు చేపట్టారు.

వచ్చే ఏడాది మొదటి నెలలో డయాఫ్రమ్ వాల్ నిర్మాణం తిరిగి చేపట్టనున్నారు. అందుకే.. ముందస్తు సపోర్టింగ్ నిర్మాణాలు వేగంగా చేపడుతున్నారు.ఎగువ, దిగువ కాఫర్ డ్యాంలకు మధ్య పాత డయాఫ్రమ్ వాల్ నిర్మిస్తుండగా.. వాటికి సమీపంలో ఈ ప్లాట్ ఫారమ్ ను కడుతున్నారు.

డయాఫ్రం వాల్ వెడల్పు 1.5 మీటర్లు మందంగా ఉంటుందని అధికారులు తెలిపారు. కాగా.. ఈ నిర్మాణాన్ని ప్లాస్టిక్ కాంక్రీట్ అనే ప్రత్యేకమైన మిశ్రమంతో చేపట్టినట్లు అధికారులు వెల్లడిస్తున్నారు.

# అన్న అలా... చెల్లెలు ఇలా

విజయవాడ, నవంబర్ 28, 38 శాతం ఓట్లొచ్చి అసెంబ్లీకి వెళ్లని మీరు 1.7 శాతం ఓట్లు వచ్చిన మాకు పెద్ద తేడా లేదని ఓ సందర్భంలో వైసీపీని ఉద్దేశించి షర్మిల అన్నారు. అయితే తాము వైసీపీ కంటే చాలా మెరుగు అని నిరూపించేందుకు రోజు రోజుకు దూకుడుగా వ్యవహరిస్తున్నారు. రకరకాల సమస్యలతో వైసీపీ వెనుకబడిపోతూండగా.. ప్రజాసమస్యలతో పాటు రాజకీయ అంశాల్లో షర్మిల దూకుడుగా వ్యవహరిస్తూ అధికార కూటమిని ఢీ కొడుతున్న ఏకైక నాయకురాలిగా కనిపిస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి బయటకు రాక చాలా కాలం అయింది. ప్రెస్‌మీట్లు పెట్టడం తప్ప పెద్దగా రాజకీయ కార్యకలాపాలేమీ చేపట్టడం లేదు. ఎన్నికల్లో ఘోరపరాజయం తర్వాత ఎలా ప్రజల్లోకి వెళ్లాలన్న దానిపై జగన్ ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోయారు. అప్పుడే అంత అవసరం ఏముందని అనుకున్నా.. రాజకీయంగా దూకుడుగా ఉన్నామని అనిపించుకోవడానికి వచ్చిన అవకాశాలన్నింటినీ వదులుకుంటున్నారు. ఏ రాజకీయ పార్టీకి అయినా విపక్షంలో ఉంటే అసెంబ్లీకి మించిన పోరాట బరి ఉండదు. కానీ జగన్ తనకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వలేదని వదులుకున్నారు. కనీసం ఆ కారణం కాకుండా ఇంకో ప్రజాకోణంలో బలమైన కారణం చెప్పినా ప్రజల్ని కన్విన్స్ చేసినట్లుగా ఉండేది. ఓ వైపు పార్టీ కార్యకర్తలను విస్తృతంగా అరెస్టు చేస్తున్నారు. పార్టీ నేతలపై వరుసగా కేసులు పడుతున్నాయి. వీటన్నింటిపై ప్రశ్నించి పార్టీ క్యాడర్ కు ధైర్యం ఇచ్చే ప్రయత్నం చేయలేదు. ఓ వైపు పార్టీ క్యాడర్ సైలెంట్ అయిపోయింది. సీనియర్ నేతలు నోరు తెరిచేందుకు పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. ఇలాంటి సమయంలో వైసీపీకి వరుసగా ఒక దాని తర్వాత ఒకటి సమస్యలు వస్తున్నాయి. ఏపీ ప్రభుత్వం చేపడుతున్న విచారణలకు తోడు కొత్తగా అమెరికా నుంచి ఓ పిడుగు పడింది. సెకీతో చేసుకున్న ఒప్పందాల విషయంలో జరుగుతున్న ప్రచారం జగన్‌కు ఇబ్బందికరంగా మారింది. ఆ ఇష్యూ వచ్చిన రోజున అసెంబ్లీలో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యుల ఎన్నికలో ఓటేయాల్సి ఉన్నా ఉదయమే బెంగళూరు వెళ్లిపోయారు. ఈ విషయంలో వైసీపీ నేతలు ఎంతగా డిఫెండ్ చేస్తున్నా .. ఆ ఆరోపణలు చేసింది అమెరికాకు చెందిన ఎఫ్‌బీఐ కావడంతో.. వైసీపీ వాదన అంతగా ప్రజల్లోకి వెళ్లడం లేదు. జగన్ ఈ అంశంపై ఇంకా మాట్లాడలేదు. మరో వైపు షర్మిల దూకుడుగా ఉన్నారు. ఆమె సోషల్ మీడియా పోస్టుల దగ్గర నుంచి అదానీతో డీల్స్ వరకూ అన్నింటిపై అటు చంద్రబాబుపై ఇటు జగన్ పై విరుచుకుపడుతున్నారు. అదానీ డీల్ విషయంలో అటు టీడీపీని, ఇటు వైసీసీని కార్నర్ చేయడానికి ఆమె చాలా గట్టిగా ప్రయత్నిస్తున్నారు. డీల్ ఎందుకు క్యాన్సిల్ చేయడం లేదని ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నిస్తున్నారు. మరో వైపు వైసీపీని ఎంత బలహీనం చేస్తే కాంగ్రెస్ అంత బలపడుతుంది. అందుకే జగన్ ను వైసీపీ.. ఒకింత ఎక్కువగానే టార్గెట్ చేస్తున్నారు. దీంతో ఏపీలో వైసీపీ కన్నా ఎక్కువగా కాంగ్రెస్‌నే ప్రజా ప్రతిపక్షంగా పని చేస్తోందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# రియల్..సింగం తరహాలో కలెక్టర్ సాహసాలు

కాకినాడ, నవంబర్ 28,నీతి, నిజాయితీగా పనిచేస్తే ఎక్కడికైనా వెళ్లొచ్చు, ఎవరిరైనా ప్రశ్నించే అధికారం అధికారులకు ఉంటుంది. కానీ నిందితులు తెలివి మీరిపోయారు. టెక్నాలజీ వాడి ఏదో రూపంలో తమ కార్యకలాపాలు సాగిస్తుంటారు. కొన్ని సందర్భాలలో డ్యామిట్ కథ అడ్డం తిరిగింది అనుకోవాల్సి వస్తుంది. సరిగ్గా కాకినాడలో అలాంటి ఘటనే జరిగింది. సముద్ర మార్గంలో షిప్ ద్వారా జరుగుతున్న రేషన్ బియ్యం అక్రమ రవాణాను కాకినాడ జిల్లా కలెక్టర్ అడ్డుకున్నారు. పోలీసులతో కలిసి పడవలో వెళ్లి మరీ అక్రమంగా రవాణా చేస్తున్న పీడీఎస్ బియ్యాన్ని సీజ్ చేశారు.సింగం సినిమాలో హీరో సూర్య సముద్రంలోకి వెళ్లి ఛేజ్ చేసి నిందితులను పట్టుకుంటారు. అవసరమైతే విదేశాలకు వెళ్లి సైతం నిందితుడి ఆటకట్టించడం సినిమా చూసిన వారికి గుర్తుంటుంది. రియల్ లైఫ్ లో కాకినాడ తీరంలో సముద్రంలో అలాంటి ఛేజ్ సీన్ జరిగింది. సముద్ర మార్గంలో కాకినాడ నుంచి ఓ షిప్ ద్వారా బియ్యం ఎగుమతి అవుతున్నట్లు కలెక్టర్ షాన్ మోహన్ సగిలికి సమాచారం అందింది. కొందరు అధికారులతో అకస్మాత్తుగా సముద్ర తీరానికి వెళ్లారు. ఓ పడవలో సముద్రంలోకి వెళ్లి మరీ పీడీఎస్ బియ్యం లోడింగ్ చేసి అక్రమంగా ఎగుమతి చేస్తున్న సమయంలో ఆకస్మిక తనిఖీ చేశారు. పీడీఎస్ బియ్యం సీజ్ చేసి కేసు నమోదు చేశారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్న నిందితులను అరెస్ట్ చేయించారు. సముద్రం నుంచి బయటకు వచ్చాక కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ.. యాంకరేజ్ పోర్ట్ నుంచి స్టెల్లా ఎల్ అనే షిప్ నుంచి అక్రమ రవాణా జరుగుతోంది. పీడీఎస్ బియ్యం రవాణా సమాచారం అందడంతో టీమ్ తో కలిసి అక్కడికి వెళ్లి ఆకస్మిక తనిఖీలు చేసి సీజ్ చేశామని చెప్పారు. మొత్తం హ్యాచ్ లు ఉండగా, టెక్నికల్ టీమ్ తో వెళ్లి సీజ్ చేసి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. 52 వేల టన్నుల బియ్యానికిగానూ 38 వేల టన్నులు లోడ్ చేశారు. వీటిలో 640 టన్నులు పీడీఎస్ బియ్యం గుర్తించినట్లు చెప్పారు. బాయిల్డ్ రైస్ కూడా ఉందని, దర్యా?ప్తులో అన్ని విషయాలు బయటకు వస్తాయన్నారు. కాకినాడలో అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవ సభలో కాకినాడ కలెక్టర్ షాన్‌మోహన్ కంటతడి పెట్టడం అందర్నీ కదిలించింది.

# విజయ్ పాల్.. పూర్తి.. ఇక సునీల్

గుంటూరు, నవంబర్ 28, ప్రస్తుత డిప్యూటీ స్పీకర్, నరసాపురం మాజీ ఎంపీ రఘురామకృష్ణరాజును కస్టడీలో చిత్రహింసలు పెట్టారన్న కేసులో అసలు ఎపిసోడ్ స్టార్ట్ అయింది. ఆయనను విచారించినప్పుడు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌గా ఉన్న విజయ్‌పాల్ అరెస్ట్ అయ్యారు.

దర్యాప్తు స్పీడప్ కావడంతో..ఇప్పుడు అందరి వేళు అప్పటి సీఐడీ చీఫ్ సునీల్ వైపు చూపుతున్నాయి. సునీలే సూత్రధారి..ఆయన్ను వదలొద్దంటున్నారు రఘురామకృష్ణరాజు. దీంతో నెక్ట్స్ సునీల్‌ను కూడా అరెస్ట్ చేసే అవకాశాలున్నాయన్న ప్రచారం జరుగుతోంది. కస్టడీలో విజయ్‌పాల్ చెప్పిన వివరాల ఆధారంగా సునీల్ చుట్టూ ఉచ్చు బిగిసే అవకాశం ఉంది. అందుకే సునీల్‌పై లుక్ ఔట్ నోటీసులు రిలీజ్ చేయాలంటున్నారు రఘురామకృష్ణరాజు. సునీల్ కుమార్, విజయ్ పాల్ అంతా ఓ ముఠా అని మండిపడ్డ రఘురామ..సునీల్ దేశం విడిచి పారిపోకుండా చూడాలంటున్నారు. రఘురామకృష్ణరాజు ఫిర్యాదుపై నమోదైన హత్యాయత్నం కేసులో ఇప్పటివరకూ మూడుసార్లు విచారణకు హాజరైన విజయ్‌పాల్..విచారణకు ఏ మాత్రం సహకరించ లేదంటున్నారు అధికారులు. ఏ ప్రశ్నలు అడిగినా తెలియదు..గుర్తులేదు..మరిచిపోయా అన్నట్లుగానే సమాధానం ఇచ్చారట. కొన్ని ఆధారాలు చూపించి ప్రశ్నిస్తే వాటికి రెస్పాండ్ కాలేదట. దీంతో చివరికి పోలీసులు ఆయన్ను అరెస్టు చేశారు. ఇక నెక్ట్స్ రౌండప్ అయ్యేది అప్పుడు సీఐడీ చీఫ్‌గా ఉన్న సునీలే అంటున్నారు. వైసీపీ పెద్దల డైరెక్షన్‌లో సునీల్ అడ్డగోలుగా వ్యవహరించారన్న ఆరోపణలున్నాయి. అంతేకాదు రఘురామకృష్ణరాజును చిత్రహింసలు పెడుతూ వైసీపీ పెద్దలకు లైవ్ వీడియో చూయించారన్న ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు విజయ్ పాల్ అరెస్ట్ అవడం సంచలనం రేపుతోంది.కస్టడీలో ఆయన చెప్పే వివరాల ఆధారంగా సునీల్‌ను కూడా అరెస్ట్ చేయడం ఖాయమన్న టాక్ వినిపిస్తోంది. తర్వాత విజయ్‌పాల్, సునీల్‌ను విచారించి..రఘురామకృష్ణరాజును టార్చర్ చేయాలని చెప్పిందెవరు? ఎవరి ఆదేశాలతో ఆయనను చిత్రహింసలు పెట్టారనే దానిపై వివరాలు సేకరించనున్నారు. అంతేకాదు టార్చర్ పెడుతున్నట్లు ఏ వైసీపీ నేతకు లైవ్ వీడియో చూపించారనే విషయాలపై ఆరా తీయనున్నారు. ఒకవేళ సునీల్ అరెస్ట్ అయితే మాత్రం ఈ వ్యవహారం వైసీపీ టాప్ లీడర్ల వరకు వెళ్తుందన్న ప్రచారం జరుగుతోంది. అప్పటి సీఎంతో పాటు ఆయనకు అతి సన్నిహితంగా ఉన్న సలహాదారుడికి కూడా ఉచ్చు బిగియక తప్పదని ఇన్‌సైడ్ టాక్.వైసీపీ ముఖ్యనేతల పాత్ర ఉందని క్లారిటీ వచ్చాకే కస్టోడియల్ టార్చర్ కేసును ఏపీ ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకున్నట్లు తెలుస్తోంది.

డైరెక్టుగా సీఎం చంద్రబాబే పోలీస్ అధికారులకు క్లియర్ కట్‌గా ఆదేశాలు ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. పక్కా ఎవిడెన్స్ ఉన్నాక..గత ప్రభుత్వ పెద్దల డైరెక్షన్‌లో పనిచేసిన అధికారులు, ఆ పెద్ద లీడర్లపై యాక్షన్ తీసుకోవడానికి ఎందుకు వెనకాడుతున్నారని బాబు ఆఫీసర్లను క్వశ్చన్ చేసినట్లు తెలుస్తోంది. దర్యాప్తు చేసి..వాస్తవాలు తేల్చి..కస్టడీలో చిత్రహింసలు పెట్టిన కేసులో ఎవరున్నా వదిలిపెట్టొదని చెప్పినట్లు టాక్. అందుకే సీఐడీ సీరియస్‌గా ఫోకస్ చేసిందని త్వరలోనే అప్పటి సీఐడీ చీఫ్ సునీల్ మీద కూడా యాక్షన్ ఉండబోతున్నట్లు చెబుతున్నారు. సునీల్‌ను అరెస్ట్ చేసి విచారిస్తే..వైసీపీ నేతల కథేంటో మొత్తం బయట పడుతుందని భావిస్తోంది కూటమి ప్రభుత్వం. అదే జరిగితే అప్పటి సీఎం, ఆయన చుట్టూ ఉన్న కోటరీలో ఓపెద్ద నేతకు చిక్కులు తప్పేలా కనిపించడం లేదువైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పుడు ఎంపీగా ఉన్న రఘురామకృష్ణరాజును ఓ కేసులో అరెస్ట్ చేసి సీఐడీ అధికారులు టార్చర్ పెట్టారన్న ఆరోపణలు ఉన్నాయి. అయితే తనను కొట్టారంటూ రఘురామకృష్ణరాజు ఏపీలోని ఓ హాస్పిటల్‌కు వెళ్తే ఎలాంటి గాయాలు అయినట్లు ఆనవాళ్లు లేవని రిపోర్ట్ ఇచ్చారు. దీంతో హైదరాబాద్ ఆర్మీ హాస్పిటల్ ట్రీట్ మెంట్ చేయించుకుని తన శరీరంపై చిత్రహింసలు పెట్టినట్లు ఆనవాళ్లు ఉన్నాయంటూ డాక్టర్ సర్టిఫికెట్ తెచ్చి కోర్టులో కేసు వేశారు రఘురామకృష్ణరాజు. ఇప్పుడు ఆ కేసులో రఘురామకృష్ణరాజును టార్చర్ పెట్టినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న విజయ్‌పాల్ అరెస్ట్ అయ్యారు.

విజయ్‌పాల్ వైసీపీ హయాంలో సీఐడీలో ఓఎస్డీ పోస్టులో ఉండేవారు. అప్పటి ప్రభుత్వ పెద్దల అండదండలతో ఆయన రెచ్చిపోయారన్న ఆరోపణలున్నాయి.వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళమెత్తే వారిని, ఆ పార్టీ రాజకీయ ప్రత్యర్థులను వేధించేందుకు కీలక కేసుల బాధ్యతలన్నీ ప్రత్యక్షంగా, పరోక్షంగా విజయ్‌పాల్‌కే అప్పగించేవారట. దీంతో వారి మెప్పు కోసం ఆయన ఇంకా పేట్రేగిపోయారంటున్నారు. చివరికి అది ఏకంగా ఓ ఎంపీనే రాత్రంతా కస్టడీలో నిర్బంధించి లాఠీలు, రబ్బరు బెల్ట్‌లతో కొడుతూ చిత్రహింసలకు గురిచేసేంత తీవ్రస్థాయికి చేరిందన్న ఫిర్యాదులున్నాయి. వైసీపీ ప్రభుత్వంలో సీఐడీ చీఫ్‌గా ఉన్న సునీల్‌కుమార్‌కు కళ్లు, చెవులు సహా అన్నీ తానై ఉంటూ అక్కడ ఓ సూపర్‌పవర్‌లా విజయ్‌పాల్ వ్యవహరించారన్న విమర్శలున్నాయి.ఇలా ఇప్పుడు విజయ్‌పాల్..నెక్ట్స్ సునీల్ ఆ తర్వాత ఎవరు వంతు వస్తుందోనన్న టెన్షన్ కొనసాగుతోంది. ఈ కేసులోనే కాదు.. మైనింగ్, లిక్కర్, స్యాండ్, ల్యాండ్ కేసులు కూడా వైసీపీ నేతలను భయపెడుతున్నాయట. అప్పుడు కీలకంగా పనిచేసిన అధికారులు కూడా ఎప్పుడు తమవంతు వస్తుందోనని టెన్షన్ పడుతున్నారట. ఇలా గత సర్కార్ హయాంలో జరిగిన అక్రమాలు, అడ్డగోలు వ్యవహారాల చిట్టాపై సీరియస్‌గా ఫోకస్ చేసింది కూటమి ప్రభుత్వం

# టీడీపీ, బీజేపీ మధ్య బూడిద ఫైట్

కడప, నవంబర్ 28, అప్పుడు దోస్తీ.. ఇప్పుడు కుస్తీతో ఆ ఇద్దరి నేతల పంచాయితీ రచ్చ రంబోలా అవుతోంది. తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి, జమ్మలమడుగు బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మధ్య గొడవ చూస్తుంటే ఇదే అనిపిస్తుంది. రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్ నుంచి ఫ్లైయాష్ పౌడర్ తాడిపత్రికి తరలించే విషయంపై జేసీ బ్రదర్స్..ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి వర్గాల మధ్య వివాదం నడుస్తోంది. దీంతో నువ్వానేనా అన్నట్లుగా ఫీల్డ్‌లోకే దిగారు ఇద్దరు నేతల అనుచరులు. జేసీ ప్రభాకర్ రెడ్డి అయితే తానే రంగంలోకి వస్తానని చెప్పి హీట్ క్రియేట్ చేశారు. ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి మాత్రం అనుచరులతోనే తతంగమంతా నడిపిస్తున్నారు.రాయలసీమ థర్మల్ పవర్ స్టేషన్‌లో ప్రతీ నిత్యం దాదాపు 4వేల టన్నుల ఫ్లైయాష్ పౌడర్ ఉత్పత్తి అవుతుంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో బూడిదను అప్పటి జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డి సిమెంటు ఫ్యాక్టరీలకు సప్లై చేసే వారట. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి వర్గీయులు బూడిద తోలుకోవడం స్టార్ట్ చేశారు. ఈ మధ్య ఆదినారాయణరెడ్డి వర్గీయులు అడ్డు చెప్పడంతో వివాదం మొదలైంది. ఆదినారాయణరెడ్డి వర్గీయులు సరఫరా చేసే బూడిదను తాడిపత్రి పరిసరాల్లోని సిమెంటు ఫ్యాక్టరీలకు వెళ్లకుండా జేసీ ప్రభాకర్‌రెడ్డి వర్గీయులు అడ్డుకున్నారు. తాడిపత్రి నుంచి ప్రభాకర్‌రెడ్డి తన వర్గీయులతో ఆర్టీపీపీ దగ్గరకు వస్తారనే సమాచారంతో పోలీసులు అలర్ట్ అయ్యారు. రెండ్రోజులుగా ఆర్టీపీపీ, తాడిపత్రి మార్గంలో పోలీసు బలగాలను భారీగా మోహరించారు. ప్రభాకర్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి వర్గీయులు గొడవ పడతారని భావించి నిఘా పెట్టారు. తమ వాహనాల్లో బూడిదను నింపకపోతే ప్రత్యక్షంగా రంగంలోకి దిగుతానంటూ వైఎస్ఆర్ జిల్లా ఎస్పీకి ప్రభాకర్‌రెడ్డి లేఖ రాశారు. ఈ నేపథ్యంలో తీవ్ర ఉద్రిక్తత, ఉత్కంఠ ఏర్పడింది.ఫ్లైయాష్ తరలింపు విషయంపై ఆదినారాయణరెడ్డి, జేసీ ప్రభాకర్‌రెడ్డి వర్గాల మధ్య రెండ్రోజులుగా చర్చలు జరిగాయి. కానీ చర్చలు కొలిక్కి రాలేదు. అంతలోనే వివాదం పెద్దదై ముదిరిపోయింది. జేసీ దివాకర్‌రెడ్డి వాహనాలు ఆర్టీపీపీకి వస్తున్నాయని తెలిసి అక్కడ భారీగా మోహరించారు ఆదినారాయణరెడ్డి వర్గీయులు. పరిస్థితి చేయిదాటిపోతే రెండు వర్గాలు..ఇద్దరు నేతలు ఆర్టీపీపీ దగ్గర ఎదురెదురు పడే అవకాశం ఉందని భావించిన పోలీసులు..అనంతపురం, కడప జిల్లా బోర్డర్ అయిన కొండాపురం మండలంలో చెక్‌పోస్ట్ పెట్టారు. దాంతో ఆ గట్టున జేసీ వర్గీయులు..ఈ గట్టున ఆది వర్గీయులు అన్నట్లుగానే కంటిన్యూ అవుతోంది పరిస్థితిబూడిద తమ దగ్గర ఉంది కాబట్టి తమ వాహనాలతో తరలిస్తామని ఆదినారాయణరెడ్డి వర్గీయులు అంటున్నారు. కానీ తరలించేది తాడిపత్రికి కాబట్టి తమ వాహనాల్లోనే తీసుకెళ్తామని జేసీ ప్రభాకర్ రెడ్డి వర్గం వాదిస్తోంది. ఈ క్రమంలో ఇద్దరి మధ్య పంచాయతీ పెరిగిపోయింది. జేసీ వాహనాలు వస్తే అడ్డుకుని తీరుతామంటూ ఆదినారాయణ రెడ్డి వర్గీయులు తగ్గేదేలే అంటున్నారు. ప్రస్తుతానికి పోలీసులు పహారా పెట్టి గొడవ జరగకుండా చూస్తున్నారు. కానీ జేసీ ప్రభాకర్‌రెడ్డి లారీలు వెళ్తే ఎమ్మెల్యే ఆది వర్గం అడ్డుకునే అవకాశం ఉంది. ఆది నారాయణరెడ్డి లారీలు తాడిపత్రికి వస్తే ఊరుకునేది లేదంటోంది జేసీ వర్గం. దీంతో హైటెన్షన్ సిచ్యువేషన్స్ క్రియేట్ అయ్యాయి.ఈ ఇద్దరి ఇష్యూతో మధ్యలో పోలీసులు నలిగిపోతున్నారట. ఏ నేత వర్గం అనుచరులను ఏమన్నా..తమకు తలనొప్పిగా మారిందని భావిస్తున్నారట ఖాకీలు. అయితే బూడిద పంచాయితీ పెద్దది అయి..హడావుడి కావడంతో వివాదం కూటమి పెద్దనేతల దాకా వెళ్లినట్లు టాక్ వినిపిస్తోంది. కూర్చొని మాట్లాడుకుని ఏదో ఒకటి సెటిల్ చేసుకోవాలని..రోడ్డుకు ఎక్కి రచ్చ చేయొద్దని ఇద్దరు నేతలకు సూచించినట్లు తెలుస్తోంది. దీంతో ఈ డస్ట్ గొడవ సమసిపోతుందా.? ఇద్దరు నేతల ఇలానే రాస్తా పే సవాల్ అని పంచాయితీకి దిగుతానే ఉంటారా అనేది వేచి చూడాలి.

# గూగుల్ మ్యాప్ పై కేసు...

ముంబై, నవంబర్ 28, ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలో ఇటీవల ఒక కారు ప్రమాదంలో ముగ్గరు మరణించారు. గూగుల్ మ్యాప్స్ చూస్తూ.. కారుని ఒక బ్రిడ్జి మీద నడుపుతుండగా.. అనుకోకుండా ఆ బ్రిడ్జి కొంత భాగం లేదు దీంతో కారు బ్రిడ్జి మీద నుంచి అనూహ్యంగా కింద పడింది. ఈ ప్రమాద సమయంలో కారులో ఉన్న ముగ్గురు యువకులు అక్కడికక్కడే మరణించారు. ఈ ప్రమాదానకి నలుగురు ప్రభుత్వ ఇంజినీర్లు, గూగుల్ మ్యాప్స్ కంపెనీని బాధ్యులుగా చేస్తూ దతాగంజ్ పోలీసులు కేసు నమోదు చేశారు.ఉత్తర్ ప్రదేశ్ లోని బరేలి ? బుదౌన్ సరిహద్దుల వద్ద ఈ కారు ప్రమాదం జరిగింది. ప్రమాదానికి ముందు ఫరుకాబాద్ జిల్లాకు చెందిన సోదరులు నితిన్ (32), అజిత్ (35), వారి స్నేహితుడు.. మెయిన్ పురి జిల్లాకు చెందిన అమిత్ (40) కారులో నోయిడా నుంచి బరేలిలోని ఫరీద్ పూర్ ప్రాంతానికి పెళ్లి కోసం వెళుతున్నారు. అయితే దారి తెలుసుకోవడానికి ఈ ముగ్గురూ గూగుల్ మ్యాప్స్ ఉపయోగించారు. ఆ మార్గంలో దారి ఉన్నట్లు గూగుల్ మ్యాప్స్ చూపించింది. అందుకే రాంగంగా నదిపైన ఉన్న బ్రిడ్జి మీద నుంచి కారులో బయలుదేరారు. కానీ బ్రిడ్జి సగమే ఉంది. దీంతో కారు నేరుగా నదిలో పడింది. అయితే నదిలో నీరు లేకపోవడం వల్ల కారు పూర్తిగా ధ్వంసమైంది. దీంతో కారులో ఉన్న ముగ్గురూ ప్రాణాలు వదిలారు.ఈ దుర్ఘటనపై విచారణ చేసిన పోలీసులు పబ్లిక్ వర్క్ డిపార్ట్‌మెంట్ (పిడబ్లుడి) కు చెందిన ఇద్దరు అసిస్టెంట్ ఇంజినీర్లు, ఇద్దరు జూనియర్ ఇంజినర్లపై విధులలో నిర్లక్ష్యం చేసిందుకు కేసు నమోదు చేశారు. అలాగే స్థానికంగా గూగుల్ కంపెనీల ప్రతినిధి పేరు కూడా కేసులో నిందితుడిగా నమోదు చేశారు. బుదైన్ జిల్లా కలెక్టర్ నిధి శ్రీవాస్తవ మాట్లాడుతూ.. “భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 105 ప్రకారం.. నలుగురు పిడబ్లుడి ఇంజినీర్లపై కేసు నమోదు చేశాం, మరో గూగుల్ కంపెనీ అధికారి కూడా ఈ కేసులో నిందితుడిగా ఉన్నారు ” ఆమె తెలిపారు.పిడబ్లూడి శాఖ, సేతు నిగం డిపార్ట్‌మెంట్లకు అన్ని రోడ్లు, బ్రిడ్జీలు, ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు పరిశీలించి.. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా నివారించే విధంగా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశామని ఆమె అన్నారు.ఈ ఘటనపై ఫరీద్ పూర్ పోలీస్ అధికారి ఆశుతోష్ శివం స్పందించారు.

# పవన్, మోడీ సుదర్ఘ భేటీ....

# దేశ, రాష్ట్ర రాజకీయాలపై ప్రధానంగా చర్చ



అమరావతి, నవంబర్ 28, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ రెండ్రోజుల ఢిల్లీ పర్యటనలో బిజిబిజీగా గడిపారు. తొలిరోజు వరుసగా కేంద్ర మంత్రులతో, రెండో రోజు ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర విభజన మొదలుకుని ఇప్పటి వరకూ పెండింగ్ ప్రాజెక్టులపై సుదీర్ఘంగా చర్చించి, కీలక ప్రతిపాదనలపై నిశితంగా చర్చించారు. మోదీతో ప్రత్యేకంగా భేటీ అయిన పవన్ సుమారు 40 నిమిషాల పాటు చర్చించారు. ఇద్దరి మధ్య రాష్ట్ర, దేశ రాజకీయాలు, రాష్ట్రానికి ఇంకా రావాల్సిన నిధులు, చేపట్టాల్సిన ప్రాజెక్టులు, జలజీవన్ మిషన్ అమలులో ఏపీకి రావాల్సిన నిధులు, ఆ పథకం కాలపరిమితితో పాటు పలు అంశాలు చర్చకు వచ్చాయి. అంతకు ముందు ఉప రాష్ట్రపతి జగదీప్ దన్‌ఖడ్, కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌తో కూడా భేటీ అయ్యారు.ప్రధానితో కీలక భేటీ తర్వాత ఎక్స్ వేదికగా పవన్ ట్వీట్ చేశారు. ' పార్లమెంట్ సమావేశాలతో బిజీగా ఉన్నప్పటికీ నాకు సమయం కేటాయించిన ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు. గాంధీనగర్‌లో తొలిసారి భేటీ నుంచి ఇప్పటి వరకు కలిసిన ప్రతిసారీ ఆయనపై అభిమానం మరింత పెరుగుతుంటుంది. మోదీకి పని పట్ల నిబద్ధత, భారతదేశం పట్ల ఆయనకు ఉన్న ప్రేమ, నిబద్ధత నిజంగా స్ఫూర్తిదాయకం. థ్యాంక్యూ సర్' అంటూ ఫోటోను కూడా షేర్ చేశారు. మరోవైపు మోదీతో భేటీలో జరిగిన చర్చ తాలుకు విషయాలన్నింటినీ జనసేన అధికారిక ట్విట్టర్ వేదికగా వెల్లడించింది.దేశంలోని ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగు నీరు ఇవ్వాలనే బలమైన సంకల్పంతో రూపొందించిన జల్ జీవన్ మిషన్ పథకం లక్ష్యాలను ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వం గాలికొదిలేసింది. కేంద్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టును ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్తామని ప్రధాని మోదీకి పవన్ తెలియజేశారు. జల్ జీవన్ మిషన్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవడంలో ఏపీ విజన్‌ను గౌరవ ప్రధాని ఎదుట ఉంచారు. రాష్ట్రంలోని మారుమూల గ్రామాల్లో సైతం ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా మంచి నీరు అందించే జల్ జీవన్ మిషన్ కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వం రూ.23 వేల కోట్లను కేటాయించింది. ఇందులో కేవలం రూ.2 వేల కోట్లను మాత్రమే గత ప్రభుత్వం ఖర్చు చేసింది అనే వివరాలను మోదీకి తెలిపారు.ఖర్చు చేసిన నిధుల వల్ల పూర్తయిన పనులు కూడా ఏ మాత్రం ప్రయోజనం లేకుండా, నాసిరకంగా చేశారు. జల్ జీవన్ మిషన్ ద్వారా గత ప్రభుత్వంలో పూర్తయిన పనుల్లో ఏ మాత్రం ప్రయోజనం లేకుండా పోయింది. పనుల కోసం ఖర్చు చేసిన నిధులు కూడా జల్ జీవన్ మిషన్ లక్ష్యాలకు దూరంగా ఉన్నాయి. దీనివల్ల ఎవరికీ ఎలాంటి ప్రయోజనం అందలేదు. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గతంలో చేసిన పథకం పనులను తగిన విధంగా ఉపయోగించుకొని, జల్ జీవన్ మిషన్ ఆశయాలకు తగినట్లుగా కొత్తగా పనుల్ని మొదలుపెట్టేందుకు సంపూర్ణ డీపీఆర్‌ను తయారు చేసింది. పథకం ద్వారా గ్రామీణులందరికీ 24 గంటల స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా, ఎలా ముందుకు వెళ్లాలనే పూర్తి ప్రణాళికతో దీన్ని రూపొందించాం. ఈ పథకం అమలు చేసేందుకు అవసరమైన అదనపు నిధులను కేంద్రం సానుకూల దృక్పథంతో మంజూరు చేయాలని పవన్ కోరారు. దీనివల్ల రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు నీటి సమస్య లేకుండా చూడాలనేది మా ఆశయం' అని మోదీకి పవన్ విజ్ఞప్తి చేసినట్లు జనసేన ఎక్స్ వేదికగా తెలిపిందినాన్‌స్టాప్‌గా భేటీల అనంతరం ఢిల్లీలో పవన్ మీడియాతో మాట్లాడుతూ రెండ్రోజుల పర్యటన వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా యావత్ ప్రపంచ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టిస్తున్న ఆదానీ వ్యవహారంపై స్పందించారు. ముఖ్యంగాఅదానీ వ్యవహారంలో గత ప్రభుత్వానికి లంచాలు ఇచ్చినట్లు వచ్చిన ఆరోపణలపై, ఆ ఒప్పందాలను రద్దు చేస్తారా? అని మీడియా ప్రశ్నకు లాజిక్‌గా బదులిచ్చారు. ' గత వైసీపీ ప్రభుత్వం అనేక అవకతవకలకు పాల్పడింది. అదానీ సోలార్ ప్రాజెక్టు విషయంలో సీఎం చంద్రబాబు పరిశీలిస్తున్నారు. లోతుగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలి. ఈ విషయంలో అంతర్జాతీయ స్థాయిలో ఏం జరిగింది? అనే విషయాలు తెలుసుకోవాల్సి ఉంది. ఆ తర్వాత ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనేదానిపై నిర్ణయం తీసుకుంటాం' అని పవన్ స్పష్టం చేశారు.కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్‌తో భేటీలో భాగంగా ఎర్రచందనం రక్షణ, స్మగ్లింగ్ నిరోధం, దుంగల అమ్మకం విషయంలో అనుసరిస్తున్న విధానాలపై పవన్ చర్చించారు. ' బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా ఇటీవల ప్రతిపాదించిన ప్రకారం ఎర్రచందనం అమ్మకం, ఎగుమతి చేసే విషయంలో సింగిల్ విండో విధానం ఉంటే ఎంతో మేలు జరుగుతుంది. ఈ విధానానికి ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ కస్టోడియన్‌గా వ్యవహరిస్తుంది. ఈ ప్రతిపాదనను పరిశీలించలరు. ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ ఆధ్వర్యంలో ఎర్రచందనం గ్రేడింగ్, వేలం, ఎగుమతి సాగిస్తుంది.తద్వారా ఈ-వేలం ద్వారా రెవెన్యూ పెరుగుతుంది. ఎర్రచందనం అరుదైన వృక్ష సంపద. ఆంధ్రప్రదేశ్ అటవీ ప్రాంతంలో మాత్రమే పెరుగుతుంది. కేంద్రం నిబంధనలను సవరించి ఏపీ వెలుపల పట్టుబడిన ఎర్రచందనం సైతం సింగిల్ విండో వేలంలో భాగం కస్టోడియన్‌గా ఉండే మా రాష్ట్రానికే దక్కేలా చూడాలి. దీంతో ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం పట్టుబడిన ఎర్రచందనం అమ్ముకోవడానికి కుదరదు. అమ్మకాలు, ఎగుమతులు ఒకే విధానం ద్వారా కొనసాగుతుంది. కేంద్ర పర్యవేక్షణతో రాష్ట్ర ప్రభుత్వం కస్టోడియన్‌గా కొనసాగుతుంది' అని పవన్ మీడియాకు వివరించారు.బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ ప్రచారకులు చిన్మయ్ కృష్ణదాస్ బ్రహ్మచారి అరెస్ట్ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అక్టోబర్ 25న ఢాకాలో సనాతన్ జాగరణ్ మంచా పేరుతో యువకులు ర్యాలీ చేశారు. ఇందులో బంగ్లాదేశ్ జాతీయ జెండాపై కాషాయ జెండాను ఉంచారు. తమ దేశ జెండాను అవమానపరిచారంటూ కృష్ణదాస్ సహా 19 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ అరెస్టుపై పవన్ కళ్యాణ్ స్పందించారు. ' ఇలాంటి అంశాలపై మనమంతా ఏకతాటిపైకి వచ్చి పోరాడాలి. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను కలచివేస్తోంది. ఇలాంటి అఘాయిత్యాలు ఇక చాలు, బంగ్లాదేశ్ ప్రభుత్వ తాత్కాలిక సారథి మహమ్మద్ యూనస్ ఆపాలి. బంగ్లాదేశ్ ఏర్పాటు కోసం భారత సైన్యం రక్తం చిందించిన విషయాన్ని గుర్తు చేసుకోవాలి' అని పవన్ హితవు పలికారు.

# స్వరూపానంద

# ...రాజకీయ వైరాగ్యం...

హైదరాబాద్, నవంబర్ 28 పొలిటికల్ స్వామిజీగా పేరు గడించిన స్వరూపానంద రాజకీయ వైరాగ్యం ప్రదర్శిస్తున్నారు. తెలంగాణలో కేసీఆర్, ఆంధ్రప్రదేశ్‌లో జగన్ ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడు వారికి రాజగురువుగా ఆయన ఒక వెలుగు వెలిగారు.. రాజకీయంగా జగన్‌కు డైరెక్ట్‌గా మద్దతు పలికి వివాదాల్లో నిలిచారు. ఆయన స్థాపించిన శారదా పీఠానికి జగన్ విచ్చలవిడిగా భూములు కేటాయించారు. ఏపీలో ప్రభుత్వం మారాక కోట్లు విలువ చేసే ఆ భూకేటాయింపులను రద్దు చేసింది. మరి ఆ వైరాగ్యంతోనో ఏమో స్వరూపానంద ఇక హిమాలయాలకు పోయి తపస్సు చేసుకుంటాననంటూ అసలైన వైరాగ్యం ప్రదర్శిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తనకు కల్పిస్తున్న ఎక్స్ క్యాటగిరీ 1+1 భద్రతను వెనక్కి తీసుకోవాలని విశాఖ శారదాపీఠం వ్యవస్థాపకుడు స్వరూపానందేంద్ర స్వామి కోరారు. ఆ మేరకు గన్ మ్యాన్లను వెనక్కి తీసుకోవాల్సిందిగా ఏపీ డీజీపీ, విశాఖ పోలీస్ కమిషనర్‌కు శారదాపీఠం తరఫున లేఖ అందజేశారు. 2019 నుంచి 2024 వరకూ తన భద్రతా, శ్రేయస్సు కోసం ప్రస్తుత, మునుపటి ప్రభుత్వాలు పోలీసు రక్షణ అందించాయని స్వామిజీ లేఖలో పేర్కొన్నారు.2019 నుంచి శారదాపీఠానికి మద్దతు ఇచ్చినందుకు ప్రభుత్వాలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇకపై హిమాలయాలకు పోయి రిషికేశ్‌లో తపస్సులోనే ఎక్కువ సమయం కేటాయించాలని భావిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. స్వరూపానంద గతంలో జగన్‌కి మద్దతుగా ఉంటూ ఆయనకు రాజగురువుగా వ్యవహరించారు. హిందూ ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు జగన్ 2019 ఎన్నికలకు ముందు స్వరూపానంద సహాయం తీసుకున్నారన్న ప్రచారం ఉంది. ఆయన సలహా మేరకే జగన్ ఆలయ యాత్రలు కూడా చేశారంటారు.స్వరూపానంద అటు తెలంగాణలో కేసీఆర్‌కి, ఇటు ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌కు బలమైన మద్దతుదారుగా ఉండేవారు. ఆ ఇద్దరికీ ఆయన దైవసమానుడు. 2019 తర్వాత రెండు తెలుగు రాష్ట్రాల్లో స్వరూపానంద పేరు మారుమోగిపోయింది. తెలంగాణ ముఖ్యమంత్రిగా రెండోసారి బాధ్యతలను స్వీకరించిన తరువాత కేసీఆర్ ప్రత్యేక విమానంలో వచ్చి మరీ స్వరూపానంద ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. జగన్ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముహూర్త బలాన్ని నిర్ణయించింది స్వరూపానందే. జగన్ మంత్రివర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికీ ఆయనే ముహూర్తాన్ని ఖాయం చేశారు.తెలంగాణ సీఎం కేసీఆర్, ఏపీ సీఎం జగన్ ల వరుస భేటీలు, పాదభివందనాలు చేయడం ఆయనను రాష్ట్రంలో సెలెబ్రెటీగా మార్చాయి. ఆ ఇద్దరు ముఖ్యమంత్రులను చూసిన తరువాత రెండు రాష్ట్రాల నుంచి పలువురు ప్రముఖులు ఆయనను సందర్శించడానికి వెళ్లేవారు. హైదరాబాద్‌లోని ఫిల్మ్‌నగర్ దైవ సన్నిధానంలో లేదా విశాఖపట్నంలోని చినముషిరివాడలోని శారదా పీఠంలో నివసించేవారు. అప్పట్లో స్వరూపానంత పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రంలోని 23 ప్రధాన దేవాలయాలకు సంబంధించిన అర్చకులు ఆయన ముందు క్యూ కట్టాలని ప్రభుత్వం ఆదేశాలివ్వడం వివాదాస్పదమైంది. చివరికి హైకోర్టు జోక్యంతో ఆ ఉత్తర్వులు ఉపసంహరించుకున్నారు.జగన్ శారదాపీఠానికి కోట్లు విలువ చేసే స్థలాలను నామమాత్రపు ధరలకే శారదాపీఠానికి దారాదత్తం చేశారు. ఇప్పుడా కేటాయింపులను కూటమి ప్రభుత్వం రద్దు చేస్తుంది. భీమునిపట్నం మండలం కొత్తవలసలో గత వైసీపీ ప్రభుత్వం జరిపిన భూ కేటాయింపులను రద్దు చేస్తూ గత నెలలో ఏపీ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. విశాఖపట్నం-భీమునిపట్నం బీచ్ రోడ్డులో కొత్తవలస వద్ద సుమారు రూ.225 కోట్ల విలువైన 15 ఎకరాల భూమిని శారదా పీఠానికి కేవలం రూ.15 లక్షలకు జగన్ ప్రభుత్వం కట్టబెట్టింది. ఎకరం 15 కోట్లు విలువ చేసే ఆ భూముల్ని ఎకరం లక్షలకే కట్టబెట్టి జగన్ తన భక్తి చాటుకున్నారు. అక్కడ ఎకరా రిజిస్ట్రేషన్ విలువే రూ.2 కోట్లు వరకూ ఉందని జిల్లా యంత్రాంగం చెప్పినా అప్పటి ప్రభుత్వం చెవికెక్కించుకోలేదంట. అంతేగాకుండా పీఠానికి కొండపై కేటాయించిన భూమికి వీఎంఆర్‌డీఏ రెండు కోట్ల రూపాయలతో రహదారి నిర్మాణం చేపట్టడం వివాదాస్పదమైంది.ఆధ్యాత్మిక కార్యక్రమాలు విస్తరించడంతోపాటు వేద పాఠశాల నిర్వహణ ఏర్పాటు చేస్తామని చెప్పి భూమి తీసుకున్న పీఠం.. దానిని వాణిజ్య అవసరాలకు వినియోగించుకుంటామని అప్పటి పాలకులకు కోరగా వెంటనే గ్రీన్ సిగ్నల్ వచ్చేసింది. అక్కడ ఎనిమిది అంతస్థులతో బోర్డింగ్ హౌస్ పేరుతో హోటల్ నిర్మాణానికి గుట్టుచప్పుడు కాకుండా జీవో ఇచ్చేసింది. శారదా పీఠం పేరున కాకుండా ఉత్తరాధికారి పేరిట భూమిని బదలాయించిన విషయం వెలుగులోకి వచ్చింది. ఈ వ్యవహారంపై జిల్లా యంత్రాంగం నుంచి ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఇటీవల నివేదిక తెప్పించుకుంది. దానిని పరిశీలించిన అనంతరం చివరకు భూ కేటాయింపు రద్దు చేయాలని నిర్ణయం తీసుకుంది.తిరుమలలో కూడా శారదాపీఠం భవనాల నిర్మాణానికి అనుమతులను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది. తిరుమల గోగర్భం డ్యామ్ ప్రాంతంలో 5,000 చదరపు అడుగుల స్థలాన్ని శారదాపీఠం 30 ఏళ్లకు లీజుకు తీసుకుంది. తిరుమలకు వచ్చే భక్తులకు వసతి, భోజన సేవలందించేందుకు 2005 ఫిబ్రవరిలో 30 సంవత్సరాల పాటు స్థలం లీజుకు ఇవ్వడానికి టీటీడీ ధర్మకర్తల మండలి నిర్ణయించినట్లు టీటీడీ పేర్కొంది. ఆ తర్వాత ఆ స్థలంలో ఐదు అంతస్థుల భవనాన్ని నిర్మించేందుకు 2007లో శారదాపీఠం అనుమతి పొందినప్పటికీ, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టినట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో అప్పుడు పనులు ఆగిపోయాయి. ఆ తర్వాత మళ్లీ జగన్ సీఎం అయిన తర్వాత ఈ నిర్మాణాల పనులు ప్రారంభమయ్యాయి. అయితే, శారదాపీఠం నిబంధనలను అతిక్రమిస్తూ నిర్మాణాలు చేపడుతుండటంతో, వాటికి ఇచ్చిన అనుమతులను రద్దు చేస్తూ రాష్ట్ర దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని టీటీడీ ఈవోను ఆదేశించార2019 జూన్‌లో పీఠాధిపతి బాధ్యతల నుంచి తప్పుకుని ఆయన శిష్యుల్లో ఒకరైన స్వాత్మనందేంద్ర సరస్వతికి అప్పగించారు. ఇప్పుడు పీఠానికి ఉత్తరాధికారిగా స్వాత్మనందేంద్ర సరస్వతే వ్యవహరిస్తున్నారు. స్వరూపానంద హిమాలయాలకు పోయి తపస్సు చేసుకుంటాననంటున్నారు. మొత్తమ్మీద ప్రభుత్వం మారాక వరుస షాక్‌లు తగులు తుండటంతో ప్రైవేటు పీఠం పెట్టుకున్న స్వరూపానందకు అసలుసిసలు వైరాగ్యం వచ్చిందన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

# గేమ్ ఛేంజర్ కాబోతున్న నీటి మీటర్లు

నీతి ఆయోగ్ అధ్యయనాల ప్రకారం దేశంలోని 21 ప్రధాన నగరాల్లో 2025 నాటికి భూగర్భ జలవనరులు అంతరించే ప్రమాదం ఉందని తెలుస్తోంది. నీటి వనరులను భద్రపరచడానికి తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.భారతదేశ నీటి సంక్షోభం ఒక పతాక స్థాయికి చేరుకుంది, ఇది దేశ భవిష్యత్తుకు గణనీయమైన సవాళ్లను విసురుతోంది. నీటి వనరులను భద్రపరచడానికి తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఏర్పడింది. ఇటీవలి నీతి ఆయోగ్ అధ్యయనాల ప్రకారం ఢిల్లీ, బెంగళూరు, చెన్నై వంటి మెట్రోపాలిటన్ హబ్ లతో సహా 21 ప్రధాన నగరాల్లో 2025 నాటికి భూగర్భ జల వనరులు అంతరించే ప్రమాదం ఉందని తెలుస్తోంది. ఇది గణాంకాలే కాదు, తన భవిష్యత్తును సురక్షితంగా ఉంచుకోవడానికి అత్యవసరంగా ప్రయత్నిస్తున్న దేశానికి మేల్కొలుపు పిలుపు. 2025 నాటికి భారతదేశం నీటి ఒత్తిడికి గురవుతుందని ఐక్యరాజ్యసమితి అంచనా వేస్తున్నందున, తలసరి నీటి లభ్యత ఏటా 1,000 క్యూబిక్ మీటర్ల కంటే తక్కువగా పడిపోతుంది. తక్షణ చర్య అవసరం.భారతదేశం వేగవంతమైన పట్టణీకరణ ప్రకృతి దృశ్యాన్ని పరిగణనలోకి తీసుకున్నప్పుడు సవాలు మరింత భయంకరంగామారుతుంది. 2030 నాటికి పట్టణ జనాభా 600 మిలియన్లకు పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. నగరాలు తమ నీటి నిర్వహణ వ్యూహాలను ప్రాథమికంగా మార్చుకోవాలి. కాలం చెల్లిన మౌలిక సదుపాయాలు, బలహీన పంపిణీ వ్యవస్థల ద్వారా వర్ణించిన ప్రస్తుత విధానం, వేగంగా అభివృద్ధి చెందుతున్న మన పట్టణ కేంద్రాల్లో పెరుగుతున్న డిమాండ్లను తీర్చడానికి సరిపోదు.గ్లోబల్ వార్మింగ్ భారతదేశ నీటి భద్రత లక్ష్యాలపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. భారత వాతావరణ శాఖ పరిశోధనలు ప్రకారం 2023 అత్యంత వేడి సంవత్సరాల్లో ఒకటిగా నివేదించింది. ఉష్ణోగ్రతలు దీర్ఘకాలిక సగటు కంటే 0.65 డిగ్రీలు పెరుగుతున్నాయి. ఈ వేడెక్కుతున్న ధోరణి అస్థిరమైన రుతుపవనాల నమూనాలు, నీటి వనరుల వేగవంతమైన బాష్పీభవనం, పెరుగుతున్న సముద్ర మట్టాల కారణంగా తీరప్రాంత జలాశయాలపై ఒత్తిడి పెరగడం వంటి సవాళ్ల శ్రేణిని ప్రేరేపించింది.ఆర్థిక పరిణామాలు కూడా అంతే ఆందోళనకరంగా ఉన్నాయి. ప్రపంచ బ్యాంకు అంచనాల ప్రకారం, ప్రస్తుత నీటి నిర్వహణ పద్ధతులు కొనసాగితే, వాతావరణ మార్పు 2050 నాటికి భారతదేశ జీడీపీ 2.8 శాతం తగ్గిపోవచ్చని సూచిస్తున్నాయి. పర్యావరణ, ఆర్థిక సవాళ్ల కలయిక తక్షణ, వినూత్న పరిష్కారాలను కోరుతుంది.పెరుగుతున్న ఈ సవాళ్లను పరిష్కరించడానికి, సాంకేతికతలు నీటి-సురక్షితమైన భారతీయ నగరాల కోసం సమగ్ర దృష్టిని అభివృద్ధి చేయాలి. ఇది సాంకేతిక పరిష్కారాలను మించి, పట్టణ నీటి నిర్వహణలో విప్లవాత్మక మార్పులకు అధునాతన సాంకేతికలను స్థిరమైన పద్ధతులతో అనుసంధానించే పరివర్తన విధానాన్ని అవలంభిస్తుంది. ఈ విజన్ లో ప్రధానమైనది గొప్ప మౌలిక సదుపాయాల విస్తరణ. అధునాత లీక్ డిటెక్షన్ సిస్టమ్ లు వాస్తవ-సమయ నీటి నాణ్యత పర్యవేక్షణతో పాటు పనిచేస్తాయి. అయితే ఒత్తిడి నిర్వహణ పరిష్కారాలు, ఆటోమేటెడ్ డిస్ట్రిబ్యూషన్ నెట్ వర్క్ లు సరైన వనరుల వినియోగాన్ని నిర్ధారిస్తాయి. అయితే సాంకేతికత మాత్రమే సరిపోదు. నీటి డిమాండ్ నమూనాలను అంచనా వేయడానికి, పంపిణీ నెట్ వర్క్ లను ఆప్టిమైజ్ చేయడానికి, సిస్టమ్ వైఫల్యాలను ముందస్తుగా నిరోధించడానికి, చురుకైన, సమర్థవంతమైన నీటి నిర్వహణ వ్యూహాన్ని నిర్ధారించడానికి ఈ విధానం ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగును తప్పనిసరిగా ఉపయోగించాలి.బహుశా ముఖ్యంగా, ఈ దృష్టి నిజమైన పరివర్తనకు చురుకైన సంఘం భాగస్వామ్యం అవసరమని గుర్తిస్తుంది. ప్రజా చైతన్య ప్రచారాలు, నీటి సంరక్షణ ప్రోత్సాహకాలు, సాధారణ కమ్యూనిటీ ఫీడ్‌బ్యాక్ సెషన్‌ల ద్వారా, సాంకేతికతలను ఒక ఉద్యమంలా నిర్మించడమే లక్ష్యం, కేవలం వ్యవస్థను అమలు చేయడం మాత్రమే కాదు, సమిష్టి బాధ్యత, దీర్ఘకాలిక స్థిరత్వాన్ని పెంపొందించడం కూడా అవసరం.పట్టణ నీటి నిర్వహణ ఆధునికీకరణలో అత్యంత ముఖ్యమైన అంశాలలో ఒకటి స్మార్ట్ వాటర్ మీటర్ల విస్తరణ. దీన్ని మొదటగా ప్రారంభించిన పూణే, బెంగళూరు వంటి నగరాలు ఆకట్టుకునే అద్భుతమైన ఫలితాలను చూశాయి. అమలులోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే, ఈ నగరాలు 15-20% నీటి ఆదాను నివేదించాయి, దానితో పాటు ఆదాయ పునరుద్ధరణలో 25% మెరుగుపడింది. పట్టణ నీటి నిర్వహణలో పునరావృతమయ్యే సమస్య అయిన రెవెన్యూయేతర నీటిలో 35% నుంచి 15%కి తగ్గడం మరింత విశేషమైనది. దక్షిణ ఢిల్లీలోని ఒక పైలట్ ప్రాజెక్ట్ 3,000 గృహాలను కవర్ చేస్తుంది, ఈ చొరవ నీటి వినియోగంలో 18% తగ్గింపు, బిల్లుల సేకరణలో 32% మెరుగుదలని సాధించిందని బలమైన ఆధారాలు వున్నాయి. బహుశా చాలా స్పష్టంగా చెప్పాలంటే, రోజువారీ నీటి పొదుపు దాదాపు 500,000 లీటర్లకు చేరుకుంది. కస్టమర్ ఫిర్యాదులు 90% తగ్గాయి.నీటి భద్రతకు మార్గం, సవాలుగా ఉన్నప్పటికీ, సానుకూల మార్పు కోసం అద్భుతమైన అవకాశాలను అందిస్తుంది. భారతదేశంలోని ప్రధాన నగరాల్లో స్మార్ట్ మీటర్లను పూర్తిగా అమలు చేయడం ద్వారా వార్షికంగా 2.5 బిలియన్ క్యూబిక్ మీటర్ల నీటి ఆదా అవుతుంది.పరిరక్షణకు మించి, ఈ విధానం పట్టణ వరదల సంఘటనలను 40% తగ్గించి నీటి పంపిణీలో 30% శక్తి పొదుపును సాధిస్తుందని వాగ్దానం చేస్తుంది. అదనంగా, నీటి సాంకేతిక రంగం వృద్ధి 100,000 కొత్త ఉద్యోగాలను సృష్టించగలదు.భారతదేశ నీటి నిర్వహణ నిర్ణయాలు నేడు దాని భవిష్యత్తును తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. ఈ క్లిష్ట సమయంలో, ఎంపిక మరింత స్పష్టంగా కనిపిస్తుంది. ప్రస్తుత పద్ధతులను కొనసాగించండి. తీవ్రమైన నీటి కొరతకు గురయ్యే ప్రమాదం ఉంది, లేదా స్థితిస్థాపక నగరాలను నిర్మించడానికి వినూత్న పరిష్కారాలను స్వీకరించండి. కోణార్క్ మీటర్స్ వంటి కంపెనీలు నీటి నిర్వహణకు సమగ్ర విధానాలను అందిస్తాయి, నీటి సంరక్షణ, సామర్థ్యాన్ని గణనీయంగా పెంచే సాధనాలు మరియు సాంకేతికతలను అందిస్తాయి. అటువంటి పరిష్కారాలను ఏకీకృతం చేయడం ద్వారా, నీటి-సురక్షిత భవిష్యత్తు అందుబాటులో ఉంటుంది. పరివర్తన రాత్రికిరాత్రే జరగదు, కానీ స్మార్ట్ వాటర్ మేనేజ్‌మెంట్ వైపు ప్రతి అడుగు మన లక్ష్యానికి దగ్గరగా ఉంటుంది. వాతావరణ మార్పు మరియు పట్టణీకరణ నేపథ్యంలో, ఇప్పుడు చర్య తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. కలిసి పని చేయడం, వినూత్న పరిష్కారాలను స్వీకరించడం ద్వారా, భవిష్యత్ తరాలు నివాసయోగ్యమైన నగరాలను మాత్రమే కాకుండా నిజమైన స్థిరమైన నగరాలను వారసత్వంగా పొందేలా మేము నిర్ధారించగలం.

### అల్లూరి జిల్లాలో గర్భం దాల్చిన గిరిజన మైనర్ బాలిక

అల్లూరి చింతపల్లి మండలం వంగసార గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల తొమ్మిదో తరగతి చదువుతున్న 14 సంవత్సరాలు విద్యార్థిని గర్భం దాల్చిన ఘటన బయటపడింది. అన్నవరం పోలీస్ స్టేషన్లో అమ్మాయి తల్లిదండ్రులు బంధువులు ఫిర్యాదు చేసారు. వంగసార గిరిజన సంక్షేమ బాలిక ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్దిని తో చింతపల్లి లో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థి పరిచయం పెంచుకున్నాడు. ప్రేమలో పడి గర్భం చేసేడని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి ఫోక్సు కేసు పెట్టినట్లు తెలిపారు.

# డబుల్ డెక్కర్ మెట్రో ట్రైన్స్ రెడీ

హైదరాబాద్, నవంబర్ 28 హైదరాబాద్ మెట్రో రైలు కల నెరవేరింది. కానీ నగరమంతా మెట్రో సేవలు విస్తరించేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇక నగరంలో ఏ మూలన నుండైనా రాకపోకలు యమ ఫాస్ట్ గా సాగిపోతాయి. అంతేకాదు.. రెండో దశ మెట్రో ప్రాజెక్ట్ లో భాగంగా మరో గుడ్ న్యూస్ కూడా నగరవాసులకు ఉంది. అదేంటో తెలుసా.. అండర్ గ్రౌండ్ మార్గంలో మెట్రోలో ప్రయాణించే సదుపాయం కూడా రాబోతోంది. ఇప్పటి వరకు ఢిల్లీకి పరిమితమైన ఈ సదుపాయం.. హైదరాబాద్ నగరవాసుల ముందుకు రాబోతోంది. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతుండగా, మెట్రో పరుగులు ఇక నగరవాసులకు మరింత చేరువ కానున్నాయి.హైదరాబాద్ లో మెట్రో రైలు ప్రయాణాన్ని ఇప్పుడసలు ఊహించలేము. పెరిగిన నగర రద్దీ కారణం కాగా, యమ ఫాస్ట్ రవాణా వ్యవస్థలో మెట్రో కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో రెండో దశ మెట్రో ప్రాజెక్ట్ పనులను కూడా మరింత వేగంగా పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే మూడు కారిడార్ల ద్వారా నగరవాసులకు మెట్రో సేవలు అందుతుండగా, మరో 5 కారిడార్లు రానున్నాయని చెప్పవచ్చు.5 కారిడార్ల నిర్మాణానికి 116.4 కిలోమీటర్లు మెట్రో రవాణా సాగుతుండగా, అండర్ గ్రౌండ్ మార్గం కూడా ఇందులో భాగం కానుంది. మియాపూర్ నుండి పటాన్ చెరువు వరకు డబుల్ డెక్కర్, నాగోలు నుండి ఎయిర్ పోర్ట్ వరకు 24 స్టేషన్లు నిర్మించాలని మెట్రో భావిస్తోంది. అయితే ఇక్కడే అండర్ గ్రౌండ్ మార్గం ద్వారా మెట్రో రవాణా సౌకర్యం కల్పించి, నాలుగు స్టేషన్లను తగ్గించాలని కూడా ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.ఇప్పటికే మెట్రో రెండోదశమిస్తారనిపై సీఎం రేవంత్ రెడ్డితో మెట్రో రైలు ఎండీ చర్చలు జరపగా, త్వరలోనే కార్యాచరణకు అన్ని సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. జనవరి మొదటి వారంలో ఎంజీబీఎస్ నుండి చాంద్రాయణగుట్ట వరకు రెండో దశ పనులు ప్రారంభం కానుండగా, ప్రతి కిలోమీటర్ కి మెట్రో మార్గం నిర్మాణానికి రూ.318 కోట్లు ఖర్చు అవుతుందని ఎండీ ఎన్.వీ.ఎస్ రెడ్డి తెలుపుతున్నారు. మొత్తం మీద హైదరాబాద్ నగర వాసుల మెట్రో కల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పూర్తిస్థాయిలో విస్తరించనుందని చెప్పవచ్చు.

# కుంభమేళకు సిద్ధమవుతున్న అలహాబాద్

లక్నో, నవంబర్ 28 (న్యూస్ పల్స్) కుంభమేళా అనేది భారతీయ సంస్కృతికి సంబంధించిన ఒక ప్రధాన మతపరమైన, సాంస్కృతిక కార్యక్రమం. ఇది ప్రతి 12 సంవత్సరాలకు ఒక నిర్దిష్ట ప్రదేశంలో నిర్వహించబడుతుంది. ఇది ప్రత్యేకంగా నాలుగు ప్రధాన ప్రదేశాలలో ప్రయాగ్‌రాజ్ (అలహాబాద్), హరిద్వార్, ఉజ్జయిని, నాసిక్‌లలో నిర్వహించబడుతుంది. ఈ కుంభ మేళా సమయంలో స్నానం చేస్తే మోక్షం లభిస్తుందని నమ్మకం. హిందూ మత పరమైన దృక్కోణంలో కుంభమేళా చాలా ముఖ్యమైనది. ఇది ప్రతి 12 సంవత్సరాలకు ఎందుకు వస్తుంది అనే దానితో ముడిపడి ఉన్న లోతైన నమ్మకాలు, పురాణాలు ఉన్నాయి. ఈ రోజు వాటి గురించి వివరంగా తెలుసుకుందాం..ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి మహా కుంభమేళా ఎందుకు నిర్వహించబడుతుందనే దాని వెనుక అనేక మత విశ్వాసాలు ఉన్నాయి. కుంభమేళా మూలం సముద్ర మథనానికి సంబంధించిన పౌరాణిక కథతో ముడిపడి ఉందని నమ్మకం. దేవతలు, రాక్షసులు కలిసి సముద్రాన్ని మథనం చేసినప్పుడు అమృతం ఉద్భవించింది. ఈ అమృతాన్ని పొందడానికి దేవతలు, రాక్షసుల మధ్య 12 దివ్య రోజుల పాటు యుద్ధం జరిగింది. ఈ 12 దివ్య రోజులు భూమిపై 12 సంవత్సరాలకు సమానమని నమ్మకం. ఈ సమయంలో అమృత భాండం నుంచి కొన్ని చుక్కలు 12 ప్రదేశాలలో పడ్డాయని.. ఆ అమృత బిందువులు నాలుగు భూమిపై పడ్డాయని కూడా నమ్ముతారు. కనుక ఈ ప్రదేశాల్లో కుంభమేళా నిర్వహిస్తారు. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం గురు గ్రహం 12 సంవత్సరాలలో 12 రాశుల చుట్టూ తిరుగుతుంది. గురు గ్రహం ఒక నిర్దిష్ట రాశిలో ఉన్నప్పుడు అదే సమయంలో కుంభమేళా నిర్వహించబడుతుంది.

మహా కుంభమేళా 2025 స్నానం చేసేందుకు ముఖ్యమైన తేదీలు

మొదటి రాజ స్నానం 13 జనవరి 2025న పుష్య పౌర్ణమి రోజున నిర్వహించనున్నారు.

డబ్బులకు ఇబ్బందా.. నెమలి ఈకను ఇంట్లో ఈ దిశలో పెట్టి చూడండి

రెండవ రాజ స్నానం మకర సంక్రాంతి 14 జనవరి 2025 రోజున చేస్తారు.

మూడవ రాజ స్నానం 2025 జనవరి 29న మౌని అమావాస్య రోజున చేస్తారు.

నాల్గవ రాజ స్నానం వసంత పంచమి, 3 ఫిబ్రవరి 2025 రోజున చేస్తారు.

ఐదవ రాజ స్నానం మాఘ పూర్ణిమ, 12 ఫిబ్రవరి 2025 రోజున చేస్తారు.

2025 ఫిబ్రవరి 26న మహాశివరాత్రి రోజున చివరి రాజ స్నానం చేస్తారు.

ఈ 2025లో మహా కుంభ మేళా ఎప్పుడు నిర్వహిస్తారంటే..

ఈ సంవత్సరం మహా కుంభ మేళా 13 జనవరి 2025 నుంచి ప్రయాగ్‌రాజ్‌లో ప్రారంభం కానుంది. మహా కుంభ మేళా సమయంలో సంగమంలో స్నానం చేయడం వల్ల పుణ్యఫలితాలు లభిస్తాయని నమ్మకం.12 ఏళ్ల తర్వాత ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభ మేళా నిర్వహించనున్నారు. మహా కుంభ మేళా 2025 ఫిబ్రవరి 26న మహా శివరాత్రి రోజున ముగుస్తుంది.కుంభమేళా సమయంలో పవిత్ర నదులలో స్నానం చేస్తే మోక్షం లభిస్తుందని నమ్మకం. ఈ సమయంలో ఈ నదుల నీరు అమృతం వలె స్వచ్ఛంగా మారుతుందని నమ్ముతారు. కుంభమేళాలో స్నానం చేయడం వల్ల సకల దేవతల ఆశీస్సులు లభిస్తాయని నమ్ముతారు. కుంభమేళాలో స్నానం చేయడం వల్ల సమస్త పాపాలు నశించి మోక్షం లభిస్తుంది. కుంభమేళా సందర్భంగా లక్షలాది మంది భక్తులు పవిత్ర నదుల్లో స్నానాలు ఆచరిస్తారు. ప్రయాగ్‌రాజ్ (అలహాబాద్)లో నిర్వహించే కుంభమేళాలో రాయల్ స్నానానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. గంగా, యమునా, సరస్వతి నదులు ఇక్కడ కలుస్తాయి కనుక ఈ ప్రాంతానికి ప్రత్యేక మతపరమైన ప్రాముఖ్యత ఉంది. మత విశ్వాసాల ప్రకారం ఇక్కడ స్నానం చేయడం వల్ల విశేష పుణ్యం లభిస్తుంది.

# జనవరి నుంచి మెట్రో పనులు...

హైదరాబాద్, నవంబర్ 28,హైదరాబాద్ మెట్రో రైల్ విస్తరణలో భాగంగా రెండో దశ ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్లడానికి రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ప్రస్తుతం మూడు కారిడార్లలో మెట్రో సేవలు అందుబాటులో ఉండగా.. ప్రతిరోజూ దాదాపు 5 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. నగరం ఓ మూల నుంచి మరో మూలకు వెళ్లాలనుకునేవారు సౌకర్యవతంగా, వేగంగా ఉండటంతో మెట్రోలను ఆశ్రయిస్తున్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం మెట్రో విస్తరణకు సిద్ధమైంది. మెట్రో విస్తరణపై ముఖ్యమంత్రి రేవంత్రెడ్డితో సుదీర్ఘంగా చర్చించామని మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి అన్నారు. రెండో దశలో ఆరు కారిడార్లతో 116.4 కి.మీ మెట్రోకు ప్రణాళిక రచించామని తెలిపారు. ప్రస్తుతం ఐదు కారిడార్లకు డీపీఆర్ సిద్ధం చేసి కేంద్రానికి పంపించామన్నారు. అయితే నగరానికి ఉత్తరం వైపున ఉన్న మేడ్చల్ ప్రాంతానికి మెట్రో విస్తరణ లేకపోవటం ఆ ప్రాంతవాసులను నిరాశకు గురి చేస్తోంది. ఇప్పుడు ఆ ప్రాంతం నుంచి మెట్రో కావాలనే డిమాండ్ తాజాగా తెరపైకి వచ్చింది.ఐదు కొత్త కారిడర్ల విషయానికి వస్తే నాగోల్-శంషాబాద్ ఎయిర్‌పోర్ట్, రాయ్‌దుర్గ్-కోకాపేట్, ఎంజీబీఎస్-చంద్రాయణగుట్ట, మియాపూర్-పటాన్‌చెరు, ఎల్‌బీనగర్-హయత్‌నగర్ ఉన్నాయి. మియాపూర్ నుంచి పటాన్‌చెరు వరకు అవకాశం ఉన్న చోట డబుల్ డెక్కర్ నిర్మిస్తారు. చంద్రాయణగుట్ట జంక్షన్ వల్ల పాతబస్తీ మరింత అభివృద్ధి చెందనుంది. ఇక నాగోలు నుంచి ఎయిర్‌పోర్ట్ వరకు 24 స్టేషన్లు నిర్మించాలనుకున్నారు. అయితే నాలుగు స్టేషన్లు తగ్గించి 20 స్టేషన్లు నిర్మించే ఆలోచనలో ఉన్నారు. ఎయిర్‌పోర్టు సమీపంలో 1.06 కి.మీ. మేర అండర్ గ్రౌండ్ మార్గం నిర్మించనున్నారు.రెండో దశ మెట్రోను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్మిస్తున్నాయన్నారు మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి. పాతబస్తీలో 1100 ఆస్తులు సేకరించాలని, భూసేకరణకే పెద్ద ఎత్తున నిధులు ఖర్చవుతుందని అన్నారు. రెండో దశలో ప్రతి కిలో మీటరుకు రూ.318 కోట్లు ఖర్చు అవుతుందన్నారు. మెట్రో స్టేషన్ల పేర్ల విషయంలో ప్రజాభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటామన్నారు. అలాగే మెట్రో విస్తరణలో మత పరమైన ఏ నిర్మాణాలు కూల్చకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు ఎన్వీఎస్‌రెడ్డి. ముంబై, చెన్నైలో లక్షల కోట్లు ఖర్చు చేసి మెట్రో రైల్ ప్రాజెక్టును విస్తరిస్తున్నారని దురదృష్టవశాత్తు మన నగరంలో విస్తరణ లేని కారణంగానే మూడవ స్థానంలో ఉన్నామని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే, మూడవ అతి పెద్ద మెట్రో నెట్వర్క్‌గా హైదరాబాద్ మెట్రో నెట్వర్క్ అవతరిస్తుందని వెల్లడించారు. మొత్తంగా రెండోదశంలో నిర్మించేందుకు ప్రతిపాదించిన మెట్రో మార్గం.. పలు ప్రత్యేకతల సమాహారంగా ఉండబోతోంది.అయితే.. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 పనులు జనవరి మొదటి వారం నుంచి ప్రారంభం కానున్నాయి.


# కోళ్ల మాంసంలో యాంటీబయోటిక్స్



హైదరాబాద్, నవంబర్ 28 మామూలుగా వీకెండ్ వచ్చిందంటే నాన్ వెజ్ ప్రియులు చికెన్ లేదా మటన్ ఎక్కువగా ప్రిఫర్ చేస్తుంటారు. కానీ ఈ మధ్యకాలంలో ప్రతిరోజు చికెన్ లాగించడం కామన్‌గా మారింది. ఎక్కువగా మార్కెట్‌లో బాయిలర్ కోళ్లు అందుబాటులో ఉండడం.. ధర కూడా అన్ని వర్గాల వారికి సరసంగా ఉండటంతో ఆ కోడి మాంసాన్ని తింటున్నారు. కానీ తెలంగాణలో అందుబాటులో ఉన్నబ్రాయిలర్ కోళ్ల మాంసాన్ని తినడం అంత మంచిది కాదు అంటున్నారు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ శాస్త్రవేత్తలు.తెలంగాణ రాష్ట్రంతో పాటు కేరళలో అందుబాటులో ఉన్న కోళ్ల మాంసంలో యాంటీబయోటిక్స్‌ను తట్టుకునే ప్రమాదకరమైన బ్యాక్టీరియా వృద్ధి చెందుతున్నట్లు ఔఎఔ శాస్త్రవేత్తలు గుర్తించారు. కోళ్ల ఫామ్‌లలో కోళ్లకు అవసరం అయినా లేకపోయినా యాంటీబయోటిక్స్ ఇష్టం వచ్చినట్టు ఇవ్వడంతో వాటిలో యాంటీ మైక్రోబయల్ రెసిస్టెన్స్ వృద్ధి చెందుతున్నదని పరిశోధకులు నిర్ధారించారు. ఇలాంటి మాంసంను సరిగ్గా ఉడికించకుండా తినడం వల్ల ఏఎంఆర్ జన్యువు మనుషుల్లోనూ వృద్ధి చెందే ప్రమాదం ఉందని ఈ పరిశోధనలో తేల్చారు.పరిశోధనలో భాగంగా కొన్ని కోళ్ల ఫామ్‌లోని 100 వరకు శాంపిలను స్వీకరించి వాటి నుంచి డిఎన్ఏలు వేరుచేసి రీసెర్చ్ చేయగా షాకింగ్ కలిగించే అంశాలు తెలిసాయి. ఈ ఫామ్ కోళ్ల రెట్టలో విరోచనాలకు కారణమయ్యే ఈ కోలి, చర్మవ్యాధులకు కారణమయ్యే స్టెఫీలో కాకస్ ఆరియాస్‌తో పాటు క్లాస్ట్రిడియం పెర్ ఫ్రిజెన్స్, క్లెబ్సియెల్లా ఎంటరో కోకస్ ఫెకాలిస్ లాంటి హానికరమైన బ్యాక్టీరియా ఆనవాళ్లను శాస్త్రవేత్తలు గుర్తించారు. ఇవన్నీ కూడా మన దేశంలో యాంటీబయాటిక్ ట్రీట్మెంట్‌కు సవాల్ విసిరే బ్యాక్టీరియాలేనని ఔఎఔ డ్రగ్ సేఫ్టీ డివిజన్ సైంటిస్టులు తెలిపారు. ఇలాంటి చికెన్‌ను ఎక్కువ ఉష్ణోగ్రతలో ఉడికించడం ద్వారా వీటిలో 95% బ్యాక్టీరియా నాశనం అవుతుందని చెప్పారు. మిగిలినది మన శరీరంలోకి వెళ్లే అవకాశం ఉందన్నారు.

# భారతదేశపు తొలి విమాన చోదకుడు,గొప్ప పారిశ్రామికవేత్త

## జె ఆర్ డి టాటా నేడు ఆయన వర్ధంతి




భారతదేశపు ప్రముఖ పారిశ్రామికవేత్త, తొలి విమాన చోదకుడు, ఎయిర్ ఇండియా వ్యవస్థాపకుడు, టాటా గ్రూప్ ఛైర్మన్ జహంగీర్ రతన్ జీ దాదాభాయి టాటా, ఈయనకు 1992లో భారతరత్న పురస్కారాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్యారిస్ లో జన్మించిన ఈయనను "జెహ్" లేక "జేఆర్డీ"గా సంబోధిస్తారు. ఈయన తల్లి ఫ్రాన్సు దేశస్థురాలు కావడంతో, ఈయన ఫ్రెంచి భాషను మొదటి భాషగా నేర్చుకున్నాడు. 1929లో ఈయన భారతదేశములోనే మొట్టమొదటి పైలట్ లైసెన్సు పొందాడు. 1932 లో ఈయన భారతదేశపు తొలి వాణిజ్య విమానసేవలను టాటా ఎయిర్ లైన్స్ పేరుతో ప్రవేశపెట్టాడు. 1946లో అది "ఎయిర్ ఇండియా"గా రూపాంతరం చెందింది. తర్వాతికాలంలో ఆయన భారతదేశపు పౌరవిమానయాన పితామహుడుగా ప్రశంసింపబడ్డాడు.34 ఏళ్ళ వయసులో ఆయన టాటా వ్యాపారసంస్థలకు పెట్టుబడిదారీ సంస్థ హోల్డింగ్ కంపెనీ లేక మాతృసంస్థ అయిన టాటా సన్స్ సంస్థకు చైర్మనుగా బాధ్యతలు చేపట్టి 1991 వరకు ఆ పదవిలో కొనసాగాడు. సుదీర్ఘమైన ఆయన హయాంలో టాటా గ్రూపు ఆస్తులు అరవైరెండు కోట్ల రూపాయల నుండి పదివేల కోట్ల రూపాయల పైబడి పెరగగా, గ్రూపులో సంస్థలు పదిహేను నుండి నూటికి పైగా చేరుకున్నాయి. జహంగీర్ రతన్‌జీ దాదాభాయి టాటా ఫ్రాన్స్ లోని ప్యారిస్‌లో రతన్‌జీ దాదాభాయి టాటాకు ఆయన ఫ్రెంచ్ సతీయణి అయిన సుజానె బ్రెయిర్‌కూ రెండో బిడ్డగా 1904 జూలై 29 లో జన్మించాడు. ఆయన తండ్రి భారతదేశంలో తొలి పారిశ్రామికవేత్త అయిన జెంషెట్‌జీ టాటాకు దాయాది సోదరుడు. టాటా ఫ్రాన్స్‌లోని బీచ్‌బడ్డున ఉన్న హార్డెలోట్‌లో తన బాల్యాన్ని గడిపినప్పుడు, ఆయనకు విమానయానం పైన ఆసక్తి ఏర్పడింది. విమానాలు నడపడంలో ఆద్యుడైన లూయీ బ్లెరియో నుండి ఆయన స్ఫూర్తి పొందాడు.1929 లో టాటా భారతదేశంలో మొట్టమొదట పైలట్ లైసెన్సు పొందాడు. తర్వాతి కాలంలో ఆయన భారత పౌర విమానయాన పితగా గుర్తింపు పొందాడు. భారతదేశంలో మొట్టమొదటి వాణిజ్య విమానయాన సంస్థ టాటా ఎయిర్ లైన్స్‌ను 1932 లో స్థాపించాడు. అదే తర్వాత 1946 లో ఎయిర్ ఇండియాగా మారింది.ఆయన తల్లి ఫ్రెంచ్ దేశానికి చెందినవారవటం వల్ల ఆయన తన బాల్యాన్ని ఎక్కువగా ఫ్రాన్స్‌లోనే గడిపాడు. అతను నేర్చుకున్న మొదటి భాష ఫ్రెంచ్. ఆయనకు ఎన్నో ఇష్టాలుండేవి. కేంబ్రిడ్జ్‌లో చదువుకోవాలనుకున్నాడు. వేగంగా వేళ్లే కార్లపై మోజు పడేవాడు, ఫ్రెంచ్ సైన్యంలో లా సఫిస్ (సిపాయి?) అనే రెజిమెంట్‌లో పనిచేశాడు. ముంబయిలోని కాథెడ్రల్, జాన్‌కానన్ పాఠశాల్లో చదువుకున్నాడు.1925 లో టాటా స్టీల్ కంపెనీలో అప్పటి డైరెక్టర్ ఇన్‌ఛార్జి అయిన జాన్ పీటర్సన్ దగ్గర పనిచేయడానికి బొంబాయి హౌజ్‌కు వచ్చాడు.1938 లో టాటా సన్స్‌కి చైర్మన్ అయిన సర్ నౌరోజి సక్లత్ వాలా చనిపోగానే 34 ఏళ్ల వయస్సున్న జె.ఆర్.డి దేశంలోనే అతిపెద్ద పారిశ్రామిక సామ్రాజ్యానికి అధిపతి అయ్యాడు.చాలా దశాబ్దాల పాటు స్టీల్, ఇంజినీరింగ్ ఎల్లక్ట్రికల్ కంపెనీ వంటి ఎన్నో పరిశ్రమున్న టాటా గ్రూప్ సంస్థను ఉన్నత ప్రమాణాలతో, ఏ రాజకీయవేత్తకూ లంచాలూ ముడుపులూ చెల్లించకుండా, నల్లబజారు మార్గం ఎంచుకోకుండా ఆయన వ్యాపారం నడిపించాడని కీర్తి పొందాడు. ఈ రోజుకూ విశ్వాసానికి మారుగా టాటా పేరు గడించాడు. 1939 లో దేశంలో మళ్లీ మళ్లీ ఏర్పడుతున్న కొరతను తీర్చడానికై స్వయం ఆధారితమైన మౌలిక కర్బనేతర రసాయన పరిశ్రమ టాటా కెమికల్స్‌ను భారతదేశం కోసం ప్రారంభించాడు. 1945 టాటా స్టీల్ వారు భారత రైల్వే శాఖలో లోకోమోటివ్స్‌ను ఉత్పత్తి చేసే ఉద్దేశంతో టాటా ఇంజనీరింగ్ అండ్ లోకోమోటివ్ కంపెనీని స్థాపించాడు. టెల్కోను తర్వాత టాటా మోటర్సుగా మార్పు చేసి భారతదేశంలోనూ, విదేశాల్లోనూ ఆటోమోటివ్ మార్కెట్‌లో అత్యంతప్రధానమైనదిగాను తీర్చిదిద్దాడు. జెఆర్‌డి అధ్యక్షతన టాటా గ్రూప్ కంపెనీ 15 నుండి 100 కు అభివృద్ధి చెందాయి.1932 లో టాటా విమానయాన సర్వీసును ప్రారంభించడం ద్వారా ఆయనకు విమానాలపై ఉన్న ఆశ నెరవేరింది. మొట్టమొదటి భారత పౌర విమానం కరాచీలోని డ్రిగ్ రోడ్డు విమానక్షేత్రం నుండి 1932 అక్టోబరు 15 న భయలు దేరి టాటానే స్వయంగా ఒంటరిగా దాన్ని నియంత్రిస్తుండగా అహ్మదాబాద్‌కు, అక్కడి నుండి బాంబేకు చేరింది. టాటా ఏవియేషన్ సర్వీస్ ప్రారంభమైన మొదటి సంవత్సరంలో వందకు వంద శాతం సమయపాలన పాటిస్తూ 10,000 రూపాయల లాభాన్ని పొందింది. 1953 లో ప్రభుత్వం విమానయాన వ్యాపారాన్ని జాతీయం చేయాని నిర్ణయించి ఆ పరిశ్రమకు అధ్యక్షుడుగా టాటాను ఆహ్వానించింది. దేశంలోని విమానయాన పరిశ్రమ అప్పుడు ఆధ్వాన్న స్థితిలో ఉండింది.

# ఒక్క విద్యార్ధికి ఒక టీచర్...

ఖమ్మం, నవంబర్ 28, ప్రైవేట్ విద్యా సంస్థలు ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోతున్నాయి. తల్లిదండ్రులు ఇంగ్లీష్ మీడియం విద్య కోసం ప్రైవేట్ స్కూల్స్‌లో తమ పిల్లల్ని చదివించడానికి ఎక్కువ మొగ్గు చూపుతున్నారు. దీంతొ రాను రాను ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు సంఖ్య తగ్గిపోతోంది. దీంతో విద్యార్థులు లేని చోట ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడం.. తక్కువ విద్యర్థులు ఉన్న స్కూళ్లను? వేరే పాఠశాలల్లో విలీనం చేస్తున్నారు. కాగా ఖమ్మం జిల్లాలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో ఓ స్టూడెంట్.. ఒక టీచర్ మాత్రమే ఉన్నారు. ఆ గ్రామంలో 1 నుంచి 7 వ తరగతి వరకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉన్నప్పటికీ.. ఈ విద్యా సంవత్సరంలో ఒక్క విద్యార్థిని మాత్రమే జాయిన్ అయ్యారు.ఖమ్మం జిల్లా వైరా మండలం నారపనేనిపల్లి గ్రామంలో ఉంది. ఈ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు చదువుకునే సౌలభ్యం ఉంది. అయితే ఈ పాఠశాలలో ఇదే గ్రామానికి చెందిన ఒకే ఒక్క విద్యార్థిని కీర్తన 4వ తరగతి చదువుతుంది. ఈ ఒక్క విద్యార్థిని కోసం ప్రభుత్వం ఒక టీచర్‌ను నియమించింది. ఆ టీచర్‌కు నెలవారి ప్రభుత్వ జీతం రూ.1,01,167(అన్ని అలవెన్సులతో కలిపి) చొప్పున ప్రభుత్వం చెల్లిస్తోంది. ఈ ఖర్చు 12 నెలలకు రూ.12.14 లక్షలు అవుతుంది. అదే విధంగా ఒక్క విద్యార్థిని కోసం వంట వండేందుకు ప్రభుత్వం వంట మనిషికి నెలకు మనిషికి నెలకు 3000 రూపాయలు చొప్పున చెల్లిస్తుంది. అంటే 10 నెలలు 30 వేల రూపాయలన్న మాట. ఇక పారిశుద్ధ్య కార్మికురాలికి నెలకు 3000 చొప్పున 10 నెలలకు 30 వేల రూపాయలు చెల్లిస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వం స్కూల్ మెయింటైన్ గ్రాంట్ కింద రూ.5000, స్పోర్ట్స్ గ్రాంట్ కింద మరో రూ. 5000 మంజూరు చేస్తుంది. అన్ని లెక్కలు కలిపి ఈ ఒక్క విద్యార్థినిపై ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం సుమారు 12.84 లక్షల రూపాయలను ఖర్చు చేస్తోంది. అయితే ఆ ఒక్క విద్యార్థిని పాఠశాలకు హాజరు కాకపోతే ఆ రోజు ఉపాధ్యాయురాలు ఖాళీగా ఉండాల్సి వస్తుంది.అయితే ఈ వ్యవహారంలో భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ఒక్క విద్యార్థిని విద్య కోసం రూ. 12.84 లక్షలు ఖర్చు చేయటం ఏమిటని కొందరు అంటున్నారు..ఆ విద్యార్థిని తల్లి తండ్రులు మాత్రం తమ కూతురును ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని కృత నిశ్చయం ఉన్నారు. ప్రవేట్ స్కూల్‌లో చదివించే స్థోమత అందరికీ ఉండదని చెబుతున్నారు. దీంతో ఒక్క విద్యార్థి, ఒక్క టీచర్‌తోనే ప్రస్తుతం స్కూల్ రన్ అవుతోంది.

## సరోగసి ద్వారా పిల్లలను ఇస్తానని...

## భవనం నుంచి దూకిన మహిళ

హైదరాబాద్, నవంబర్ 28, హైదరాబాద్‌లో అత్యంత లగ్జరీ ఆపార్టుమెంట్ కాంప్లెక్స్‌లో ఒకటి అయిన మైహోంభూజాలో ఓ మహిళ తొమ్మిదో అంతస్తు నుంచి పడి చనిపోయింది. ఈ విషయం తెలిసిన వెంటనే పోలీసులు వచ్చి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆస్పత్రికి పంపించి విచారణ ప్రారంభించారు. ఆమె ఆత్మహత్య చేసుకున్నారా.. లేకపోతే ఎవరైనా తోసేశారా..లేకపోతే పారిపోవడానికి ప్రయత్నించి కిందపడి చనిపోయారా అన్నది పోలీసులకు సస్పెన్స్ గా మారింది. అంతకు మించి ఆమె ఆ ఇంట్లోకి సరోగసి ద్వారా బిడ్డను కనిపెట్టడానికి వచ్చినట్లుగా గుర్తించారు. మైహోమ్ భూజాలో తొమ్మిదో అంతస్తు నుంచి కిందపడిన మహిళ ఎవరు అన్నదానిపై పోలీసులు ఆరా తీశారు. ఏ ఫ్లాట్ నుంచి పడిందో ఆ ఫ్లాట్‌లో ఉండే కుటుంబసభ్యురాలు కాదు. ఆ ఫ్లాట్‌లో ఉండేవారికి పిల్లలు లేరు. వారికి సరోగసి ద్వారా పిల్లలను పుట్టించి ఇచ్చేందుకు ఒప్పందం చేసుకుని ఆమె ఆ ఇంటికి వచ్చినట్లుగా పోలీసులు గుర్తించారు.రూ. పది లక్షలకు డీల్ మాట్లాడుకుని భార్య, భర్త ఇద్దరూ వచ్చి ఆ ఇంట్లో ఉంటున్నారు. డాక్టర్ ట్రీట్‌మెంట్ ప్రక్రియ నడుస్తోంది. ఇంకా ఐవీఎఫ్ ప్రక్రియ చేయలేదని తెలుస్తోంది. మహిళ చనిపోయిన భవనం తొమ్మిదో అందస్తులో .. రెయిలింగ్‌కు చీరలు కట్టి ఉన్నాయి. ఆ చీరల ద్వారా ఆమె కిందకు దిగేందుకు ప్రయత్నించారని పట్టు తప్పి కింద పడిపోవడం వల్ల చనిపోయారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఆమె ఎందుకు పారిపోవాలనుకున్నారన్నదానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఆమె భర్త కూడా ఆ ఇంట్లోనే ఉంటున్నారు. సరోగసి ప్రాసెస్ కోసమే వచ్చామని అయితే ఇంటి యజమానికి అసభ్యంగా ప్రవర్తిస్తూండటంతో తన భార్య పారిపోవాలనుకుందని కానీ.. పట్టు తప్పి పడి చనిపోయిందని ఆమె భార్య పోలీసులకు చెప్పినట్లుగా తెలుస్తోంది. భారత్‌లో సరోగసిపై ఎన్నో ఆంక్షలు ఉన్నాయి. అయితే కొన్ని ఆస్పత్రులు మాత్రం మహిళలతో సీక్రెట్ గా ఒప్పందాలు చేస్తున్నాయి. ఇలా పిల్లలు పుట్టే అవకాశం లేని దంపతులకు సరోగసికి ఒప్పందం చేయించారని కానీ ఆ మహిళ పారిపోవడానికి ప్రయత్నించి ప్రాణాలు పోగొట్టుకుందని భావిస్తున్నారు. ఇప్పుడు ఆ మహిళతో ఒప్పందం చేసుకున్న జంటపై కేసులు పెడతారో లేదో స్పష్టత లేదు. అత్యంత లగ్జరీ అపార్టుమెంట్‌లో అందరూ పలుకుబడి ఉన్నవారే ఉంటారు కాబట్టి.. కేసు క్లోజ్ అవుతుందన్న అంచనాలు వినిపిస్తున్నాయి.

## నా భర్తను వేధిస్తున్నారు

విశాఖపట్నం తన భర్త ఇంటూరి రవికిరణ్ణై కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టిస్తోందని విశాఖలో ఆయన భార్య సుజన ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్తకు ప్రాణహాని ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. గత ఆగస్టు 30న తన భర్త ఇంటూరి రవికిరణ్ను అదుపులోకి అదుపులోని తీసుకున్న ఆయనపై అదేపనిగా కేసులు పెడుతూ, రోజూ ఎక్కడెక్కడో తిప్పుతున్నారని, తన భర్తకు ప్రాణహాని ఉందని, ఇంటూరి రవికిరణ్ భార్య సుజన ఆందోళన వ్యక్తం చేశారు. విశాఖలో మీడియాతో మాట్లాడిన ఆమె, దాదాపు మూడు నెలలుగా పోలీసులు తన భర్తను ఎలా వేధిస్తున్నారన్నది చెబుతూ కన్నీరుమున్నీరయ్యారు

# 10 రోజుల్లో భవన నిర్మాణాలకు అనుమతులు

హైదరాబాద్, నవంబర్ 28,భవన నిర్మాణాలు, లే అవుట్ల అనుమతుల ప్రక్రియపై హెచ్ఎండీఏ కీలక ప్రకటన చేసింది. అప్లికేషన్లను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. అప్లికేషన్ల పరిష్కారం ఆలస్యం అవుతుందని వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని తెలిపింది. ఈ మేరకు పలు ముఖ్య వివరాలను ప్రస్తావించింది.భవన నిర్మాణాలు, లే అవుట్ల అనుమతుల కోసం వచ్చే అప్లికేషన్లను ఎప్పటికప్పుడు పరిష్కరించేదిశగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఊఓఆం స్పష్టం చేసింది. ఏ ఒక్క అధికారి దగ్గరైనా సరే 10 రోజులకు మించి నిలిపివేయకుండా ప్రక్రియ ముందుకు సాగుతుందని స్పష్టం చేసింది. హెచ్ఎండీఏ పరిధిలో అప్లికేషన్ల పరిష్కారం ఆలస్యం అవుతుందని వచ్చిన వార్తలను తోసిపుచ్చింది.హెచ్ఎండీఏలో అప్లికేషన్ల సంఖ్య చాలా తగ్గిందని, వాటి క్లియరెన్స్ ప్రక్రియ కూడా నెమ్మదిగా సాగుతున్నదని పలు వార్తలు వచ్చాయని? కానీ అవేమి నిజాలు కాదని ఊఓఆం స్పష్టం చేసింది. అనుమతుల ప్రక్రియ గతంలో పోలిస్తే వేగవంతమైందని తెలిపింది. అధికారుల నుంచి ఎలాంటి వివరాలు తీసుకోకుండా తప్పుడు వార్తలు ప్రచురించడం సరికాదని పేర్కొంది.గతడాదితో పోలిస్తే అప్లికేషన్ల సంఖ్య కూడా పెరిగిందని హెచ్ఎండీఏ వెల్లడించింది. నిత్యం సమీక్షలతో వాటిని పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం పనిచేస్తోందని గుర్తు చేసింది. ఈ విషయంలో ఎక్కడా నిర్లక్ష్యం జరుగడం లేదని తెలిపింది.

హెచ్ఎండీఏ ప్రస్తావించిన కీలక అంశాలు:

2023తో పోలిస్తే పెరిగిన కొత్త అప్లికేషన్ల సంఖ్య పెరిగింది.

2023 జూన్- అక్టోబర్ మధ్యతో పోలిస్తే 39 శాతం ఎక్కువగా అప్లికేషన్లు వచ్చాయి.

2023తో పోలిస్తే ఈ ఏడాది 14.4 శాతం పెరిగిన అప్లికేషన్ల పరిష్కారం లభించింది.

ఊఓఆంకు వచ్చిన అప్లికేషన్లపై ప్రతి వారం సమీక్ష జరుగుతుంది.

ప్రతి బుధవారం ప్రత్యేకంగా అధికారుల వారీగా దరఖాస్తుల పరిష్కారంపై మెట్రోపాలిటన్ కమిషనర్ సమీక్ష?స్తున్నాం.

ప్రతి ఫైల్ పై ప్రత్యేకమైన శ్రద్ధ, ఏ ఫైల్ అయినా సరే ఏ ఒక్క అధికారి దగ్గర 10 రోజులకు మించి నిలిపివేయకుండా చర్యలు చేపట్టాం.

పెండింగ్ అప్లికేషన్లను క్లియర్ చేసేందుకు అక్టోబర్ చివరి వారంలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టడం జరిగింది. ఫలితంగా పెండింగ్ అప్లికేషన్ల లేకుండా చర్యలు చేపట్టడం జరిగింది.

2023 సంవత్సరం జూన్ నుంచి అక్టోబర్ వరకు 1356 కొత్త అప్లికేషన్ల స్వీకరణ జరిగింది.

2024 సంవత్సరం జూన్ నుంచి అక్టోబర్ వరకు ఏకంగా 1884 అప్లికేషన్లు అందాయి.

గతేడాదితో పోలిస్తే ఏకంగా 39 శాతం ఎక్కువగా దరఖాస్తుల స్వీకరణ జరిగింది.

2023 సంవత్సరం జూన్ నుంచి అక్టోబర్ వరకు పరిష్కరించిన అప్లికేషన్లు 2038.

2024 సంవత్సరం జూన్ నుంచి అక్టోబర్ వరకు 2332 అప్లికేషన్లకు పరిష్కారం.

గతేడాదితో పోలిస్తే 14.4 శాతం ఎక్కువగా దరఖాస్తుల పరిష్కారం.

2023 నవంబర్ లో 267 కొత్త అప్లికేషన్లు వస్తే 2024 నవంబర్ 16 వ తేదీ వరకు వచ్చిన కొత్త అప్లికేషన్లు 208. గతేడాదితో పోలిస్తే 46.1 శాతం వృద్ధి నమోదైంది.

2023 నవంబర్ లో పరిష్కరించిన అప్లికేషన్ల సంఖ్య 427గా ఉంటే.. 2024 నవంబర్ 16వ తేదీ వరకు పరిష్కరించిన అప్లికేషన్ల సంఖ్య 304గా ఉందని ఊఓఆం వివరించింది.

# అదిలాబాద్ అడవుల్లో వైల్డ్ డాగ్స్...

అదిలాబాద్, నవంబర్ 28, తెలంగాణ అడవులకు, వన్యప్రాణులకు నిలయం. రాష్ట్రంలోని అడవుల్లో వేల రకాల జంతువులు, పక్షులు, క్రిమి కీటకాలు ఉన్నాయి. అదుపైన చేపలు కూడా ఇక్కడి నదలు చెరువులు, రిజర్వాయర్లలో ఉన్నాయి.తెలంగాణ అడవులు జీవ వైవిధ్యానికి నిలయాలు. ఇక్కడి అడవుల్లో వందల రక్షాల జంతువులు, పక్షులు, సరీశృపాలు, క్రిమి కీటకాలు ఉన్నాయి. పర్యావరణ ప్రేమికులు, జంతు ప్రేమికులు ఏటా తెలంగాణలోని అడవుల్లో పర్యటించి అరుదైన కొత్త కొత్త జంతువులు, పక్షులు, సీతాకోక చిలకలు, క్రిమి కీటకాలను గుర్తిస్తున్నారు. ఇక తెలంగాణలోని అనేక ప్రాంతాలకు దేశంలోని వివిధ ప్రాంతాలతోపాటు విదేశాల నుంచి కూడా పక్షులు వలస వస్తున్నట్లు గుర్తిస్తున్నారు. సీజన్‌లో ఇక్కడే ఉండి సీజన్ ముగియగానే వెళ్లిపోతున్నాయి. అయితే తాజాగా తెలంగాణలోని అడవుల్లో అరుదైన, అంతరించిపోయాయనుకున్న ఇండియన్ వైల్డ్ డాగ్స్ కనిపించాయి. వాటి కదలికల దృశ్యాలు అటవీ శాఖ ఏర్పాటు చేసిన ట్రాప్ కెమెరాల్లో రికార్డు అయ్యాయి.ఇండియన్ వైల్డ్ డాగ్స్( అడవి కుక్కలు) తెలంగాణలో కనిపించాయి. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేట్ అడవుల్లో అరుదైన ఇండియన్ వైల్డ్ డాగ్స సంచారం కెమెరాలకు చిక్కింది. ఓ నీటి క ఉంట వద్ద నీళ్ల కోసం వచ్చిన ఇండియన్ వైల్ డాగ్స్ దృశ్యాలు వైరల్‌గా మారాయి. కమ్మర్గాం?మురళిగూడ మధ్య అటవీ ప్రాతంలోని చెరువు వద్ద మూడు ఇండియన్ వైల్డ్ డాగ్స్ కనిపించాయి. పెంచికల్ పేట్ రేంజ్ పరిధిలో సుమారు ఐదు నుంచి పది వరకు ఏసియన్ వైల్డ్ డాగ్స్ ఉన్నాయని అటవీశాఖ అధికారులు తెలిపారు. అంతరిపోతున్న జీవజాతుల్లో ఒకటైన వైల్డ్ డాగ్స్‌కు ఎవరైనా హాని తలపెడితే కఠిన చర్యలు తీసుకుంటామని అటవీశాఖ అధికారులు హెచ్చరించారు.తెలంగాణలోని కృష్ణతీరం నల్లమల్ల, గోదావరి తీరంలోని ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాల్లోని అడవులు పెద్దపులులు, అరుదైన వన్యప్రాణులకు ఆవాసంగా మారాయి. జీవ వైవిధ్యానికి నిలయంగా నిలుస్తున్నాయి. ఈ క్రమంలో అరుదైన ఇండియన్ వైల్డ్ డాగ్స్‌దేశంలో పెంచ్ నేషనల్ పార్క్, సత్పురా నేషనల పార్క్, సెంట్రల్ ఇండియాలోని తడోబా నేషనల్ పార్క్, దక్షిణ కర్ణాటకలోని బందీపూర్, నాగర్హోల్ నేషనల్ పార్కుల్లో కనిపిస్తాయి. మధ్య భారత దేశం, పశ్చిమ, తూర్పు హిమాలయాలలో అరుణాచల్‌ప్రదేశ్, అసోం, మేఘాలయ, పశ్చిమ బెంగాల్‌లోని అడవుల్లో కూడా వీటిని చూడవచ్చు.

# విజయ్ దివస్, దీక్షా దివస్ కోసం గులాబీ భారీ ఏర్పాట్లు

హైదరాబాద్, నవంబర్ 28, తెలంగాణ రాష్ట్ర సాధనకు చారిత్రాత్మకమైన దినం నవంబర్ 29. 2009 నవంబర్ 29న రాష్ట్ర సాధనకు కేసీఆర్ చావో రేవో అంటూ ఆమరణ నిరహార దీక్షకు కరీంనగర్ నుంచి సిద్దిపేటకు బయలుదేరగా అలుగునూర్ చౌరస్తాలో పోలీసులు అరెస్టు చేశారు. కెసిఆర్ అరెస్టుతో ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి రాష్ట్ర సాధన సాకారమైంది. మలిదశ తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ ఆమరణ దీక్షను ప్రారంభించిన నవంబర్ 29వ తేదీని బీఆర్ఎస్ దీక్షా దివస్ గా, తెలంగాణ ప్రకటన వెలువడిన డిసెంబర్ 9న విజయ్ దీవస్ గా నిర్వహించే పనిలో బిఆర్ఎస్ నిమగ్నమైంది.పదేళ్ళు రాష్ట్రాన్ని పాలించి ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ నవంబర్ 29న దీక్షా దీవస్ ను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తుంది. కెసిఆర్ అరెస్టు అయిన అలుగునూర్ చౌరస్తాలో కేటిఆర్ నేతృత్వంలో దీక్షా దీవస్ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించారు. ప్రతిపక్ష హోదాలో తొలిసారి నిర్వహిస్తున్న దీక్షా దీవస్ ను సక్సెస్ చేసేందుకు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నారు.సిరిసిల్లలో కేటిఆర్, కరీంనగర్ లో మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ఎమ్మెల్యే లు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, పెద్దపల్లిలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సన్నాహక సమావేశాలు నిర్వహించి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారుదీక్షా దివస్ సందర్భంగా అలుగునూరులో నిర్వహించే సభకు పోలీసులు అనుమతి నిరాకరించారు. కరీంనగర్ హైదరాబాద్, కరీంనగర్ వరంగల్ ప్రదాన రహదారి ముఖ్య కూడలి అలుగునూరు చౌరస్తా కావడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని పోలీసులు దీక్షా దీవస్ సభకు అనుమతించడం లేదు. అయితే మరోసారి సిపిని కలిసి అనుమతి కోరుతామని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తెలిపారు.చారిత్రాత్మకమైన కెసిఆర్ అరెస్టు అయిన అలుగునూరు చౌరస్తా లోనే దీక్షా దివస్ సభ నిర్వహిస్తామని ఒకవేళ పోలీసుల అనుమతి ఇవ్వకుంటే కెసిఆర్ దీక్షకు బయలుదేరిన ఉత్తర తెలంగాణ భవన్ వద్ద నిర్వహిస్తామన్నారు. పోలీసులు అనుమతి ఇచ్చినా, ఇవ్వకపోయినా భారీ ఎత్తున దీక్ష దీవస్ సభ నిర్వహించి తీరుతామని స్పష్టం చేశారు.సిరిసిల్ల లో దీక్షా దివస్ పై నిర్వహించిన బిఆర్ఎస్ సన్నాహాక సమావేశంలో అధికారులపై కేటీఆర్ ఫైర్ అయ్యారు.

అతిగా ప్రవర్తిస్తున్న కలెక్టర్లు, పోలీస్ అధికారులు రాసి పెట్టుకోండి... కాంగ్రెస్ కార్యకర్తల్లా వ్యవహరిస్తే తాము అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లిస్తామని హెచ్చరించారు. నేనే ఆ బాధ్యత తీసుకుని కచ్చితంగా ఆ పని చేసి చూపిస్తానని స్పష్టం చేశారు. సిరిసిల్ల కలెక్టర్ కాంగ్రెస్ కార్యకర్తగా పనిచేస్తున్నాడని ఆరోపించారు.మా పార్టీ నాయకులను పార్టీ మారాలని అడుగుతున్నాడంట... ఇటువంటి సన్నాసిని కలెక్టర్ గా తీసుకొచ్చారని విమర్శించారు. ఎవ్వరూ భయపడవద్దు.. వాళ్లు టీఆర్ఎస్ వెంట్రుక కూడా పీకలేరన్నారు. రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ నాయకులు ఎవరూ మనల్ని ఏమీ చేయలేరని తెలిపారు. కాంగ్రెస్ నేతలు ముఖ్యమంత్రి, మంత్రి పదవులు అనుభవిస్తున్నారంటే దానికి కేసీఆర్ అనే నాయకుడే కారణమని కేటిఆర్ స్పష్టం చేశారుబాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ సాధ్యమైందని కేటిఆర్ తెలిపారు. అందుకే తెలంగాణ ప్రజలంతా ఆయనకు రుణపడి ఉంటారని చెప్పారు. బాబా సాహెబ్ చూపిన బాటలోనే బోధించు, పోరాడు, సమీకరించు అన్న విధానంలోనే కేసీఆర్ పోరాటం చేసి తెలంగాణ సాధించారని తెలిపారు.2009 నవంబర్ 29న కేసీఆర్ అనే బక్క మనిషి, ఉక్కు సంకల్పంతో చేపట్టిన దీక్ష కారణంగానే తెలంగాణ సాధ్యమయిందన్నారు. కేసీఆర్ పోరాటాన్ని ఎన్ని రకాలుగా చిన్నగా చూపే ప్రయత్నం చేసినప్పటికీ... తెలంగాణ ప్రజలు ఆయనను ఎన్నటికీ మరవరని రాజకీయంగా కావాలనే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ అరచేతిలో స్వర్గం చూపటంతో కొన్ని చోట్ల ప్రజలు నమ్మి వాళ్లను గెలిపించి, ఇప్పుడు మోసపోయామని బాధపడుతున్నారని తెలిపారు.రాష్ట్రంలోనే అత్యధికంగా సిరిసిల్లలో నేతన్నలు ఉన్నారు. మరి ఇక్కడ పెట్టాల్సిన నూలు డిపోను వేములవాడ లో పెట్టారని కేటిఆర్ తెలిపారు. గుండుకు దెబ్బ తాకితే మోకాలి మందు పెట్టినట్లు ఉంది రేవంత్ రెడ్డి పని తీరు అని వ్యంగ్యంగా విమర్శించారు. ఏడాది పాలనలో ముఖ్యమంత్రిని ప్రజలు ఇన్ని తిట్లు తిట్టటం నేను ఎప్పుడు చూడలేదని తెలిపారు. ఆ తిట్లు విన్నాక రేషం ఉన్నోడైతే బిల్డింగ్ మీది నుంచి దూకి చస్తాడు...కానీ రేవంత్ రెడ్డి కాబట్టి నడిచిపోతోందన్నారు.

ఏడాది లోపే ప్రభుత్వంపై ఇంత వ్యతిరేకత ఊహించలేదని, మనం పిలుపునిస్తే ఈ ప్రభుత్వానికి ప్రజలే సంవత్సరీకం పెట్టే పరిస్థితి ఉందన్నారు. మనుషులుగా మనం కూడా తప్పులు, పొరపాట్లు చేసి ఉండవచ్చు. వాటి నుంచి ఏం నేర్చుకున్నామన్నదే ముఖ్యమని తెలిపారు. కేసీఆర్ స్ఫూర్తితో కాంగ్రెస్, బీజేపీకి వ్యతిరేకంగా మహా సంకల్ప దీక్ష చేయాల్సి ఉందన్నారు.

# చీరలతో సకలాంగ పురుషులు నిరసన

వరంగల్, నవంబర్ 28, గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆరు గ్యారంటీల హామీలను ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. ఆ ఆరు గ్యారంటీలకు ఫిదా అయిన తెలంగాణ ప్రజానీకం పదేళ్ల తరువాత కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని ఇచ్చారు. అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీ కూడా ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తోంది. ఇందులో భాగంగా మొదటిసారి మహిళలకు ఫ్రీ జర్నీ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో ఉచిత బస్సు ప్రయాణం సదుపాయం కల్పించారు. కేవలం ఆధార్ కార్డు చూపించి రాష్ట్రంలో ఎక్కడైనా ప్రయాణించవచ్చు. దాంతో ఆ పథకానికి మహిళల నుంచి పెద్ద ఎత్తున రెస్పాన్స్ వచ్చింది.ఫ్రీ బస్సు జర్నీకి మహిళల నుంచి పాజిటివ్ స్పందన కనిపిస్తున్నప్పటికీ పురుషుల నుంచి అదే స్థాయిలో విమర్శలు వస్తున్నాయి. ఏ బస్సు చూసినా మహిళలతో నిండికనిపిస్తోంది. దీంతో పురుషులు ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో జర్నీ చేయలేని పరిస్థితి ఉంది. టికెట్ తీసుకుంటున్నప్పటికీ నిలబడి ప్రయాణం చేయాల్సి వస్తోంది. ఎక్కడికైనా వెళ్లాలంటే గంటల తరబడి వేచిచూడాల్సి వస్తోంది. దాని వల్ల సమయం వృథా అవుతోందని ఇప్పటికే చాలా సందర్భాల్లో చెప్పారు. అంతేకాకుండా తమకు కూడా రిజర్వేషన్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇక పండుగల సీజన్ వచ్చిందంటే ఆ ఇబ్బందులు మరిన్ని ఎక్కువే కనిపిస్తున్నాయి. తప్పని పరిస్థితుల్లో ముందస్తు రిజర్వేషన్ చేసుకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి. లేదంటే ఉరుకులు పరుగులు పెట్టి సీట్లు ఆపుకోవాల్సి వస్తోంది.ఇక.. ఏ బస్సులో అయినా వికలాంగులకు, వృద్ధుల కోసం ఇప్పటికే సీట్లు రిజర్వు చేసి పెట్టారు. ప్రతీ బస్సుల్లోనూ అది రాసి కూడా ఉంటుంది. కానీ.. ఈ ఫ్రీ జర్నీ కారణంగా ఆ నిబంధన ఎక్కడా అమలు కావడం లేదు. వికలాంగులు, వృద్ధులు వచ్చినప్పటికీ సీట్ల నుంచి లేచి వారికి సీట్లు ఇవ్వడం లేదు. సీటు కోసం అడిగితే గొడవకు దిగుతున్న పరిస్థితులు ఉన్నాయి. బస్సుల్లో దివ్యాంగులకు సీట్లు ఇవ్వడం లేదని వరంగల్ జిల్లా వర్ధన్నపేటలోని ఆర్టీసీ బస్టాండులో వినూత్న నిరసనకు దిగారు. ఆర్టీసీ బస్టాండులో వారంతా చీరలు కట్టుకొని ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేశ్ మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు ఆర్టీసి ఉచిత ప్రయాణం దివ్యాంగులకు శాపంగా మారిందన్నారు. ఉచిత ప్రయాణంతో దివ్యాంగులకు బస్సుల్లో సీట్లు దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు తమకు కేటాయించిన సీట్లలో కూర్చోవడంతోపాటు దివ్యాంగులను సీట్లను కూడా వదలడం లేదని వాపోయారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి బస్సుల్లో దివ్యాంగులకు ప్రత్యేక సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేకుంటే నిత్యం ఈ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని చెప్పుకొచ్చారు. మరి వీరి అభ్యర్థన మేరకు సీఎం రేవంత్ కానీ, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ కానీ స్పందిస్తారో చూడాలి. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే సజ్జనార్ స్పందించి సమస్యకు పరిష్కారం చూపుతారని అందరూ అనుకుంటున్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు



ప్రజాబలం మందమర్రి మండల రిపోర్టర్ నవంబర్ 28 :మందమరి పట్టణం జయశంకర్ సార్ చౌరస్తాలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వి. హెచ్ .పి.ఎస్ జాతీయ నాయకులు బిసి కుల సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు పెద్దపల్లి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. మహాత్మ జ్యోతిరావు పూలే తాను తన భార్యకు స్వయంగ విద్య నేర్పించి ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేసి స్త్రీలు చదువుకోవాలని తెలియజేశారు. సమాజంలో కుల వ్యవస్థ నిర్మూలన జరగాలని అనేక కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు చేశారు అంటరానితనం తనం నిర్మూలించాలని ఎస్సీ ఎస్టీలు బీసీ మైనారిటీలు విద్య నేర్చుకోవాలని బహుజనులు రాజ్యాధికారం వరకు ప్రయాణం చేసి రాజ్యాధికారం సాధించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాసంఘాల నాయకులు సోతుకు సుదర్శన్, గజ్జలి లక్ష్మణ్, నోముల ఉపేందర్ గౌడ్, ముల్కల రాజేంద్రప్రసాద్, రామ్ టైంకి దుర్గారాజ్, నూతి అంజయ్య, నీలం శ్రీనివాస్, బై రాజు శ్రీనివాస్, ఎనగందుల శ్రీనివాస్, గొర్రె రాజేంద్రప్రసాద్, మారు రమేష్, ఎండి నజీర్, ఎండి జావిద్ ఖాన్, సాదుల విద్యాసాగర్, ఎండి ఆఫీస్, వాసాల సాగర్, బండి రవి, సిరిపురం గణేష్, అట్లా భీమయ్య, దురిశెట్టి రాములు, ఆవుల శ్రావణ్, శ్రీనివాస్, వేముల శ్రీనివాస్, ఎండి సుకూర్ కొలిపాక రమేష్ చేగొండ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కేడర్ లో జవసత్వాల కోసం వ్యూహాలు

మెదక్, నవంబర్ 28,పార్లమెంట్ ఎన్నికల తర్వాత సైలెంట్ మోడ్ లోకి వెళ్లిపోయిన గులాబీ పార్టీ.. క్యాడర్ ను గాడిన పెట్టేందుకు రెడీ అవుతోంది. ఈ నెల 29న దీక్షా దివస్ తో మళ్లీ డోస్ పెంచాలని ప్రణాళికలు సిద్ధం చేసింది. ఆ రోజు నుంచి జిల్లా పార్టీ ఆఫీసులో పార్టీ కార్యక్రమాల నిర్వహణ మొదలు పెట్టేలా కార్యాచరణ సిద్ధం చేసింది. దీక్షా దివస్ కు ముందుగానే సమావేశాలు ఏర్పాటు చేసి ఈ కార్యక్రమాన్ని సక్సెస్ చేసేందుకు బీఆర్ఎస్ రెడీ అవుతోంది. పార్టీ కేడర్ లో ఉత్సాహం నింపేందుకు పావులు కదుపుతోంది బీఆర్ఎస్. ప్రధాన ప్రతిపక్ష పార్టీగా అధికార పార్టీపై ప్రజా ఉద్యమాలకు శ్రీకారం చుడుతోంది.మరో నాలుగేళ్ల పాటు ప్రతిపక్ష పార్టీగా చురుగ్గా వ్యవహరించాలంటే పార్టీ కేడర్ ను భాగస్వామ్యం చేయాలనే లక్ష్యంగా అడుగులు వేస్తోంది. పార్టీ సభ్యత్వ నమోదు, స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జిల్లా కార్యాలయాల ద్వారా ఆయా జిల్లాల్లో కార్యక్రమాలు మొదలు పెట్టాలని బీఆర్ఎస్ భావిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్, వరంగల్ మినహా దాదాపు అన్ని జిల్లాల్లో పార్టీ కార్యాలయాలు ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ముందే వీటిని ప్రారంభించినా.. నిర్వహణ లోపంతో అవి నామ మాత్రంగానే మిగిలిపోయాయి. ఇప్పుడు వాటన్నింటిని యాక్టివేట్ చేయాలనే వ్యూహాలు రచిస్తోంది బీఆర్ఎస్.ఇక మలి దశ తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన కేసీఆర్ ఆమరణ దీక్ష చేపట్టిన నవంబర్ 29న ప్రతి ఏడాది గులాబీ పార్టీ దీక్షా దివస్ గా నిర్వహిస్తోంది. దీక్షా దివస్ ను ఇప్పుడు కేంద్ర స్థాయిలో కేడర్ ను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేస్తూ నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. దీక్షా దివస్ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో పండ్లు పంపిణీ చేయడం, సేవా కార్యక్రమాలు నిర్వహించడం, కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం వంటి కార్యక్రమాలను పార్టీ నిర్వహించబోతోంది.

× క్యాడర్ ను యాక్టివేట్ చేసేందుకు బీఆర్ఎస్ ప్రణాళికలు
× ఈ నెల 29న దీక్షా దివస్ తో డోస్ పెంచాలని వ్యూహాలు
× జిల్లాలకు ఇంచార్జ్ లను నియమించిన బీఆర్ఎస్ అధిష్టానం
× ఈ నెల 26న జిల్లా ఆఫీసుల్లో కార్యకర్తలతో ఇంఛార్జ్ ల మీటింగ్
× దీక్షా దివస్ రోజున చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశానిర్దేశం
× జిల్లాల ఆఫీసుల్లో వరుసగా పార్టీ కార్యక్రమాలకు ప్లాన్
× డిసెంబర్ 9న మేడ్చల్ జిల్లా పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం

# వైద్య విద్యార్థి ఆత్మహత్య

అనంతపురం జిల్లా :చదువు ఒత్తిడి భరించలేక వైద్య విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన అనంతపురంలో చోటుచేసుకుంది. అనంతపురం నగరంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో నాలుగవ సంవత్సరం వైద్య విద్యను అభ్యసిస్తున్న రోహిత్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో వైద్య కళాశాలలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

ఇంటికి వస్తున్నా నాన్న అని చెప్పి పరలోకాలకు వెళ్ళాడు :

ఉరవకొండ మండల కేంద్రం షిరిడి సాయి నగర్కు చెందిన గిద్దలూరు శివప్రసాద్ శారదల ప్రభుత్వ ఉపాధ్యాయులు వీరి కుమారుడే రోహిత్ అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ నాలుగో సంవత్సరం చదువుతూ అదే వైద్య కళాశాలలోని వసతి గృహంలో ఉంటున్నాడు చదువు పరీక్షల విషయంలో తరచు ఒత్తిడికి గురవుతుండేవాడని సహచర విద్యార్థుల సమాచారం. ఈ ఒత్తిడికి గురవుతున్న కారణంగా గతంలో చికిత్స సైతం చేయించారు తల్లిదండ్రులు. డిసెంబర్లో 10 12 తేదీల్లో ఫైనల్ ఇయర్ పరీక్షలో ఉన్నాయి. బుధవారం మధ్యాహ్నం తన తండ్రి ఫోన్ చేసిన ఇంటికి వస్తున్నానని చెప్పాడు. సాయంత్రం ఉంటున్న గదిలోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంటికి వస్తున్న అని చెప్పిన తన కుమారుడు ఇంకా ఇంటికి రాలేదని తండ్రి రోహిత్ కు ఫోన్ చేయగా లిఫ్ట్ చేయకపోవడంతో తన వసతి గృహంలో ఉంటున్న సావచార విద్యార్థి విషయాలకు ఫోన్ చేసి తన తండ్రి ఆర తీశాడు తోటి విద్యార్థులు గది వద్దకు చేరుకొని కిటికీ నుంచి చూడగా అప్పటికే ఉరివేసుకొని రోహిత్ కనిపించాడు. విద్యార్థులు హాస్టల్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని రోహిత్ మృతదేహాన్ని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## రాయదుర్గం సంధ్య కన్వేన్షన్ ఎండి శ్రీధర్ రావు పై కేసు నమోదు

రంగారెడ్డిరాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో సంధ్య కన్వేన్షన్ ఎండి శ్రీధర్ రావు పై కేసు నమోదు అయింది. ఖాజాగుడా భగిరథమ్మ చేరువులో మట్టి నీంపుతున్నారని హైడ్రా అధికారులు రాయదుర్గం పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసారు. హైడ్రా అధికారి పిర్యాదు మేరకు సంధ్య కన్వర్షన్ ఎండి శ్రీధర్ రావు పై రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేసారు. అయనతో పాటు మరో ముగ్గురు సత్యనారాయణ, మాణిక్యం, వెంకటేశ్వరరావు. పై కూడా కేసు నమోదు చేసారు.

# సినిమా





## ఎవడో ఈడి కొచ్చినాడు..



హీరో ప్రదీప్ మాచిరాజు తాజాగా నటిస్తున్న చిత్రం 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి'. ఈ యూనిక్ లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను దర్శక ద్వయం నితిన్, భరత్ రూపొందిస్తున్నారు. దీపికా పిల్లి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రాన్ని మాంక్స్ అండ్ మంకీస్ నిర్మిస్తోంది. ఈ చిత్రంలోని 'లే లే లే లే లే..ఎవడో ఈడి కొచ్చినాడు చూడు..' అంటూ సాగే పాటను విడుదల చేసి మేకర్స్ మ్యూజికల్ ప్రమోషన్లను ప్రారం భించారు. రధన్ స్కోర్ చేసిన ఈ ఈ పాటను హీరో మహేష్ బాబు లాంచ్ చేశారు. ప్రదీప్ ఫస్ట్ సినిమా '30 రోజుల్లో ప్రేమించడం ఎలా' లోని 'నీలి నీలి ఆకాశం..' సాంగ్ ఎంత పెద్ద హిట్ అయ్యిందో తెలిసిందే. అదేవిధంగా ఈ పాట కూడా అదే స్థాయిలో పాపులర్ అవ్వడానికి అన్ని ఎలిమెంట్స్‌ని కలిగి ఉంది. ఉదిత్ నారాయణ్ తన మెస్మరైజ్ చేసే వాయిస్ పాటకు అదనపు ఆకర్షణను తీసుకువచ్చింది. లీడ్ పెయిర్ మధ్య కెమిస్ట్రీని అందంగా ప్రజెంట్ చేసే రీతిలో శ్రీధర్ ఆవునూరి లిరిక్స్ అందించారు. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ మరింత అందాన్ని తీసుకొచ్చింది. బ్లైండ్‌ఫోల్డ్ గేమ్ ద్వారా చిత్రీకరించబడిన ప్రేమకథ ఒక యూనిక్, క్రియేటివ్ కాన్సెప్ట్. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి, అద్భుతమైన గ్రామీణ నేపథ్యంలో అందంగా ఈ పాటను షూట్ చేశారు అని చిత్ర యూనిట్ తెలిపింది.

## డిసెంబర్ 3న 'గోదారి గట్టు..'



విక్టరీ వెంకటేష్ నటిస్తున్న పూర్తి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'సంక్రాంతికి వస్తున్నాం'. బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రం సంక్రాంతికి విడుదలకు సిద్ధమవుతోంది. బుధవారం మేకర్స్ ఈ మూవీ ఫస్ట్ సింగిల్ గోదారి గట్టుకు సంబంధించిన అప్‌డేట్‌తో వచ్చారు. భీమ్స్ సిసిరోలియో ఈ చిత్రానికి మ్యూజిక్ అందించారు. రమణ గోగుల పాడిన ఈ పాట ఆయన కమ్ బ్యాక్ ని సూచిస్తుంది. ఈ క్రేజీ రొమాంటిక్ మెలోడీకి భాస్కరభట్ల రిరిక్స్ రాశారు. సాంగ్ పోస్టర్ వెంకటేష్, ఐశ్వర్య రాజేష్ మధ్య ఒక బ్యూటీఫుల్ మూమెంట్, వెన్నెల రాత్రి నేపథ్యంలో సెట్ చేయబడింది. హీరో వెంకటేష్ మరో హీరోయిన్ మీనాక్షి చౌదరితో కలసి ప్రస్తుతం డెహ్రాడూన్, ముస్సోరీ, రిషికేశ్‌లోని అద్భుతమైన ప్రదేశాలలో ఒక పాటను చిత్రీకరిస్తున్నారు. సంక్రాంతికి వస్తున్నాం జనవరి 14న సంక్రాంతి కానుకగా విడుదల కానుంది.

## తెలుగు రాష్ట్రాల్లో ఆర్జీవిపై రి కేసులు..



వివాదాస్పద డైరెక్టర్ రాంగోపాల్ వర్మపై కేసుల సంఖ్య పెరుగుతూనే ఉన్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో మొత్తం 9 కేసులు నమోదు అయ్యాయి. ఇప్పటికే ఏపీ సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్, నారా లోకేష్ లపై అసభ్యకర పోస్టులు పెట్టారంటూ వర్మపై కేసులు నమోదైన సంగతి తెలిసిందే. ఈ కేసులో వర్మను విచారించేందుకు రెండు సార్లు పోలీసులు నోటీసులు పంపించినా స్పందించలేదు. తనను అరెస్టు చేయకుండా ముందస్తు బెయిల్ ఇవ్వాలని వర్మ.. ఎపి హైకోర్టను ఆశ్రయించాడు. అయితే, ముందస్తు బెయిల్ ఇవ్వలేమంటూ కోర్టు ఆయనకు షాకిచ్చింది. మరోవైపు, విచారణకు హాజరు కాకపోవడంతో పోలీసులు ఆయన ఇంటికి వెళ్లగా అందుబాటులోకి రాలేదు. ఆయన ఎక్కడ ఉన్నారో తెలియక తిరిగి వెళ్లిపోయారు. గత రెండు రోజులుగా అజ్ఞాతంలో ఉన్న రాంగోపాల్‌వర్మ కోసం తెలంగాణ, తమిళనాడు, కేరళలో పోలీసు బృందాలు గాలిస్తున్నారు. తాజాగా ఈ కేసుపై వీడియో కాల్ ద్వారా స్పందించిన ఆర్జీవీ.. తాను ఎక్కడికి పారిపోలేదని, సినిమా షూటింగ్ తో బిజీగా ఉన్నాని చెప్పుకొచ్చాడు.

## సినీ నిర్మాత విజయ్ కుమార్ మృతి




ఏవీకే ఫిలిమ్స్ అధినేత, సినీనటుడు, సమర్పకులు డాక్టర్ ఆరిగపూడి విజయ్ కుమార్ (67) మంగళవారం రాత్రి హైదరాబాదులోలో గుండెపోటుతో మృతిచెందారు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఇటీవలే ఆయన సతీమణి కృష్ణకుమారి మరణించారు. ఆమె చనిపోయిన తర్వాత మనోవేదనకు గురయ్యారు. దాంతోపాటు మరికొన్ని అనారోగ్య సమస్యలు తోడవ్వటంతో గుండెపోటుకు గురయ్యారు. విజయ్ కుమార్‌కు ముగ్గురు కుమారులు ఉన్నారు. పెద్దబ్బాయి కుటుంబంతో సహా తండ్రి దగ్గర, మిగిలిన ఇద్దరూ విదేశాల్లో ఉంటున్నారు. వీరంతా వచ్చిన తర్వాత శనివారం అంతిమ సంస్కారాలు జరుగుతాయని కుటుంబ సభ్యులు ప్రకటించారు. భౌతిక కాయాన్ని జూబ్లీహిల్స్ రోడ్డు నెం.10లోని స్వగృహంలో ఉంచుతున్నామని ఎపిఎన్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి రాపోలు దత్తాత్రి తెలిపారు. లయన్ శ్రీరామ్ దత్తి నిర్మాతగా విజయ్ కుమార్ సమర్పించిన 'ఓ తండ్రి తీర్పు' సినిమా ఫస్ట్ కాపీ సిద్ధమైంది. ఈ సినిమాలో ఆయన ఒక ప్రధాన మైన పాత్ర కూడా చేశారు. కానీ విడుదల కాలేదు. విజయ్ కుమార్ మృతికి సినీ, టీవీ రచయిత రాజేంద్రరాజు కాంచనపల్లి, ఎపిఎన్ ఫౌండేషన్ ఛైర్మన్ లయన్ శ్రీరామ్‌దత్తి తీవ్ర సంతాపం తెలిపారు.

## 'భీష్మ' మ్యాజిక్ రాబిన్‌హుడ్'తో పునరావృతం



నితిన్ హీరోగా వెంకీ కుడుముల దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు నవీన్ యెర్నేని, వై రవిశంకర్ హై బడ్జెట్ తో నిర్మిస్తున్న చిత్రం రాబిన్‌హుడ్. ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ మూవీ డిసెంబర్ 25న గ్రాండ్ రిలీజ్‌కు రెడీ అవుతుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటైన విలేకరుల సమావేశంలో హీరో నితిన్ మాట్లాడుతూ "నేను, వెంకీ కలిసి చేస్తున్న సెకండ్ ఫిల్మ్ రాబిన్‌హుడ్. 'భీష్మ' మ్యాజిక్ ఈ సినిమాతో మళ్లీ పునరావృతం అవుతుందని భావిస్తున్నాను. శ్రీలీలతో కూడా ఇది నా సెకండ్ ఫిల్మ్. ఈ సినిమా నుంచి వచ్చిన టీజర్, సాంగ్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. డిసెంబర్ 25 నాడు రాబిన్‌హుడ్ నిర్మాతలు పెట్టిన డబ్బుని రెట్టింపుతో సహా మీనుంచి దోచుకొని వారికి ఇస్తాడు. గ్యారెంటీగా చెబుతున్నా. ఈ క్రిస్మస్ మాదే"అని అన్నారు. హీరోయిన్ శ్రీలీల మాట్లాడుతూ "రాబిన్‌హుడ్ నాకు చాలా స్పెషల్ ఫిలిం. నా పాత్ర పరంగా, నటన పరంగా చాలా విభిన్నంగా ఉండే సినిమా ఇది"అని తెలిపారు. డైరెక్టర్ వెంకీ కుడుముల మాట్లాడుతూ "నన్ను ఎంతో బలంగా నమ్మి సపోర్ట్ చేసే నితిన్ అన్నకి థాంక్యూ. శ్రీలీలని ఇప్పటివరకు అందరూ డాన్సింగ్ క్వీన్ అన్నారు. ఈ సినిమా చూసిన తర్వాత యాక్టింగ్ క్వీన్ అని కూడా అంటారు"అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాతలు నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్, లిరిసిస్ట్ కేకే తదితరులు పాల్గొన్నారు.

## 'స్లమ్‌డాగ్ మిలియనీర్'.. సీక్వెల్



'స్లమ్‌డాగ్ మిలియనీర్'.. 2008లో విడుదలైన ఈ సినిమా 8 ఆస్కార్‌లను సొంతం చేసుకొని రికార్డు సృష్టించింది. ఇప్పుడు దీని సీక్వెల్‌కు సంబంధించిన వార్తలు బయటకు వచ్చాయి. ఇటీవల ప్రారంభించిన బ్రిడ్జ్ 7 అనే నిర్మాణసంస్థ ఈ సినిమా సీక్వెల్ హక్కులను సొంతం చేసుకున్నట్లు ది హాలీవుడ్ రిపోర్టర్ పేర్కొంది. దీని గురించి దర్శకుడు మాట్లాడుతూ.. 'కొన్ని కథలను ప్రేక్షకులు ఎప్పటికీ మర్చిపోరు. ఎన్ని సంవత్సరాలైనా అవి ఆసక్తిగానే ఉంటాయి. అలాంటి వాటిలో ఒకటి 'స్లమ్‌డాగ్ మిలియనీర్'. మంచి కథకు భాషాపరమైన హద్దులు ఉండవని ఈ చిత్రం నిరూపించింది' అన్నారు. ముంబయి మురికివాడల్లో నివసించే చిన్నారుల జీవనం, వారిలో ఉండే ప్రతిభను హృద్యంగా ఈ చిత్రంలో ఆవిష్కరించారు. అలాంటి వాతావరణంలో పెరిగిన ఓ బాలుడు తన తెలివితేటలతో కౌన్ బనేగా కరోడ్‌పతిలో రెండు కోట్లు ఎలా గెలుచుకున్నాడనేది దీని కథాంశం. డానీ బాయిల్ దర్శకత్వం వహించిన ఈ సినిమాపై ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సినీ ప్రముఖులు ప్రశంసలు కురిపించారు. 10 విభాగాల్లో ఆస్కార్ నామినేషన్లలో చోటు దక్కించుకోగా.. 8 విభాగాల్లో అవార్డును గెలుచుకుంది. నాలుగు గోల్డెన్ గ్లోబ్ పురస్కారాలను కైవసం చేసుకుంది.



# క్రీడలు



## హార్దిక్ పాండ్యా వీరబాదుడు

సయ్యద్ ముస్తాక్ ఆలీ ట్రోఫీ 2024లో హార్దిక్ పాండ్యా దూకుడు
కేవలం 20 బంతుల్లోనే హాఫ్ సెంచరీతో చెలరేగిన ఆల్‌రౌండర్
30 బంతుల్లో 4 ఫోర్లు, 7 సిక్సర్లతో 69 పరుగులు బాదిన పాండ్యా




సయ్యద్ ముస్తాక్ ఆలీ ట్రోఫీ 2024లో బరోడా టీమ్ వరుస విజయాలతో దూసుకెళ్తోంది. బుధవారం ఇండోర్ స్టేడియంలో తమిళనాడుతో జరిగిన మ్యాచ్‌లో మూడు వికెట్ల తేడాతో బరోడా గెలిచింది. 222 పరుగుల భారీ లక్ష్యాన్ని ఆఖరి బంతికి ఛేదించి థ్రిల్లింగ్ విక్టరీని నమోదు చేసింది.

ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా దూకుడు బ్యాటింగ్‌తో హాఫ్ సెంచరీ సాధించాడు. ఆరవ స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన పాండ్యా .. ప్రత్యర్థి బౌలర్లకు చెమటలు పట్టించాడు. కేవలం 20 బంతుల్లోనే హాఫ్ సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. మొత్తం 30 బంతుల్లో నాలుగు ఫోర్లు, ఏడు సిక్సర్లతో 69 పరుగులు బాదాడు.

హార్దిక్‌తో పాటు భాను పానియా 42 పరుగులతో రాణించాడు. దీంతో బరోడా టీమ్ ఏడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. బౌలర్లలో మెరివాలా మూడు వికెట్లు పడగొట్టగా, మహేశ్ పతియా, వినాంద్ రత్వా తలో వికెట్ తీశారు.

తమిళనాడు టీమ్ బౌలర్లలో స్పిన్నర్లు వరుణ్ చక్రవర్తి 3, సాయి కిశోర్ 3 వికెట్లు పడగొట్టారు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన తమిళనాడు నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 221 పరుగులు చేసింది. ఓపెనర్ నారాయణ్ జగదీశన్ హాఫ్ సెంచరీ (57), విజయ్ శంకర్ (42), షారూఖ్ ఖాన్ (39) పరుగులతో రాణించారు.

## ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్.. నెం.01 బౌలర్‌గా జస్ప్రీత్ బుమ్రా..
## జైస్వాల్‌కు కెరీర్ బెస్ట్ ర్యాంక్!

ఐసీసీ బుధవారం విడుదల చేసిన టెస్టు ర్యాంకింగ్స్‌లో భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా అగ్రస్థానంలో నిలిచాడు. పెర్త్ టెస్టులో 8 వికెట్లు తీసి భారత్‌కు 295 పరుగుల తేడాతో బంపర్ విక్టరీని అందించాడీ ఫాస్ట్ బౌలర్. ఈ అద్భుత ప్రదర్శన కారణంగానే బుమ్రా నెం.01 బౌలర్‌గా నిలిచాడు. కగిసో రబాడ, జోష్ హేజిల్‌వుడ్‌ను దాటేసి టాప్ ర్యాంక్‌కు దూసుకెళ్లాడు.

అటు టెస్టు బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో భారీ సెంచరీతో అలరించిన యశస్వి జైస్వాల్ కెరీర్ బెస్ట్ ర్యాంక్ సాధించాడు. మనోడు ఏకంగా రెండో స్థానం కైవసం చేసుకున్నాడు. పెర్త్ టెస్టులో 161 పరుగులు చేయడంతో జైస్వాల్ ర్యాంక్ మెరుగయింది. ప్రస్తుతం జైస్వాల్ 825 పాయింట్లతో రెండో ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు. నెం.01 బ్యాటర్ జో రూట్ 903 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు.

ఇక పెర్త్ మ్యాచ్‌లోనే సెంచరీ బాదిన భారత సీనియర్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్టు ర్యాంకింగ్స్‌లో 13వ స్థానానికి చేరుకున్నాడు. అటు టెస్టు ఆల్‌రౌండర్లలో రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్ వరుసగా ఒకటి, రెండు స్థానాల్లో ఉన్నారు. ఈ ఇద్దరూ పెర్త్ టెస్టులో బెంచ్‌కే పరిమితమైనా తమ ర్యాంకులను కోల్పోలేదు.

## 'నాడా' బ్యాన్ పై బజరంగ్ పూనియా సంచలన వ్యాఖ్యలు

బీజేపీలో చేరితే ఏ నిషేధమూ ఉండదన్న రెజ్లర్
ప్రభుత్వం తమను టార్గెట్ చేసిందని ఆరోపణ
తాను తలవంచబోనని, పోరాటం ఆపబోనని
స్పష్టం చేసిన పూనియా




ప్రముఖ రెజ్లర్, ఒలింపిక్ పతక విజేత బజరంగ్ పూనియాపై నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ (నాడా) నాలుగేళ్ల పాటు బ్యాన్ విధించిన సంగతి తెలిసిందే. ఈ నిషేధంపై పూనియా తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వం తనతో పాటు మరికొందరు రెజ్లర్లను టార్గెట్ చేసి, అధికారుల ద్వారా వేధిస్తోందని సంచలన ఆరోపణలు చేశారు. తమ గొంతు నొక్కాలని తీవ్రంగా ప్రయత్నిస్తోంది కానీ తాను తలవంచబోనని స్పష్టం చేశారు. ఇప్పటికిప్పుడు బీజేపీలో చేరితే తనపై ఎలాంటి కేసులు, నిషేధాలు ఉండవని చెప్పారు.

వేధింపులకు గురైన మహిళలకు, అన్నదాతల పోరాటానికి మద్దతుగా నిలిచిన నాటి నుంచే ప్రభుత్వం తమను టార్గెట్ చేసిందన్నారు. డోప్ టెస్ట్ కోసం నమూనాలు ఇవ్వడానికి నిరాకరించారనే ఆరోపణలపై పూనియా సుదీర్ఘంగా వివరణ ఇచ్చారు. 2023 డిసెంబర్ లో డోప్ టెస్ట్ నమూనాల కోసం ఓ బృందం తన నివాసానికి వచ్చిందన్నారు. అయితే, వాళ్లు తీసుకువచ్చిన టెస్టింగ్ కిట్స్ అప్పటికే ఎక్స్ పైరీ అయిపోయాయని చెప్పారు.

ఈ విషయాన్ని ఆ రోజే తాను వీడియోలో చూపించానని, సోషల్ మీడియాలో పోస్ట్ చేశానని పూనియా వివరించారు. వచ్చిన వారి దగ్గర ఐడీ కార్డ్స్ లేవన్నారు. ఆ సమయంలో తాను ఓ పోటీలో ఉన్నానని గుర్తుచేశారు. నిబంధనల ప్రకారం ఓ టోర్నమెంట్ జరుగుతుండగా ఏ ఆటగాడి వద్దా నమూనాలు స్వీకరించడం కుదరదని, అదే విషయాన్ని వారికి చెప్పి తన మ్యాచ్ పూర్తయ్యాక వేరే కిట్స్ తీసుకుని రమ్మన్నానని పూనియా వివరించారు. నాడా తనపై విధించిన బ్యాన్ పై చట్టపరంగా పోరాడతానని, ఎవరికీ తలవంచబోనని బజరంగ్ పూనియా చెప్పారు.

## భారత జట్టు పాక్ రాకుంటే తర్వాత జరిగేదేంటో స్పష్టంగా చెప్పేసిన పీసీబీ

పాక్‌లో జరిగే ఐసీసీ టోర్నీల్లో భారత్ ఆడకపోవడం ఆమోదయోగ్యం కాదన్న పీసీబీ చీఫ్ నక్వీ
తాము భారత్‌లో పర్యటిస్తున్నప్పుడు మీరెందుకు రారని ప్రశ్న
భారత జట్టు పాక్ రాకుంటే తాము కూడా భారత్ రాబోమని తెగేసి చెప్పిన నక్వీ




చాంపియన్స్ ట్రోఫీ విషయంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ (పీసీబీ) చీఫ్ మోసిన్ నక్వీ భారత్‌పై మరోమారు విమర్శలు చేశారు. ఈ ఉదయం మీడియాతో మాట్లాడుతూ పాకిస్థాన్‌లో జరిగే ఐసీసీ టోర్నీల్లో భారత్ ఆడకపోవడం ఆమోదయోగ్యం కాదన్నారు. 2023 వన్డే ప్రపంచకప్ కోసం పాక్ జట్టు భారత్‌లో పర్యటించినప్పటికీ భారత్ మాత్రం నిరాకరించడం తగదన్నారు.

చాంపియన్స్ ట్రోఫీ గురించి మాట్లాడుతూ పాకిస్థాన్ క్రికెట్‌కు ఏది మంచిదైతే అదే చేస్తానని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఐసీసీ ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నామని, మొత్తం టోర్నీని పాక్‌లో నిర్వహించాలని కోరుకుంటున్నామని, ఈ విషయంలో పూర్తి స్పష్టతతో ఉన్నట్టు చెప్పారు. ఈ విషయాన్ని ఐసీసీతో స్పష్టంగా చెప్పామని, తర్వాత ఏం జరిగేది చెప్తామని పేర్కొన్నారు.

భారత జట్టు పాకిస్థాన్‌లో పర్యటించబోదన్న విషయంపై బీసీసీఐ నుంచి తమకు ఎలాంటి లిఖితపూర్వక సమాచారం లేదని వివరించారు. ఇండియా కనుక పాక్‌లో పర్యటించకుంటే.. పాకిస్థాన్ కూడా ఇండియాలో ఆడబోదని, ఈ విషయంలో చాలా స్పష్టంగా ఉన్నట్టు నక్వీ చెప్పుకొచ్చారు.

## ఛాంపియన్స్ ట్రోఫీ.. పాక్ నుంచి తరలిపోయే అవకాశం..
## ఈసారి బీసీసీఐ మాత్రం కారణం కాదు!

వచ్చే ఏడాది ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి పాకిస్థాన్ ఆతిథ్యం
ప్రస్తుతం మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ మద్ధతుదారుల ఆందోళనలతో అట్టుడుకుతున్న ఇస్లామాబాద్
తాజాగా ఈ నిరసనల కారణంగా శ్రీలంక-ఏ జట్టు పాక్ నుంచి తిరుగుముఖం
ఇప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీలో పాల్గొనే దేశాలు కూడా పాక్‌కు వెళ్లేందుకు విముఖత
దాంతో పాకిస్థాన్ హైబ్రిడ్ మోడల్‌ను అంగీకరించే అవకాశం అంటూ కథనాలు




వచ్చే ఏడాది ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వనున్న విషయం తెలిసిందే. అయితే, బీసీసీఐ భారత జట్టును ఆ దేశానికి పంపించబోమని తేల్చి చెప్పేసింది. కానీ, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) మాత్రం టీమిండియా పాక్‌కు రావాల్సిందేనని పట్టుబడుతోంది. మరోవైపు భారత్ ఐసీసీ వద్ద హైబ్రిడ్ మోడల్ ప్రతిపాదనను తీసుకువచ్చింది. దాంతో ఐసీసీ కూడా ఇదే విషయాన్ని పీసీబీ వద్ద ప్రతిపాదించింది. కానీ, దీనిపై పాక్ మౌనం వహిస్తోంది. దాంతో ఐసీసీ శుక్రవారం (29న) ఈ విషయమై పీసీబీ, బీసీసీఐలతో వర్చువల్‌గా భేటీ కావాలని నిర్ణయించింది.

ఇదిలాఉండగా.. ఇప్పుడు మరో కారణం చేత పాక్ నుంచి పూర్తిగా ఛాంపియన్స్ ట్రోఫీ తరలిపోయే ప్రమాదం ఏర్పడింది. ఆ దేశంలో తాజా రాజకీయ అశాంతి కారణంగా 2025 ఛాంపియన్స్ ట్రోఫీని పూర్తిగా ఆ దేశం నుంచి తరలించే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ను జైలు నుంచి విడుదల చేయాలని ఆయన పార్టీ మద్దతుదారులు గత కొన్నిరోజులుగా భారీ ఎత్తున నిరసనలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇమ్రాన్ ఖాన్ మద్దతుదారులు పెద్ద సంఖ్యలో ఇస్లామాబాద్‌ను ముట్టడించడంతో పాకిస్థాన్ రాజధాని ప్రస్తుతం లాక్‌డౌన్ పరిస్థితులను ఎదుర్కుంటోంది.

ఈ ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో ఇటీవల ఐదుగురు సెక్యూరిటీ సిబ్బంది మృతిచెందారు. ప్రస్తుతం ఈ నిరసనల కారణంగా పాక్ అట్టుడుకిపోతోంది. ఈ నేపథ్యంలోనే శ్రీలంక-ఏ జట్టు అర్ధాంతరంగా తమ పర్యటనను ముగించుకుని పాక్ నుంచి వెళ్లిపోయింది. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్‌ను నిర్ణయించే అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) వర్చువల్ సమావేశానికి ఒక రోజు ముందు ఈ పరిణామం చోటు చేసుకోవడం గమనార్హం.

దాంతో శ్రీలంక బాటలోనే ఛాంపియన్స్ ట్రోఫీలో పాల్గొనే మరికొన్నిదేశాలు భద్రతాపరమైన ఆందోళనలను వ్యక్తం చేయడంతో ఈవెంట్‌ను పాకిస్థాన్ నుంచి తరలించే అవకాశం కనిపిస్తోంది. ఈ ఒత్తిడిలో ట్రోఫీని పీసీబీ హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించడానికి అంగీకరించే అవకాశం ఉందని ఐఏఎన్ఎస్ పేర్కొంది.

# గురుకుల పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వాహణ అధికారి





**మెదక్ తూప్రాన్ ప్రాజబలం న్యూస్ :**-మెదక్ జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (%జజుూ%) మెదక్, తూప్రాన్ పట్టణంలో ఉన్న వెల్దుర్తి మరియు నర్సాపూర్ మండలాల్లోని మహాత్మా జ్యోతిబాఫూలే రెసిడెన్షియల్ పాఠశాలలను అధికారికంగా సందర్శించారు.పాఠశాలల పనితీరును క్షుణ్ణంగా అంచనా వేయడం మరియు విద్యార్థి సంక్షేమం,విద్యా నాణ్యత మరియు కార్యాచరణ సామర్థ్యం వంటి కీలక అంశాలలో నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూడడం ఈ పర్యటన యొక్క ప్రాథమిక ఉద్దేశ్యమని ఒక ప్రకటనలో తెలిపారు.సీఈవో మాట్లాడుతూ విద్యార్థులలో ఆరోగ్య మరియు పరిశుభ్రత యొక్క ఉన్నత ప్రమాణాలను నిర్వహించడంపై గట్టిగా నొక్కిచెప్పారు.శారీరక మరియు మానసిక వికాసాన్ని పెంపొందించడంలో సరైన పోషకాహారం యొక్క కీలక పాత్రను గుర్తించి, విద్యార్థులకు పౌష్టికాహార మరియు పరిశుభ్రమైన భోజనాన్ని అందించడానికి ప్రాధాన్యతనివ్వాలని ఆయన పాఠశాల పరిపాలనకు ఆదేశాలు జారీ చేశారు.విద్యార్థులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాల్సిన అవసరాన్ని కూడా నొక్కిచెప్పారు.అలాగే అనారోగ్యాల నుండి విద్యార్థులను రక్షించడానికి నివారణ ఆరోగ్య చర్యలను అమలు చేయాలని పాఠశాలల నిర్వాహకులను ఆదేశించారు.అత్యవసర పరిస్థితుల్లో వేగంగా మరియు సమర్థవంతమైన వైద్య సహాయం అందించాలని, విద్యార్థులందరి శ్రేయస్సును నిర్ధారించాలని ఆయన తెలిపారు.పాఠశాలల్లో నియమాలు మరియు నిబంధనలను ఖచ్చితంగా పాటించడం యొక్క ప్రాముఖ్యతను, విద్యార్థుల భద్రత, క్రమశిక్షణ, సమగ్రాభివృద్ధికి ఈ మార్గదర్శకాలు అవసరమని ఆయన వివరించారు.అంకిత భావంతో, వృత్తి నైపుణ్యంతో తమ బాధ్యతలను నిర్వర్తించాలని ఉపాధ్యాయ సిబ్బందికి నిర్దిష్టమైన సూచనలను కూడా అందించారు.నాణ్యమైన విద్యను అందించడంతోపాటు విద్యార్థుల్లో అకడమిక్ ఎక్సలెన్స్‌తో పాటు మొత్తం వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించే వాతావరణాన్ని పెంపొందించడంపై దృష్టి సారించాలని సిఇఒ ఉపాధ్యాయులకు సూచించారు.ఈ సూచనలతో పాటు, రెసిడెన్షియల్ పాఠశాలల మొత్తం పనితీరును మెరుగుపరచడానికి ఉద్దేశించిన ఆచరణాత్మక సూచనలను పంచుకున్నారు.వారు ఎదుర్కొనే ఏవైనా సవాళ్లను చురుగ్గా ఎదుర్కోవాలని మరియు విద్యార్థులు రాణించటానికి మద్దతు మరియు ప్రేరణనిచ్చే అభ్యాస వాతావరణాన్ని సృష్టించేందుకు ఒక బృందంగా సమర్థవంతంగా సహకరించాలని సిబ్బందిని ఆయన ప్రోత్సహించారు.ఈ పర్యటన విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి మరియు విద్యా సంస్థల సమర్థవంతమైన పాలనకు జిల్లా యంత్రాంగం యొక్క అంకితభావాన్ని నొక్కి చెప్పారు.ఈ రెసిడెన్షియల్ పాఠశాలలను యువ మనస్సులు అభివృద్ధి చెందడానికి మరియు బాధ్యతా యుతమైన మరియు సమర్థులైన వ్యక్తులుగా ఎదగగల పెంపకం ప్రదేశాలుగా మార్చడానికి వారి అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలోమండల పరిషత్ అభివృద్ధి అధికారి(ఎంపీడీఓ), మండల విద్యాశాఖాధికారి(ఎంఈవో) తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ మీద ప్రధాని మోడీకి ప్రేమ ఉంటే బిజెపి జాతీయ పార్టీ అధ్యక్షునిగా నియమించాలి

మందకృష్ణ మాదిగ నోరు అదుపులో పెట్టుకో గద్దం వివేక్ వెంకటస్వామి పైన దుష్ప్రచారం చేస్తే నాలుక గుంజి కోస్తాం

హలో మాల చలో హైదరాబాద్ మలాల సింహ గర్జన మహాసభ ను విజయవంతం చేద్దాం

డాక్టర్ పసుల రాంమూర్తి జాతీయ అధ్యక్షుడు మాల మహానాడు ఆఫ్ ఇండియా





**జమ్మికుంట ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 28** మాల మహానాడు ఆఫ్ ఇండియా కరీంనగర్ జిల్లాముఖ్య నాయకుల జమ్మికుంట పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో జాతీయ కార్యదర్శి మాదాస్ మహేందర్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశనికి ముఖ్య అతిథిగా డాక్టర్ పసుల రాం మూర్తి హాజరు అయ్యి ఎస్సీ వర్గీకరణను రాజ్యాంగ విరుద్ధంగా సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం భావ్యం కాదు అన్నారు వర్గీకరణ మనువాదుల కుట్ర రిజర్వేషన్లను తొలగించే కుట్ర దగా చేస్తుంది అని మండిపడ్డారు మందకృష్ణ మాదిగను పావుగ వాడుకుని దళితుల మధ్య చిచ్చు 30 సంవత్సరాల నుండి అగ్రవర్ణ రాజకీయ పార్టీలు కుట్ర పన్నుతున్నాయన్నారు మందకృష్ణ మాదిగ మీద ప్రధాని మోడీకి ప్రేమ ఉంటే జాతీయ అధ్యక్షునిగా నియమించాలని డిమాండ్ చేశారు. మందకృష్ణ మాదిగ మాలలను కించపరచడం పై అంబేద్కను డా" వివేక్ వెంకటస్వామి పై చులకన హేళన అవమాన పరుచడం చేస్తే నాలుక బయటకి లాగి కోస్తామని హెచ్చరించారు కాంగ్రెస్ పార్టీని మాలలు మొదటి నుండి సపోర్ట్ చేశారు దానికి బదులు గా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు దంజీవయ్య ను ముఖ్యమంత్రిని కాంగ్రెస్ పార్టీ జతీయ అధ్యక్షులుగా ఖర్గే కు అవకాశం ఇచ్చారు .అన్నారు మందకృష్ణకు మాదిగలకు బీజేపీ పార్టీకి ప్రేమ ఉంటే లక్ష కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేసుకోమని అన్నారు. మాలలు అంబేద్కర్ వాదాన్ని రాజ్యాంగాన్ని బ్రతికించుకోవడానికి అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు అగ్రవర్ణ రాజకీయ పార్టీలు మాలల జనాభా తక్కువ ఉందని దుష్ప్రచారం చేయడం భావ్యం కాదు అన్నారు మందకృష్ణ మాదిగ చెప్పేది అన్నీ అబద్ధాలే అన్నారు మాలల పై ఏడ్వడం కంటే 15% నుండి 30 శాతంకు పెరిగినము 30 శాతం రిజర్వేషన్ కోసం పోరాడుదాము అని కోరుతున్నామన్నారు మనువాద బిజెపి పార్టీ మనువాద కుట్రను వీడనాడి రాజ్యాంగాన్ని గౌరవించాలని అన్నారు ప్రధాని మోడీ ప్రమాణ స్వీకారం చేసినప్పుడు రాజ్యాంగం మీద ప్రమాణం చేశాడు ఆ ప్రకారం పరిపాలన ఉండాలన్నారు రాష్టం లోని గ్రామాల పట్టణాల నుండి మాలలు ప్రజలు మహిళలు యువకులు, విద్యార్థులు ఉపకులాలు అధిక సంఖ్యలో హాజరు అయ్యి విజయవంతం చేయాలని డాక్టర్ పసుల రాంమూర్తి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మేదరి నరేందర్, జిల్లా కార్యదర్శి భోగం చిరంజీవి, కాశమల్లే రమేష్, బిట్ల మోహన్ మండల అధ్యక్షులు ,భోగం నరసయ్య, బిట్ల చంద్రమౌళి, భోగం రాజు చిన్న,బొగం రాజు పోతుల కిషోర్, తోకల పవన్, రౌతు విగ్నేష్, రౌతు సన్నీ, పోతుల రాజేష్, కట్ట రాజేందర్ ,గొల్ల సంపత్ ,పోతుల దిలీప్ తాడెం మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ మీద ప్రధాని మోడీకి ప్రేమ ఉంటే బిజెపి జాతీయ పార్టీ అధ్యక్షునిగా నియమించాలి

మందకృష్ణ మాదిగ నోరు అదుపులో పెట్టుకో గద్దం వివేక్ వెంకటస్వామి పైన దుష్ప్రచారం చేస్తే నాలుక గుంజి కోస్తాం

హలో మాల చలో హైదరాబాద్ మలాల సింహ గర్జన మహాసభ ను విజయవంతం చేద్దాం

..డాక్టర్ పసుల రాంమూర్తి జాతీయ అధ్యక్షుడు మాల మహానాడు ఆఫ్ ఇండియా



**జమ్మికుంట ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 28** మాల మహానాడు ఆఫ్ ఇండియా కరీంనగర్ జిల్లాముఖ్య నాయకుల జమ్మికుంట పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో జాతీయ కార్యదర్శి మాదాస్ మహేందర్ అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశనికి ముఖ్య అతిథిగా డాక్టర్ పసుల రాం మూర్తి హాజరు అయ్యి ఎస్సీ వర్గీకరణను రాజ్యాంగ విరుద్ధంగా సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం భావ్యం కాదు అన్నారు వర్గీకరణ మనువాదుల కుట్ర రిజర్వేషన్లను తొలగించే కుట్ర దగా చేస్తుంది అని మండిపడ్డారు మందకృష్ణ మాదిగను పావుగ వాడుకుని దళితుల మధ్య చిచ్చు 30 సంవత్సరాల నుండి అగ్రవర్ణ రాజకీయ పార్టీలు కుట్ర పన్నుతున్నాయన్నారు మందకృష్ణ మాదిగ మీద ప్రధాని మోడీకి ప్రేమ ఉంటే జాతీయ అధ్యక్షునిగా నియమించాలని డిమాండ్ చేశారు. మందకృష్ణ మాదిగ మాలలను కించపరచడం పై అంబేద్కను డా" వివేక్ వెంకటస్వామి పై చులకన హేళన అవమాన పరుచడం చేస్తే నాలుక బయటకి లాగి కోస్తామని హెచ్చరించారు కాంగ్రెస్ పార్టీని మాలలు మొదటి నుండి సపోర్ట్ చేశారు దానికి బదులు గా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు దంజీవయ్య ను ముఖ్యమంత్రిని కాంగ్రెస్ పార్టీ జతీయ అధ్యక్షులుగా ఖర్గే కు అవకాశం ఇచ్చారు .అన్నారు మందకృష్ణకు మాదిగలకు బీజేపీ పార్టీకి ప్రేమ ఉంటే లక్ష కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేసుకోమని అన్నారు. మాలలు అంబేద్కర్ వాదాన్ని రాజ్యాంగాన్ని బ్రతికించుకోవడానికి అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు అగ్రవర్ణ రాజకీయ పార్టీలు మాలల జనాభా తక్కువ ఉందని దుష్ప్రచారం చేయడం భావ్యం కాదు అన్నారు మందకృష్ణ మాదిగ చెప్పేది అన్నీ అబద్ధాలే అన్నారు మాలల పై ఏడ్వడం కంటే 15% నుండి 30 శాతంకు పెరిగినము 30 శాతం రిజర్వేషన్ కోసం పోరాడుదాము అని కోరుతున్నామన్నారు మనువాద బిజెపి పార్టీ మనువాద కుట్రను వీడనాడి రాజ్యాంగాన్ని గౌరవించాలని అన్నారు ప్రధాని మోడీ ప్రమాణ స్వీకారం చేసినప్పుడు రాజ్యాంగం మీద ప్రమాణం చేశాడు ఆ ప్రకారం పరిపాలన ఉండాలన్నారు రాష్టం లోని గ్రామాల పట్టణాల నుండి మాలలు ప్రజలు మహిళలు యువకులు, విద్యార్థులు ఉపకులాలు అధిక సంఖ్యలో హాజరు అయ్యి విజయవంతం చేయాలని డాక్టర్ పసుల రాంమూర్తి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మేదరి నరేందర్, జిల్లా కార్యదర్శి భోగం చిరంజీవి, కాశమల్లే రమేష్, బిట్ల మోహన్ మండల అధ్యక్షులు ,భోగం నరసయ్య, బిట్ల చంద్రమౌళి, భోగం రాజు చిన్న,బొగం రాజు పోతుల కిషోర్, తోకల పవన్, రౌతు విగ్నేష్, రౌతు సన్నీ, పోతుల రాజేష్, కట్ట రాజేందర్ ,గొల్ల సంపత్ ,పోతుల దిలీప్ తాడెం మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పాలనలో ప్రజా సమస్యలు పట్టించుకోని పాలకులు కేఎల్ఆర్



మహేశ్వరం గత బీఆర్ఎస్ హయాంలో భూ సమస్యలే కాకుండా ప్రజా సమస్యలు పరిష్కరించడంలో దశాబ్దకాలం విఫలమయ్యారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జెన్నాయిగూడ రైతు సమస్యలపై రచ్చబండ నిర్వహించిన కేఎల్ఆర్ కు ఓ నిరుపేద తన గోడు వెళ్లబోసుకున్నాడు. గాడగుట్టి సత్యనారాయణ అనే రైతు పేరు ప్రభుత్వ ఉద్యోగిగా నమోదు అయింది. దీంతో పెన్షన్ నిలిచిపోయింది. గత పాలకులు, అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేదని వాపోయారు.దీంతో స్పందించిన లక్ష్మారెడ్డి... వెంటనే అధికారులతో మాట్లాడి పెన్షన్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ రికార్డుల్లో నమోదైన ఉద్యోగి స్థానంలో ఫించన్ లబ్ధిదారుడిగా పేరు నమోదు చేయించాలని సిబ్బందిని ఆదేశించారు....

## తొర్రురు ఆర్టీసీ మేనేజర్ పై అయ్యప్ప స్వాములు ఆగ్రహం

మహబూబాబాద్ తొర్రూరు ఆర్టీసీ డిఎ మేనేజర్ పై అయ్యప్ప దీక్షాధారులు మండిపడ్డారు. అయ్యప్ప మాలవేసుకున్న డ్రైవర్లకు బ్రీత్ అనలైజర్ టెస్ట్ జరపడం వివాదంమయింది. అయ్యప్ప స్వాములకు ఎందుకు చేస్తున్నారని అడిగినందుకు ఆర్టీసీ డిపో మేనేజర్ దురుసుగా ప్రవర్తించాడని ఆరోపించారు. టెస్ట్ చేసి తిరుతాం అంటూ విజిలెన్స్ కానిస్టేబుల్ తేగేసి చెప్పాడు. ఆర్టీసీ సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అయ్యప్ప స్వాములు అందోళనకు దిగారు.
హిందూవుల మనోభావాలు దెబ్బతిస్తున్న ఆర్టీసీ సిబ్బందిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారుఏ.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

రంగారెడ్డి మైలర్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని దుర్గ కన్వెన్షన్ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. గురువారం తెల్లవారుజామున దుర్గ కన్వెన్షన్ వద్ద వాటర్ డ్రైన్ బాక్స్ నిర్మాణం కోసం రెడీమిక్స్ లారీ రోడ్డు పక్కన ఆపి సిమెంట్ వేస్తున్న సమయంలో వెనకాల నుండి అతివేగంగా వచ్చిన ఆల్టో కారు రెడీమిక్స్ లారీని బలంగా ఢీ కొట్టింది... ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులకు సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడ్డ సోను,అర్జున్ అనే ఇద్దరు వ్యక్తులను ఆసుపత్రికి తరలించారు. మద్యం మత్తులో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు... కారులో మద్యం బాటిళ్లు లభ్యమయ్యాయి.

# ఇంద్రేశం బీసీ గురుకుల బాలికల పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.

పాఠశాలలో అవసరమైన మరమ్మతులు వెంటనే చెప్పటాలని ఆదేశం.

ప్రభుత్వ ఆదేశాలతో జిల్లాలోని అన్ని పాఠశాలల్లో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడి

సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో మెరుగైన వసతుల కల్పనకు కృషి

......జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి









సంగారెడ్డి నవంబర్ 28 ప్రజ బలం ప్రతినిధి: పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఇంద్రేశం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న బిసి బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో కిచెన్ షెడ్డు డైనింగ్ హాలు, స్టోర్ రూమ్, మూత్రశాలలు, మరుగుదొడ్లను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని కలెక్టర్ అధికారుల ఆదేశించారు. మరుగుదొడ్ల కిటికీలు డోర్ లకు అవసరమైన మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని కలెక్టర్ పాఠశాల ప్రిన్సిపల్ ఆదేశించారు. భవనం యజమానితో మాట్లాడి పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలన్నారు. జిల్లాలోని అన్ని కస్తూరిబా పాఠశాలలో సంక్షేమ వసతి గృహాలు సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు తాసిల్దారులు ఎంఈవోలు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకత నిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనమందేల చూడడంతో పాటు పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగు కోసం చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. అధికారులు వారి స్థాయిలో జరిగే మరమత్తు పనులను ఆయా భవనాల యజమానులతో మాట్లాడి వెంటనే చేపట్టాలని ఆదేశించినట్లు తెలిపారు. విద్యార్థులకు మేలు ప్రకారం నాణ్యమైన భోజనం అందాల చూడాలని ఎక్స్పైరీ డేట్ దాటిన వస్తువులు వాడకూడదు అని సూచించారు. వసతి గృహాలకు గురుకుల పాఠశాలలకు సరఫరా చేసే బియ్యం నాణ్యతతో ఉండేలా పౌరసరఫరాల శాఖ అధికారులను ఆదేశించామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి సి ఒ కిరణ్ కుమార్, తహసిల్దార్ రాంబాబు, వసతి గృహ అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో మోడల్ విద్యార్థుల ప్రతిభ



ప్రజాబలం మందమర్రి మండలం రిపోర్టర్ నవంబర్ 28 మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జెడ్.పి.ఎస్.ఎస్ బాయ్స్ హైస్కూల్ లో గురువారం జరిగిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో మందమర్రి తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్న ముగ్గురు విద్యార్థులు యు. సహస్ర, (10 వ తరగతి ) ఎన్. సహస్ర, (9 వ తరగతి) ఏ. శౌర్య తేజ ( 8వ తరగతి ) రాష్ట్ర స్థాయి టాలెంట్ టెస్ట్ కు సెలెక్ట్ అయ్యారని ప్రిన్సిపాల్ సారా తస్నీమ్ తెలిపారు, ఈ పోటీలో విజయం సాధించిన విద్యార్థులకు, సహకరించిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

## వీరభద్ర ఆలయంలో దర్శించుకున్న మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్...



ప్రజాబలం కొల్చారం మండలం నవంబర్ 28మండల కేంద్రమైన కొల్చారంలో స్థానిక వీరభద్ర ఆలయంలో శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామికి గురువారం నాడు మెదక్ మున్సిపల్ చైర్మన్ తోడుపునూరు చంద్రపాల్ ఆధ్వర్యంలో ఆలయ పూజారి మహేష్ కుమార్ మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరభద్రాలయం మహిమ గల ఆలయం అని కొలిచిన భక్తులకు కోరిన కోరికలు తీరుతాయని అన్నారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారంగా లక్ష రూపాయలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆలయ కమిటీ సభ్యులు మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉమా రాజా గౌడ్,బిఆర్ఎస్ నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్, కండక్టర్ సంగమేశ్వర్, రేగళ్ల ఆనంద్, ఎండుగుల కృష్ణ, జటబోయిన శ్రీశైలం, కమ్మరి దశరథ్, ముత్యం శ్రీనివాస్, ఆరుగొండ అశోక్, విశ్రాంత ఉపాధ్యాయులు ర్యాగాళ్ల వీరయ్య, ప్రేమ్ కుమార్ జూలకంటి సంగమేశ్వర్, భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల సొంతింటి కలను సాకారం చేయండి

## -సింగరేణి కార్మికులకు ఇన్కమ్ టాక్స్ ను మాఫీ చేయండి



ప్రజాబలం మందమర్రి మండల రిపోర్టర్ నవంబర్ 28 : సింగరేణి కార్మికులకు సొంతింటి నిర్మాణాన్ని సహకారం చేయాలని అలాగే సింగరేణి కార్మికులకు ఆర్థిక భారమైన ఇన్కమ్ టాక్స్ ను మాఫీ చేయాలని కోరుతూ గురువారం రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ సారథ్యంలో రాష్ట్ర ఐ.టి మరియు పరిశ్రమల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుని, రెవెన్యూ, గృహ నిర్మాణం మరియు పౌర సరఫరాల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి కోరారు. 30,40 ఏళ్లు సింగరేణికి తమ అమూల్యమైన సేవలను గుర్తించి రిటైర్డ్ అవుతున్న సింగరేణి ఉద్యోగికి కనీసం ఉండడానికి సొంత ఇల్లు కూడా ఉండడం లేదని తన రక్తాన్ని చెమటగా మార్చి మన దేశానికి, రాష్ట్రానికి వెలుగునిస్తున్న సింగరేణి కార్మికుడికి వృద్ధాప్యంలో సొంత ఇల్లు లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, రిటైర్మెంట్ అయిన తర్వాత వచ్చిన డబ్బులు వారి పిల్లల పెళ్లిళ్లకే సరిపోతున్నాయని రాష్ట్ర ప్రజల కోసం ఎన్నో ఉన్నతమైన పథకాలను తీసుకువచ్చి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్న రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కార్మికుల ఇంటి కళను కూడా నిజం చేసి వారి జీవితాల్లో కూడా వెలుగులు నింపాలన్నారు. అంతేకాకుండా తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రకృతి విరుద్ధంగా పనిచేస్తూ దేశానికి సేవ చేస్తున్న సింగరేణి కార్మికుల సంవత్సర



కాలం పనిచేస్తే అందులో కనీసం 3 నెలల జీతం ఇన్కమ్ టాక్స్ రూపంలో కొల్పోవలసివస్తున్నదని, కొలిండియాలో మాదిరిగా కనీసం పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ మాఫీ చేయాలని కోరారు. గత 10 సంవత్సరాల్లో మెడికల్ అన్ఫిట్ల పేరిట బి.అర్.ఎస్ ప్రభుత్వం వారి అనుబంధ టి.బి.జి. కె.ఎస్ లు కార్మికుల రక్తం తాగారని, కాంగ్రెస్ ప్రభుత్వం పై కార్మికులకు పూర్తి నమ్మకం ఉన్నదని మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకోవలంటే 2 సంవత్సరాల మిగులు సర్వీస్ ఉండాలనే నిబంధన ఎత్తివేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యుత్ ఉత్పత్తిలో దూసుకుపోతున్న సింగరేణికి ఒడిశాలోని నైనిలో కూడా 800 మెగావాట్ల సామర్థ్యం గల 3 సూపర్ సోనిక్ పవర్ ప్లాంట్లను కేటాయించాలని కోరారు.

## సెయింట్ జార్జెస్ స్కూలు 190 వ వార్షికోత్సవ వేడుకలు

హైదరాబాద్ హైదరాబాద్ లో నిజాం కాలంలో ప్రారంభించిన అతి పురాతనమైన సెయింట్ జార్జెస్ గ్రామర్ స్కూల్స్ 190 సంవత్సరాల వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆ విద్యా సంస్థల స్పెషల్ ఆఫీసర్ ఆర్.సత్యానందం తెలిపారు. అబిడ్స్ లోని సెయింట్ జార్జెసెస్ గ్రామర్ స్కూల్స్ ఆవరణలో పాఠశాలల ప్రిన్సిపల్స్ రుత్ లజ్వంతితో కలిసి మాట్లాడారు. 1834లో ది హైదరాబాద్ రెసిడెన్షియల్ స్కూల్ పేరిట కేవలం ఐదు మంది విద్యార్థులతో ప్రారంభమైన తమ పాఠశాలలు నేడు 4300 మంది విద్యార్థులతో కొనసాగుతుందన్నారు. అంచెలంచెలుగా నిజాం కాలం నాటి నుండి నేటి వరకు విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తూ క్రీడలు, సాంస్కృతిక, సామాజిక ఇతర రంగాల్లో రాణించే విధంగా పాఠశాలల యాజమాన్యం నిరంతరం కృషి చేస్తుందన్నారు. బాలురలతో పాటు బాలికలను కూడా ఎన్.సి.సి , ఇతర ప్రతి రంగంలో ప్రావీణ్యం చెందే విధంగా వారి అభిరుచులకు అనుగుణంగా పాటుపడుతున్నామన్నారు. 190 సంవత్సరాల వేడుకలను ఈ నెల 29వ తేదీన పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పాఠశాలల విద్యార్థలతో పాటు పూర్వ విద్యార్థులు సైతం ఈ వేడుకల్లో పాల్గొంటారని ఆయన వివరించారు. సెయింట్ జార్జెస్ గ్రామర్ స్కూల్ లో విద్యను అభ్యసించిన విద్యార్థులు తెలంగాణ ఆంధ్ర రాష్ట్టాలతో కాక ప్రపంచ వ్యాప్తంగా పలు రంగాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని వెల్లడించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు అరుణ బహుగుణ, జేడీ చక్రవర్తి లాంటి ప్రముఖులతో పాటు ఎంతో మంది రాజకీయ, ఇతర రంగాల్లో ప్రముఖంగా కొనసాగుతుండడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు.

## మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో జ్యోతిరావ్‌పూలేకు ఘననివాళి



మెదక్ ప్రజాబలం ప్రతినిధి:గురువారంనాడు జ్యోతి రావు వర్ధంతి సందర్బంగా మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో బ్లాక్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పూలె చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.

ఈ సందర్బంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫిజ్ మొల్సాబ్ మాట్లాడుతూ జ్యోతి రావు పూలె బడుగు బలహీన వర్గాల అభ్యునతి కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన మహనీయుధాని, సామజిక సంస్కార్త, మహిళ విద్యభివృద్ధి కి మార్గ దర్శిగా నిలిచిన నిత్య స్పూర్తి అని కొనియాడారు, ఆ మహనీయుడి ఆశయాలు లను కోన సాగించాలని కోరారు, ఈ కార్యక్రమం లొ మాజీ కౌన్సిలర్ లు మంగ మోహన్ గౌడ్, మేకల రవి మాజీ సర్పంచ్ శ్రీకాంత్ దేవులా నాయక్ ముజీబ్ గాడి రమేష్ నాని తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు

### నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి



తార్నాక ప్రజాబలం ప్రతినిధి: హైదరాబాద్, 28,నవంబర్: మహాత్మా జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి పురస్కరించుకుని, గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి మరియు టిటియుసి రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి , డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా శ్రద్ధాంజలి అర్పించారు.

ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు, ఆయన చూపించిన మార్గదర్శకత, ముఖ్యంగా విద్య, సామాజిక సమానత్వం, మరియు దళిత, పేద, మహిళల హక్కుల పరిరక్షణలో చేసిన విప్లవాత్మక కృషి గురించి అలాగే మహాత్మా పూలే ఆశయాలను కొనసాగించడం మనందరి బాధ్యత. సమాజంలో సామాజిక సమానత్వం మరియు అణగారిన వర్గాల అభివృద్ధికి మనం కృషి చేయాలి" అని తెలిపారు.

## పూలే జీవితం నేటికీ సమాజ స్ఫూర్తికి ఆదర్శం

### డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి: సమాజం పటిష్టంగా ఉండాలంటే ప్రతి వ్యక్తికి విద్య అనేది ప్రాథమిక హక్కుగా ఉండాలని పోరాడిన సమసమాజ దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని తెలంగాణ బీసీ కమిషన్ పూర్వ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు అన్నారు.

సమాజంలో అసమానతలను భరించడం కాదు వాటిని ఎదురించి నిర్మూలించాలని పోరుబాట పట్టాలని బోధించిన సామాజిక పరివర్తకుడు మహాత్మా పూలే అని వకుళాభరణం పేర్కొన్నారు.

గురువారం నాడు 135వ మహాత్మా పూలే 135వ వర్ధంతి సందర్భంగా అంబర్పేట్ ఆలీ కేఫ్ చౌరస్తా వద్దగల మహాత్మా పూలే విగ్రహానికి పూలమాలవేసి ఆయన ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా అక్కడ జరిగిన సభలో మాట్లాడుతూ..

కుల వివక్షతను బహిరంగంగానే వ్యతిరేకించి దాని నిర్మూలనకు భారత సమాజంలో వెలుగులు ప్రసరించేలా చేసిన మహనీయుడు పూలే అని ఆయన అన్నారు.

స్త్రీ విద్య ద్వారా సమాజ అభివృద్ధికి బలమైన పునాది వేశారు అన్నారు.

సమాజంలో అన్యాయాలను ప్రశ్నించడమే కాదు నిర్మూలన కూడా ఆయన జీవితాంతం కృషి చేశారు అని అన్నారు.

కుల వివక్ష నుండి ప్రజలకు విముక్తి లభించాలని, సామాజిక అసమానతలను ఎప్పటికప్పుడు బహిరంగంగా ఎత్తిచూపారు ప్రజలను చైతన్యవంతులను చేశారు ఆయన కేవలం విమర్శలకు మాత్రమే పరిమితం కాకుండా వివక్ష నిర్మూలనకు నిర్మాణాత్మకమైన ప్రతిపాదనలను చేశారు.

పూలే సత్యశోధక సమాజ్ పీడిత వర్గాలకు గొంతుగా నిలబడింది ఆయన ఆశయాలు ప్రగతిశీల సమాజ నిర్మాణానికి కీలక అడుగులుగా పడ్డాయి.

సమాజ శ్రేయస్సు అంటే అందరికీ సమాన హక్కులు లభించాలని పూలే పోరాడారు అని అన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎస్సీ , ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు డిక్లరేషన్ల పేరిట ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకొని ఫలితాలు అందించినప్పుడే మహాత్మా పూలేకు ఘనమైన నివాళి అని డాక్టర్ వకుళాభరణం అభిప్రాయపడ్డారు.

## ఘనంగా జ్యోతిబాపూలే వర్ధంతి



కరీంనగర్ జిల్లా కోర్టు ఆవరణలో జ్యోతిబాపూలే వర్ధంతిని కాంగ్రెస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూలే చిత్రపటానికి డిసిసి లీగల్ సెల్ చైర్మన్ కల్లేపల్లి లక్ష్మయ్య పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిపిసిసి లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ భూక్య రజనీష్, డిసిసి లీగల్ సెల్ చైర్మన్ కల్లేపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ జ్యోతిబాపూలే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసాడన్నారు. 1873 సెప్టెంబరు 24న, ఫులే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ రూపిరెడ్డి దేవేందర్ రెడ్డి, జిల్లా కన్వీనర్లు కొత్తకొండ శంకర్, లింగంపల్లి శ్రీకాంత్, జాయింట్ కన్వీనర్ సృజన్, బొడ్డు రాజు, సీనియర్ న్యాయవాదులు బద్దం నరసింహారెడ్డి, వేల్పుల బాలకిషన్ రావు, రాచకొండ ప్రభాకర్, కొత్త ప్రకాష్, గౌతమ్, తదితరులు పాల్గొన్నారు

## బాల ప్రతిభ కళోత్సవ్ పోటీలను విజయవంతం చేయండి

### -పట్టణ ఎస్ఐ శివనీతి రాజశేఖర్



ప్రజాబలం మందమర్రి మండల రిపోర్టర్ నవంబర్ 28 మందమర్రి పట్టణంలోని సి ఇ ఆర్ క్లబ్ డిసెంబర్ 2 న నిర్వహించే బాల ప్రతిభ కళోత్సవ్ రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలను విజయవంతం చేయాలని మందమర్రి పట్టణ ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. గురువారం పోలీస్ స్టేషన్లో కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు. విద్యా ర్థులు, చిన్నారుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసేం దుకు ట్యాలెంట్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో పోటీలను కళాకారులు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమం నిర్వాకుడు సునాకర్ రాంబాబు మాట్లాడుతూ ఈ పోటీలలో క్లాసికల్ జానపదం సినిమా నృత్య పోటీలు ప్యాన్సీషో, సాంస్కృతిక పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ప్రోగ్రాం ఇంచార్జి ముడారపు శేఖర్,అకాడమీ సలహాదారులు గుడికందుల రమేష్ లు పాల్గొన్నారు.

## 3 రోజులలో వరిధాన్యంనగదు రైతులఖాతాలలో జమ

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 28 : ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నిబంధనల ప్రకారం వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 3 రోజులలోగా నగదు జమ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం కొంత మంది రైతులు తమ ఖాతాలలో నగదు జమ కావడంతో జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావుతో కలిసి జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రైతుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి వరిధాన్యం కొనుగోలు చేస్తుందని,సన్నరకం ధాన్యాన్ని మద్దతు ధరతో పాటు 500 రూపాయలు బోనస్ అదనంగా చెల్లిస్తుందని తెలిపారు.జిల్లాలోని జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన తవుటం రాయమల్లుకు సంబంధించి 38.80 క్వింటాళ్ళ సన్నబియ్యంకు గాను 2 వేల 320 రూపాయల మద్దతు ధరతో 90 వేల 16 రూపాయలతో పాటు 500 రూపాయల బోనస్ సొమ్ము 19 వేల 400 రూపాయలు, ఆకటుకూరి కార్తీన్రెడ్డికి సంబంధించి 101.20 క్వింటాళ్ళకు 2 లక్షల 34 వేల 784 రూపాయల మద్దతు ధరతో పాటు బోనస్ సొమ్ము 50 వేల 600 రూపాయలు, మాయా శ్రీనివాస్ కు సంబంధించి 44.80 క్వింటాళ్ళకు గాను 1 లక్షా 3 వేల 936 రూపాయలతో పాటు బోనస్ సొమ్ము 22 వేల 400 రూపాయలు,చందురాల జైపాల్రెడ్డికి సంబంధించి 83.20 క్వింటాళ్ళకు గాను 1 లక్షా 93 వేల 24 రూపాయల మద్దతు ధరతో పాటు బోనస్ సొమ్ము 41 వేల 600 రూపాయలు జమ కావడం జరిగిందని తెలిపారు.రైతులు మధ్య దళారీలను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి మద్దతు పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ, ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జ్ రమేష్,రైతులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉపాధి శాఖ ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి

### జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎ.రవికృష్ణ

ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 28 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మిమ్స్ డిగ్రీ కళాశాలలో జిల్లా ఉపాధి,శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మినీ జాబ్మేళా ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం జరిగిందని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎ.రవికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.గురువారం హెటెరో లాబ్స్ లిమిటెడ్-హైదరాబాద్ సంస్థలో పోస్టుల భర్తీ కొరకు నిర్వహించిన మినీ జాబ్ మేళా కార్యక్రమంలో 100 ఉద్యోగాల భర్తీ కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించగా 57 మంది అభ్యర్థులు హాజరయ్యారని,27 మంది అభ్యర్థులకు సంస్థ నందు పోస్టులకు ప్రాథమికంగా ఎంపిక చేయడం జరిగిందని, 4 మంది అభ్యర్థులు స్థానిక సోని జువెల్లర్స్ సంస్థలో ఎంపికయ్యారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీధర్ రావు,సంస్థ ప్రతినిధులు సమీర్, దుర్గాప్రసాద్,సోనీ జువెల్లర్స్ ప్రతినిధులు మనోహర్,జలీల్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో డ్రైవింగ్..డివైడర్ కు కారు ఢీ

రంగారెడ్డి రాజేంద్రనగర్ లోని మైలార్దేవ్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కారు బీభత్సం సృష్టించింది. మద్యం మత్తులో యువకుడు వీరంగం సృష్టించాడు అతివేగంగా వచ్చి డివైడర్ ఢీ కొట్టాడు. ఘటనలో కారు అద్దాలు ధ్వంసం అయ్యాయి. స్థానికులు సమాచారం మేరకు మైలార్ దేవ్ పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కారులోని మద్యం బాటిల్ స్వాధీనం చేసుకున్నారు.

### ఫర్నిచర్ గోదామ్ లో అగ్ని ప్రమాదం

హైదరాబాద్ గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. మొఘల్ కా నాలా వద్ద మహబూబ్ ఫ్రైడ్ ఫంక్షన్ హాల్ పక్కన ఉన్న ఒక ఫర్నిచర్ గోదాములో ప్రమాదం చోటుచేసుకుంది. సంఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ ఇంజన్లు మంటలను ఆర్పుతున్నారు. చుట్టుపక్కల ఫంక్షన్ హాళు ,, ఇళ్లు ఉండడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది...

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com